

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
3-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 91 పేజీలు: 12 వెల: 6.50


**ఉగ్రవాదుల అంతానికి భారత్‌కు సహకరించండి: జెడి వ్యాన్స్**

**నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు ఇడి నోటీసులు**

5లో

# వికసిత్ భారత్ గ్రోత్ ఇంజన్ 'అమరావతి'

## రాజధాని పునఃప్రారంభపనుల కార్యక్రమంలో ప్రధాని మోడీ

## 60 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

## విశాఖలో ఏక్తా మాల్, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభసంకేతం

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉంది అని, అమరావతిని వికసిత్ భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చాలి అని ప్రధానమంత్రి మోడి అన్నారు. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ప్రధాని మోడి ప్రారంభించారు. శుక్రవారం మధ్యాహ్నం అమరావతి పునఃప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి మోడి విచ్చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పలువురు మంత్రుల ప్రసంగాల అనంతరం ప్రధాని వర్చువల్‌గా పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాని మోదీ దుర్గాభవానీ కొలువైన పుణ్యభూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. ఇవి కేవలం శంకుస్థాపనలు కాదు.. ఎపి ప్రగతికి, వికసిత్ భారత్‌కు నిదర్శనం. అమరావతి స్వప్నం సాకారం అవుతున్నట్లు కనిపిస్తోంది. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. అమరావతి ఒక నగరం కాదు, అమరావతి ఒక శక్తి. ఒక కొత్త అమరావతి, కొత్త ఆంధ్రప్రదేశ్. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నా. చంద్రబాబు నా టెక్నాలజీ వాడకం గురించి చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పలువురు మంత్రుల ప్రసంగాల అనంతరం .రాష్ట్ర చరిత్రలో మరో మహోన్నత ఘట్టం ఆవిష్కృతమైంది. ఆంధ్రుల ఆశలకు, ఆకాంక్షలకు కేంద్రమైన రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పునఃప్రారంభ సభలో హైకోర్టు, అసెంబ్లీ భవనం, సచివాలయ, హెచ్‌ఓడి టవర్ల నిర్మాణానికి, మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. మొత్తం 57,962 కోట్లు విలువ గల 94 అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపనలు చేసి జాతికి అంకితం ఇచ్చారు. అమరావతిలో రూ.49,040 కోట్లతో 74 ప్రాజెక్ట పనులకు అదనంగా రూ.5028 కోట్లతో చేపట్టే తొమ్మిది ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.3680 కోట్లతో నిర్మాణం పూర్తైన 8 జాతీయ రహదారుల ప్రారంభించారు. మరో రూ.254 కోట్లతో నిర్మించిన మూడు రైల్వే ప్రాజెక్టులు జాతికి అంకితమిచ్చారు. రాజధానిలో కొత్తగా అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు, న్యాయమూర్తుల నివాస సముదాయ భవనాల నిర్మాణం చేపట్టనున్నారు. విశాఖలో పీఎం ఏక్తా మాల్‌ను ప్రధాని ప్రారంభోత్సవం చేశారు. రూ.3680 కోట్లతో విలువైన నేషనల్ హైవే పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. న్యాయమూర్తుల నివాస సముదాయాలకు శంకుస్థాపన చేశారు. రూ.1459 కోట్లతో నాగాయలంకలో క్షిపణి ప్రయోగ కేంద్రం రూ.100కోట్లతో విశాఖలో డీపీఐఐటీ చేపట్టే యూనిటీమాల్‌కు రూ.293 కోట్లతో

>>2



శుక్రవారం అమరావతి సభావేదిక నుంచి వర్చువల్‌గా వివిధ పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్



శుక్రవారం అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## పదేళ్లలో అమరావతికి కేంద్రం అండగా నిలిచింది: ప్రధాని మోడీ

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ వికసిత ఏపీ కోసం కలగన్నారని దానిని మనందరం నిజం చేయాలి ప్రధాని మోడీ అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచిందని అన్నారు. ఒకప్పుడు ఆంధ్రా, తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు కలిపి కేవలం 900 కోట్లలోపే అన్నారు. ఇప్పుడు కేవలం ఏపీకే 9వేల కోట్ల నిధులు ఇచ్చాం అన్నారు. గతానికంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించామన్నారు. గత పదేళ్లలో ఏపీలో 750రైల్వే బ్రిడ్జిలు, అండర్ పాస్‌లు నిర్మించాం అన్నారు. ఏపీలో 70కి పైగా రైల్వేస్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందన్నారు.

**ప్రధానికి ఘన సన్మానం:** అమరావతి రాజధాని పునః నిర్మాణ పనులకు విచ్చేసిర ప్రధాని నరేంద్రమోడీకి సభా వేదికపై ఘన సన్మానం జరిగింది. ఆయనకు ధర్మవరం నేసిన పట్టుకండువాను

>>2



శుక్రవారం సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

## చరిత్రలో నిలిచిపోయే రోజు సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపోయాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పున:ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఈ రోజు చాలా గొప్ప రోజు. చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ గారు శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు విధ్వంసం జరిగింది. పనులు నిలిచిపోయాయి. మళ్లీ ప్రధాని మోదీ గారే పున:ప్రారంభం చేస్తున్నా రంటే దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని విజ్ఞప్తి చేస్తున్నాన్న అని అన్నారు. 2014లో రాజధాని లేని పరిస్థితుల్లో మనం పాలన ప్రారంభించాం. అమరలింగేశ్వర స్వామి ఆలయం కొలువైన పుణ్యభూమిగా, శాతవాహనుల రాజధానిగా, బౌద్ధుల ఆధ్యాత్మిక కేంద్రంగా, కృష్ణమ్మ తీరాన విలసిల్లిన అమరావతిని రాజధానిగా ఎంపిక చేశాం.అమరావతి కేవలం ఒక నగరం కాదు.5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల సెంటిమెంట్. ప్రజల ఆత్మగౌరవానికి, ఆత్మవిశ్వాసానికి, ఆశలకు,

>>2

# రైతుల త్యాగాలు మరువలేం

## ప్రపంచస్థాయి రాజధానిగా ఆవిర్భవించనున్న అమరావతి: పవన్ కల్యాణ్

## ఐదేళ్లుగా నలిగిపోయిన అమరావతి రైతులు



**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి కోసం రైతులు చేసిన త్యాగం మరువలేనిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌అన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి రాజధాని పునర్ నిర్మాణ పనులను ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించడానికి ముందు పవన్ ఉద్వేగ పూరిత ప్రసంగం చేసారు. అమరావతి కోసం కేసులు పెట్టించుకున్నారు. ఆందోళనలు చేశారు. ఐదేళ్ల క్రితం మా బాధ ప్రధానికి తెలుస్తుందా? అని ఆనాడు మహిళలు అడిగారు. మీ కష్టాలు ప్రధానికి తెలియకుండా పోవన్నాను,1237వ ఆది శంకరాచార్య జయంతి సందర్భంగా అమరావతి పునః ప్రారంభం జరుగుతుంది: అమరావతి రైతుల తరపున ప్రధానికి అభినందనలు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. దివిసీమ తుపానులా గత ప్రభుత్వం రాష్ట్ర, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టిందన్నారు. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 144 గుర్తుకొచ్చేలా చేశారు. ధర్మం కోసం నిలిస్తే ధర్మం నిలుస్తుందని రైతులు చాటారు. ధర్మయుద్ధంలో రైతులు గెలిచారు. 34 వేల ఎకరాల భూములను రైతులు త్యాగం చేశారు. స్వచ్ఛందంగా తమ పొలాలు ఇచ్చిన రైతులకు, మీ త్యాగానికి మీ పోరాటానికి శిరస్సు వంచి నమస్కారాలు అన్నారు. అమరావతి పోరులో మహిళలు, దివ్యాంగుల లాఠీలు పడ్డాయి. గాయాల య్యాయి. శాయశక్తులా అమరావతి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పాటుపడుతుంది. అమరావతి మహిళా రైతుల పాత్ర చాలా అభినందనీయం. మగవారే ఆపేస్తే ఆడవారు బయటకొచ్చి పౌరుషం చూపారు పవన్‌కల్యాణ్ మహిళ సాహసం, సహనం అందరికీ ఆదర్శమన్నారు. గత ప్రభు త్వం అమరావతిని తుడిచిపెట్టిందన్నారు. అమరావతి సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుం దన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరపున నమస్కా రాలు తెలియచేశారు ఏపీ ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు ప్రసాదించాలని పవన్ దేవతామూర్తిని ప్రార్థించారు. అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు ధర్మ యుద్ధంలో విజయం సాధించారని పవన్ చెప్పారు. అమరావతి పనులు పు:న ప్రారంభమవుతున్న శుభసందర్భంలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు పవన్ ధన్యవాదాలు తెలియచేశారు. గత ఐదేళ్లలో పడిన గాయాలు మనందరికీ గుర్తున్నాయి. ఎన్నో అవమానాలు, గాయాలు అమరావతి రైతులు అనుభవించారని పవన్ అన్నారు. "గత ఐదేళ్లు అమరావతి రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. లాఠీ దెబ్బలు కూడా తిన్నారు. అమరావతి రైతులు మరిచిపోలేని పోరాటం చేశారు. అమరావతే ఏపీ రాజధా నిగా ఉంటుందని ఆనాడు మాట ఇచ్చాం. ఇచ్చిన మాటకు కట్టుబడి మళ్లీ ప్రధాని నరేంద్ర మోదీతో రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభం చేసుకుంటున్నాం. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచిపెట్టే సింది. అయితే, ధర్మయుద్ధంలో అమరావతి రైతులు విజయం సాధించారు" అని పవన్ అన్నారు. రాళ్లలో రప్పల్లో ఓ మహానగరాన్ని చూసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. సైబరా బాద్‌ను ఎలా రూపకల్పన చేశారో అలాగే అమరావతి రూపొందుతుందన్నారు. పెహల్గాం ఉగ్రవాది దాడి తర్వాత దేశం మొత్తం యుద్ధం వైపు వెళ్తోందన్నారు. గుండెల్లో ఎంతో బరువున్నా ప్రధాని అమరావతి వచ్చారు. ఉగ్రవాద బాధితుల ఆవేదనను నేను ప్రత్యక్షంగా చూశాను. ఉగ్రవాదంపై ప్రధాని కఠినమైన వైఖరి అనుసరిస్తారని పవన్ కల్యాణ్ అన్నారు. కనకదుర్గమ్మ ఆశీస్సులతో ప్రధానికి శక్తిని ఇవ్వాలి అని పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఆవిర్భవిస్తుందని పవన్ ఆకాంక్షించారు. రాజధాని రైతులు భూములు మాత్రమే ఇవ్వలేదు.. రాష్ట్రానికి ఒక భవిష్యత్ ఇచ్చారని పవన్ కల్యాణ్ కొనియాడారు.



## కస్టడీకి రాజ్ కసిరెడ్డి

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కెసిరెడ్డి రాజశేఖరరెడ్డిని విజయవాడ జిల్లాజైలు నుండి విచారణ నిమిత్తం సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. జిల్లా జైలు నుంచి వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం విచారణకు ఆయన్ను కార్యాలయానికి తీసుకువెళ్ళారు. వైకాప హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరపున అన్నీ తానై వ్యవహరించిన కెసిరెడ్డి రాజశేఖరరెడ్డిని వారం రోజుల పాటు సిట్ కస్టడీకిస్తూ విజయవాడ

>>2

మతం మారిన రోజే..

## ఎస్సీ హోదా కోల్పోతారు

### హైకోర్టు స్పష్టీకరణ

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వ్యక్తులు క్రైస్తవంలోకి మారిన రోజే ఎస్సీ హోదాను కోల్పోతారని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో ఎస్సీ,ఎస్టీ చట్టం నుండి రక్షణ పొందలేరని తెల్చిచెప్పింది. ఈ అంశంపై ఒక చర్చి ఫాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ క్రింద పలువురిపై పోలీసులు కేసు నమోదు చేయడాన్ని తప్పుబట్టింది. చట్టాన్ని దుర్వినియోగం చేసి తప్పుడు ఫిర్యాదు ఇచ్చారని ఆక్షేపించింది. పోలీసులు ఛార్జిషీటు వేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడింది. కేసును కొట్టేసింది. న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఈ మేరకు ఇటీవల తీర్పు ఇచ్చారు. తనను కులం పేరుతో దూషించి,దాడి చేసి గాయపరిచారని ఉమ్మడి గుంటూరు జిల్లా పిట్టలవాని పాలెం మడలం కొత్తపాలెం గ్రామానికి చెందిన ఫాస్టర్ చింతాడ ఆనంద్ 2021లో చందోలు పోలీసులకు

>>2



## మోడీతో పెట్టుకుంటే మ్యాప్‌లో పాకిస్థాన్ కనుమరుగు

### సభలో మంత్రి లోకేష్

**సచివాలయం,మే 2,ప్రభాతవార్త :** రాష్ట్రంలో 2019-24నడుమ విధ్వంస పాలన నడిచింది. చంద్రబాబు పై వ్యక్తిగత కక్షతో అమరావతి చంపాలని చూశారు, ఒక్క ఇటుక పెట్టకుండా మూడు రాజధానులు అంటూ 5ఏళ్ళు గడిపేశారని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. అమరావతి పనుల పున:ప్రారంభం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లా డుతూ 8ఏళ్ళ పిల్లాడి దగ్గర నుండి 80ఏళ్ళ వృద్ధుల వరకు జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు ఆనాడు రైతులకు సంకెళ్ళు వేశారు. అమరావతి ఉద్యమంలో పాల్గొన్నందుకు మహిళా రైతుల్ని పోలీసుల బూటు కాలితో తన్నించారు. 1631రోజుల పాటు అమరా వతి ఉద్యమం కొనసాగింది. 270మంది రైతులు చనిపోయారు. 3వేల మంది పై అక్రమ కేసులు పెట్టారు. ఎన్ని కుట్రలు చేసినా జైఅమరావతి నినాదాన్ని మాత్రం ఆపలేకపోయారు. ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెంచుకున్న పెరటి మొక్క కాదు. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని, అమరావతికి శంకుస్థాపన చేసింది మన ప్రధాని. ఆయన శంకుస్థాపన చేసిన దాన్ని ఆపే దమ్ము ఎవడికీ లేదు. 1631రోజులు పోరాడి అమరావతిని సాధించుకున్న రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

**వరల్డ్ మ్యాప్‌లో పాకిస్థాన్ మిస్సింగ్ ఖాయం:** పాకిస్థాన్ గీత దాటింది. అమాయకుల్ని చంపి చాలా పెద్ద తప్పుచేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు, వంద పాకిస్థాన్‌లు వచ్చినా భారతదేశం నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. వంద పాకిస్థాన్లకు సమాధానం చెప్పే ఒక మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైల్ పేరు నరేం ద్రమోడీ. సింహం ముందు ఆటలు ఆడకూడదు. మన సింహం నమో కొట్టే దెబ్బకు వరల్డ్ మ్యాప్‌లో పాకిస్థాన్ మిస్సింగ్ అని రావడం ఖాయం. పాకిస్థాన్ ఆర్మీలో పనిచేసేవారు శెలవు పెట్టి పారిపోతున్నారు. కొంతమంది రాజీనామా చేస్తున్నారు. దటీజ్ నరేంద్ర మోడీ. నమో కొట్టే దెబ్బకి పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం. పాకిస్థాన్ కు ధీటుగా సమాధానం ఇవ్వడానికి దేశం మొత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అండగా నిలుస్తుంది. పహాల్గామ్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళులర్పిస్తున్నాను. ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు దేశం అండగా ఉంటుంది.

**కులగణన సంచలనాత్మక నిర్ణయం:** కేంద్రంకుల గణన చేయాలని తీసుకున్న నిర్ణయం ఒక సంచలనం. ఇతరులు దశాబ్దాలుగా సంకోచించిన ఒక కీలక అంశంపై మోడీజీ ధైర్యంగా నిర్ణయం తీసుకొని చరిత్రను తిరగ రాశారు. అణగారిన వర్గాలకు సాధికారత కల్పించాలనే నిబద్ధతకు లోబడి మోడీజీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. వెనుకబడిన వర్గాల సామాజిక న్యాయం

>>2

# మీ సలహాలు ఆనందకర సేవలకు దోహదం

## భక్తుల అభిప్రాయాలకు వాట్సాప్‌తో టిటిడి నూతన ఫీడ్‌బ్యాక్

**తిరుమల,మే 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశం నలుమూలల నుండి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు వసతి,దర్శనం, అన్నప్రసాదాలు ఇతరత్రా సేవలపై భక్తుల నుండి అభిప్రాయసేకరణకు టిటిడి అధికారులు వినూత్న ఆలోచన చేశారు. తిరుమలకు వచ్చిన భక్తులు అన్ని సేవలపై అందుతున్న సౌకర్యాలు ,ఇంకా మెరుగుపరచాల్సిన విషయాలు తెలుసుకునేందుకు టిటిడి కొత్త ఫీడ్‌బ్యాక్‌విధానం(అభిప్రాయసేకరణ)కు వాట్సాప్‌ద్వారా సులభంగా అభిప్రాయం చెప్పేలా రూపొందించింది. ఈ నూతన విధానం శుక్రవారం నుండి తిరుమలలో మొదలైంది. ఇందుకు పలు ప్రాంతాల్లో క్యూఆర్‌కోడ్‌ను ఏర్పాటుచేసి, భక్తులు తమ మొబైల్‌తో స్కాన్‌చేస్తే వాట్సాప్‌లో తెలియజేయాల్సిన అభిప్రాయసేకరణ కనిపిస్తుంది. తిరుమలలో గత పదినెలల కాలంలో సామాన్యభక్తుల సౌకర్యాలకు పెద్ద పీట వేస్తూ అన్నప్రసాదం, లడ్డూల నాణ్యత రుచి పెంచింది. తిరుమలలో పరిశుభ్రత కూడా కాటేజీల గదులు, అతిథిగృహాల గదుల్లో ,యాత్రికుల వసతి సముదాయాల్లో శుభ్రత, చెత్తా చెదారం తొలగిం చడం వంటి పనులు మెరుగుపడ్డాయి. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో తిరుమలలో మెరుగుపరచాల్సిన సేవలపై భక్తుల నుండి సాంకేతికంగా అభిప్రాయసేకరణకు శ్రీకారం చుట్టింది.




**ఫీడ్‌బ్యాక్‌విధానం:** ఏడుకొండల వెంకన్న దర్శనార్థం తిరుమల, తిరుపతికి వస్తున్న భక్తులు తమకు ఎదురయ్యే ఇబ్బందులు, అసౌకర్యం, సూచనలు సలహాలు తెలియజేసేందుకు ప్రత్యేకంగా వాట్సాప్‌ద్వారా ఫీడ్‌బ్యాక్ విధానం అమలుచేస్తోంది. ఇందుకు భక్తులు సంచరించే పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్‌ను మొబైల్‌తో స్కాన్‌చేస్తే వాట్సాప్‌లో టిటిడి అభిప్రాయసేకరణ పేజీ కనిపిస్తుంది. ఈ అప్లికేషన్‌లో భక్తులు తమ పేరు, విభాగం అన్న ప్రసాదం, కల్యాణకట్ట, లడ్డూకౌంటర్లు,లగేజీ,దర్శనం అను భవం, పరిశుభ్రత ,క్యూలైన్‌లు, గదులకు సంబంధించిన అంశాలు ఎంచుకోవాలి. ఆ తరువాత భక్తులు తమ అభిప్రాయం తెలియజేయడానికి టెక్స్ట్ రూపంలోగానీ, వీడియో ఫార్మాట్‌ను

>>2

## అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ

### ఐబిఎం, టిసిఎస్, ఎల్‌అండ్‌టితో ఒప్పందం

**విజయవాడ,, మే2,ప్రభాతవార్తప్రతినిధి:** క్వాంటం కంప్యూటింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ముందువరుసలో నిలపాలని పట్టుదలతో అడుగులు ముందుకు వేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 2026, జనవరి 1న అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శుక్రవారం ఉండవల్లిలో సీఎం చంద్రబాబు నివాసంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐబీఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), లార్సన్ టూబ్రో సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకుంది.

>>2

3-5pg2exHMNWJQE.qxd:3-5pg2exHMNWJQE.qxd 1/1/02 8:00 AM Page 1





శుక్రవారం ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు



శుక్రవారం అమరావతి పనుల పునఃప్రారంభానికి హాజరైన అశేష జనవాహిని



ప్రధానికి వీడ్కోలు పలుకుతున్న సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజన్ 'అమరావతి'

>> గుంతకల్ వెస్ట్‌మల్లప్ప గేట్ ఆర్‌యూబీ నిర్మాణం 3,716 కోట్లతో ఆరు జాతీయ రహ దారుల ప్రాజెక్టులు రూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట-విజ యవాడ మూడో లేన్‌ను ప్రారంభించారు. రూ.57,962 కోట్ల ప్రాజె క్టులకు ప్రధాని మోడి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను అధునాతనప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉంది. నేను గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు ఎపి సిఎంగా చంద్రబాబు టెక్నాలజీ వాడకాన్ని గమనించాను. ఎఐ, టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, విద్యా రంగాల్లో అమరావతి ముందు ఉంటుంది. 10 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం అమరావతికి అన్ని విధాలుగా మద్దతుగా నిలిచింది. రికార్డు స్పీడులో పనులు పూర్తి చేయడానికి కేంద్రం సహకరిస్తుంది. ఎపిలో అవసరమైన నిర్మాణాలకు ప్రాధాన్యతనిస్తుంది. ఎపిలోని ప్రతి ఒక్కరి కలలను అమరావతి సాకారం చేస్తుంది. అమరావతికి ఉన్న ఆటంకాలు తొలగిపోయి, ఇప్పుడు పనులు వేగంగా జరుగు తున్నాయి. గత పదేళ్లలో భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా నిలిచింది. ఎపిలో కనెక్టివిటీకి ఒక కొత్త అధ్యాయం మొద లవ్వబోతోంది. తక్కువ సమయంలో తమ పంటను తీసుకెళ్లడ మనేది పర్యాటకం, తీర్థయాత్ర, తదితర రంగాలకు కూడా ఉపయో గపడుతుంది. హైవేల నిర్మాణం వల్ల టూరిజం అభివృద్ధి చెందు తుంది. అమరావతిని వికసిత్ భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చాలి. అమృత్ భారత్ కింద చాలా రైల్వే స్టేషన్లను ఆధునీకరించాం. సాగునీరుకు ఇబ్బంది లేకుండా నదుల అనుసంధానం చేస్తున్నాం. మౌలిక సదుపాయాల కల్పన వల్ల ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. పోలవరాన్ని వేగంగా పూర్తి చేయడానికి సహకారమందిస్తాం. శ్రీహరికోట నుండి జరిగే ప్రయోగాలు, దేశం మొత్తాన్ని గర్వపడేలా చేస్తున్నాయి. రోడ్ల నిర్మాణం వల్ల రైతులు, ఉద్యోగులు, సామా న్యులకు ప్రయోజనం. రైతులకు ఎలాంటి సమస్య ఉండకూడదనేది మా ఉద్దేశం 2009-14 వరకు ఉమ్మడి ఎపికి రూ.900 కోట్ల కంటే తక్కువ బడ్జెట్ ఉండేది. ఇప్పుడు ఒక్క ఎపి రైల్వే బడ్జెట్ రూ.9 వేల కోట్లపైనే ఉంది. రైల్వే ప్రాజెక్టులతో రాష్ట్రాల మధ్య అనుసంధానం పెరుగుతుందన్నారు. ఇది ఆర్థిక, పర్యాటక అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం చంద్రబాబునాయుడు మీద విశ్వాసం ఉందని, అమరావతి నగర నిర్మాణం మూడేళ్లలో పూర్తవుతుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో తలపెట్టిన అభివృద్ధి ప్రాజెక్టులన్నీ పూర్తైతే, ఆంధ్రప్రదేశ్ జీడీపీ గణనీయంగా పెరుగుతుందని ప్రధానమంత్రి అన్నారు. చంద్రబాబు ఆహ్వానం మేరకు నేను యోగా దినోత్సవం రోజున ఎపిలో పర్యటిస్తాను అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## అమరావతికి అండ

>> ఏపీ సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కప్పి సత్కరించారు. అమరావతి నగర నేపథ్యం ఉన్నకలంకారీ జ్ఞాపికను అందజేసారు. ఈ సభా వేదికపై మంత్రులు పి.నారాయణ, సత్యకు మార్ యాదవ్, నాదెండ్ల మనోహర్, కేంద్రమంత్రులు కె.రామ్మోహననాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్. శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ(సుజన) చౌదరి, తెనాలి శ్రావణ్‌కుమార్, వేదికపైకి వచ్చే ముందు మండలి బుద్ధప్రసాద్ తదితరులతో ప్రధాని కరచాలనం చేసారు. అమరావతి పునర్ నిర్మాణ పనులు అనంతరం ఆయన విజయవాడ విమానాశ్రయం చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్ళారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయనకు స్వయంగా వీడ్కోలు తెలిపారు. ఇక ప్రధాని సభకు భారీగా జనం తరలివచ్చారు. ప్రత్యేకంగా అమరావతి ఉద్యమంలో పాల్గొన్న మహిళలు ఈ సభలో అత్యంత ఉత్సాహంగా కన్పించారు. ప్రదాని, సీఎం, డీసీఎంలు ప్రసంగించే సందర్భంలో వారు జయహో అమరావతి అంటూ బిగ్గరగా నినాదాలు చేసారు. ప్రధాని రాక సందర్భంగా జాతీయరహదారిపై వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిం చారు. విజయవాడ మహానగరంలో వాహనాలు అడుగుపెట్టకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నేరుగా అమరా వతి చేరుకోవడానికి బైపాస్‌పై వాహనాలకు అనుమతినిచ్చారు.

## చరిత్రలో నిలిచిపోయే రోజు

>> ఆకాంక్షలకు ప్రతి రూపం ప్రపంచంలో ఎన్నడూ లేని విధంగా 29 వేల మంది అన్నదాతలు, 34 వేల ఎకరాలు రాజధానికిచ్చారు. అద్భుత రాజధాని నిర్మాణం తలపెడితే.... తరువాత వచ్చిన ప్రభుత్వం విధ్వంసం చేసింది. నాటి ప్రభుత్వ దమనకాండ పై రైతులు, రైతు కూలీలు, మహిళలు తిరుగులేని పోరాటం చేశారు. ఈ సమయంలో జరిగిన న్యాయ పోరాటంలో న్యాయస్థానాలు అమరావతిని బతికించాయి. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరిపోసుకుంది. 10 నెలల్లో సవాళ్లను అధిగమించి, కేంద్ర సహకారంతో, మోదీజీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించాం. నేడు మోదీ గారి చేతుల మీదుగా అమరావతి పనులను రీ స్టార్ట్ చేస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి పౌరుడు సగర్వంగా "నా రాజధాని అమరావతి" అని చెప్పుకునేలా నిర్మిస్తాం. 2015లో ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన రాజధానిని విధ్వంసం చేశారు మళ్లీ నేడు మీ చేతుల మీదుగా పనులు ప్రారంభించాం...రేపు మీరే మళ్లీ ప్రారంభోత్సవం చేయాలని కోరుతున్నాం. ఒకే రోజు రూ.49,000 కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేసుకున్నా వీటికి అదనంగా రూ.5,028 కోట్లతో చేపట్టే 9 కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అలాగే, రూ.3,680 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 8 జాతీయ రహదారులను ప్రధాని ఈ రోజు ప్రారంభించారు. మరో రూ.254 కోట్లతో నిర్మించిన 3 రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. అమరావతి, కేంద్ర ప్రాజెక్టులు కలిపి మొత్తం రూ.57,962 కోట్ల విలువైన 94 ప్రాజెక్టులకు ఈరోజు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. వరల్డ్ క్లాస్ క్యాపిటల్ : బ్లూ అండ్ గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుంది. 30 శాతం ప్రాంతం పచ్చదనం, జలవనరులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం. నవ నగరాలను రాజధానిలో భాగంగా ఉంటాయి. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ గారు పలు సూచనలు చేశారు. వాటిని అమలుచేస్తాం. ఇన్నర్ రింగ్ రోడ్, అవుటర్ రింగ్ రోడ్, భవిష్యత్ నగరంగా అమరావతి ఉంటుంది. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుతో అన్ని ప్రపంచ దేశాలకు కనెక్టివిటీ పెంచుతాం. ప్రపంచస్థాయి సంస్థల ఏర్పాటుతో అమరావతి హెల్త్, ఎడ్యుకేషన్ హబ్ గా ఉండబోతోంది. మోదీ గారు సూచించిన జపాన్ మియావాకీ తరహా పచ్చదనం పెంచే విధానాన్ని అమలు చేస్తాం. అన్నీ వయాడక్ట్ పద్ధతిలో అందిస్తాం. గ్రీన్ ఎనర్జీతో పర్యావరణ అనుకూలంగా రాజధానిఇన్ లాండ్ వాటర్ వేస్, సైక్లింగ్ ట్రాక్స్, డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం, వాకింగ్ పాత్ తీసుకువస్తాం. బిజినెస్ స్కూల్, గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ మన సిద్దాంతం. రాజధాని మాత్రమే కాదు26 జిల్లాల్లో ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేపడతాం. 201419 మధ్య కేంద్ర ప్రభుత్వ సంస్థలను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశాం. కేంద్ర సహకారంతో 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం. రాష్ట్రంలో నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామన్నారు.

**ప్రధాని మోదీకి అండగా ఉంటాం:** సీఎం చంద్రబాబు తన ప్రసంగం ప్రారంభంలోనే ఉగ్రవాదం గురించి ప్రస్తావించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ముందుగా మీ అందరికీ ఓ విషయం చెప్పాలి. గతంలో మోదీ గారిని ఎప్పుడు కలిసినా.. చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. కానీ, మొన్న అమరావతి కార్యక్రమానికి పిలవడానికి వెళ్లాను. ఆ మీటింగ్ చాలా గంభీరంగా సాగింది. దీనికి కారణం.." నా దేశ ప్రజలు ఉగ్రవాదుల దాడిలో చనిపోయార్ను అన్న ఆవేదన మోదీ గారిలో చూశాను. ఈ సందర్భంగా మీ అందరి తరపునా ఆయనకు నేనో విజ్ఞప్తి చేస్తున్నాను. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి మోదీ, కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మేము అండగా ఉంటాం్ను స్పష్టం చేశారు.

**రైట్ లీడర్ ఫర్ ది నేషన్:** నరేంద్ర మోదీ నాయకత్వం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రైట్ టైం .. రైట్ లీడర్ ఫర్ ది నేషన్.. దట్ ఈజ్.. నరేంద్ర మోదీజీ. చాలా దృఢమైన నాయకుడు.. బ్యాలెన్స్ కలిగిన నాయకుడు. ప్రపంచం నలుమూలలా ఉన్న ప్రజలందరూ మోదీ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారు. నరేంద్ర మోదీ తన 11 ఏళ్ల పాలనలో ప్రపంచ ఎకానమీలో దేశాన్ని 10 స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం జపాన్‌ను వెనక్కు నెట్టి 4వ స్థానంలోకి రాబోతోంది అని అన్నారు.

## ప్రధాని మోడీకి ఘనస్వాగతం

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం సందర్భంగా వెలగపూడి చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హెలీప్యాడ్ వద్ద గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో సభా వేదిక వద్దకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేరుకున్నారు. సభావేదికపై వస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి అపూర్వస్వాగతం లభించింది. సభావేదిక వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ" మంత్రులు నారా లోకేష్ , నారాయణ సత్యకుమార్ కొల్లు రవీంద్ర గారు, నాదెండ్ల మనోహర్ కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడుశ్రీనివాసవర్మ , పెమ్మసాని చంద్రశేఖర్ కూటమి ఎమ్మెల్యేలు, నేతలు. స్వాగతం పలికారు. అంతకు ముందు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రజా ప్రతినిధులు, ఇతర రాజకీయ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మధ్యాహ్నం 02:50 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్న భారత ప్రధానికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు స్వాగతం పలికారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కొణిదల నాగబాబు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి, కైకలూరు నియోజకవర్గం శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు, ఉత్తర విశాఖపట్నం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, జమ్మలమడుగు నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్ ఆదినారాయణ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, ఇంటెలిజెన్స్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ అభిషేక్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికారు.

## కేంద్రం సాయం మరువలేనిది: సీఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల పున:ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి మన:పూర్వకంగా స్వాగతం పలుకుతున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'వేదికగా పోస్టు చేశారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారంచేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఏపీలో ప్రతి పౌరుడికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుందని, సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

### ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపం అమరావతి - డీ.సీఎం పవన్‌కళ్యాణ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పున:ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేస్తున్న నరేంద్ర మోడీకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని పునర్నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నందున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.

## మోడీతో పెట్టుకుంటే మ్యాప్‌లో పాకిస్థాన్ కనుమరుగు

>> కోసం దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాలకు ఈ నిర్ణయం పరిష్కారం చూపుతుంది.

**జెట్ స్పీడ్‌తో అభివృద్ధి వికేంద్రీకరణ:** ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా అమరావతి పనులు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ఇక మనకు తిరుగులేదు. అమరావతి అన్‌స్టాపబుల్ అభివృద్ధి వికేంద్రీకరణ జెట్‌స్పీడ్‌తో జరగబోతుంది. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, భోగాపురం ఎయిర్ పోర్ట్ ,ప్రకాశం జిల్లాలో సిబిజి ప్లాంట్ స..ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని రకాలుగా ప్రధాని నరేంద్ర మోడీ సహకారం అందిస్తున్నారు. మనం గతాన్ని ఒకసారి గుర్తుచేసుకోవాలి. 2014లో కట్టుబట్టలతో మనల్ని బయటకు గెంటేశారు. ఎక్కడినుండి పరిపాలన ప్రారంభించాలో తెలియని పరిస్థితి, చంద్రబాబుకి సంక్షోబాలు కొత్త కాదు..ఒక పక్క సంక్షేమం..మరో పక్క అభివృద్ధి చేసి చూపించారు. అందరూ ఆమోదం తెలిపిన తర్వాతే అమరావతిని రాజధానిగా ప్రకటించారు. రైతుల త్యాగాలతో అమరావతి ఏర్పడింది. ఒకే రాజధాని..అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాతో పనిచేశాం. రాయలసీమను ఎలక్ట్రానిక్స్, ఆటోమోబైల్ హబ్‌గా తయారు చేశాం. గోదావరి జిల్లాల్లో అక్వాను ప్రోత్సహించాం, ఉత్తరాంధ్రలో ఫార్మా, ఐటి కంపెనీలను తీసుకొచ్చాం .

**ఇప్పుడు ఏపిలో డబుల్ ఇంజన్ సర్కార్:** ప్రధాని నరేంద్రమోడీజీకి ఆంధ్రప్రదేశ్ అన్నా, అమరావతి అన్నా ఎంతో ప్రేమ. ఇప్పుడు ఆయన ఢిల్లీలో ఎంత బిజిగా ఉన్నారో మనందరికీ తెలుసు, అయినా ఈ కార్యక్రమానికి వచ్చారు. 2024ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయేకి 94శాతం సీట్లు ఇచ్చారు. మన ప్రధాని ఆంధ్రప్రదేశ్ కోరిన ప్రతి కోరికను తీరుస్తున్నారు. గతంలో విశాఖపట్నం వచ్చి రైలే ్వజోన్, ఎన్టీపీసీ గ్రీన్, నక్కపల్లి బల్ ్క డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశారు. విశాఖ ఉక్కును కాపాడారు. ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా పనులు తిరిగి ప్రారంభిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లోఇప్పుడు డబుల్ఇంజన్ సర్కార్ ఉంది. రెండూ పవర్ ఫుల్ ఇంజన్లు ఒక్క పక్క పవర్‌ఫుల్ ఇంజన్ నమో, మరోపక్క మన చంద్రబాబు అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల బండి ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ అభివృద్ధి పరుగులు పెట్టిస్తు_న్నారు మన చంద్రబాబు, పవనన్న ఇక మనకు తిరుగులేదు.


**20లక్షల ఉద్యోగాల కల్పనదిశగా అడుగులు:** ప్రజాప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లోనే 8లక్షల కోట్ల పెట్టుబడులు వాటి ద్వారా 5లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం. 16347పోస్టులతో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. 185000కోట్లు పెట్టుబడి, 57వేల మందికి ఉద్యోగాలు కలి ్పంచే ఎన్టీ ్పిసి గ్రీన్ ఎనర్జీ విశాఖపట్నం రాబోతుంది. 136000కోట్లు పెట్టుబడి, 55వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఆర్సెల్లార్ మిట్టల్ అనకాపల్లికి రాబోతుంది. 97000కోట్లు పెట్టుబడి, 3వేల మందికి ఉద్యోగాలు కలి ్పంచే బిపిసిఎల్ రామాయపట్నం కి రాబోతుంది. తిరుపతి జిల్లాకు ఎల్జీ ఎలక్ట్రానిక్స్, కర్నూలు, కడప, అనంతపురం కు రెన్యూవబుల్ ఎనర్జీ ప్రకాశం కు రిలయన్స్ సిబిజి ఉత్తరాంధ్రకు ఫార్మా, ఐటి ఇలా అన్ని జిల్లాలను అభివృద్ధి చేయబోతున్నాం. 5ఏళ్ళలో 20లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ

>>దీంతో అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన"క్వాంటం సిస్టం 2్ధని అమరావతిలో నెలకొల్పనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు.

**ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక రోజు :** 1990 దశకంలో దేశంలో ఐటీ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ కీలకంగా నిలిచిందని సీఎం చంద్రబాబు అన్నారు., ఇప్పుడు దేశంలో క్వాంటమ్ విప్లవానికి కూడా నాయకత్వం వహిస్తుందని అన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీతో జరిగిన ఒప్పందం"ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌కే కాదు, భారతదేశానికి కూడా చారిత్రాత్మకం్ను అని ముఖ్యమంత్రి అన్నారు. "క్వాంటమ్ కంప్యూటింగ్ ్ను భవిష్యత్ పాలనకు, ఆవిష్కరణలకు పునాది అవుతుందని చెప్పారు. సాంకేతికరంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని, అయితే వాటిని అందిపుచ్చుకోవడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అవసరాలన్నీ క్వాంటం కంప్యూటింగ్‌పైనే ఆధారపడి ఉంటాయని అందుకే అమరావతిని క్వాంటం వ్యాలీ చేయాలనుకున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దాలని ఐబీఎం, టీసీఎస్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. హైటెక్ సిటీని 15 నెలల్లో నిర్మించిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, క్వాంటమ్ వ్యాలీ తక్కువ సమయంలోనే నిర్మించవచ్చన్నారు. ఇప్పటికే ఎల్ టీకి స్థలాన్ని కేటాయించామని, మౌలిక వసతులను అత్యంత వేగంగా అభివృద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకోసం రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఒక కమిటీ నిర్మాణం పురోగతిని పరిశీలిస్తే, మరొక కమిటీ వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారిస్తాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి త్వరలోనే ఈ ప్రాజెక్టును సవివరంగా తెలియజేస్తామన్నారు.

**క్వాంటం ప్రయాణానికి కీలక మలుపు :** భారతదేశంలో ఐబీఎం క్వాంటం సిస్టం 2 స్థాపన, దేశ క్వాంటం ప్రయాణానికి కీలక మలుపు కానుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టీసీఎస్‌తో కలిసి పని చేయడం వల్ల క్వాంటం అల్గోరిథం అభివృద్ధి వేగవంతం అవుతుందని ఐబీఎం క్వాంటం వైస్ ప్రెసిడెంట్ జే గాంబెట్టా అన్నారు. క్వాంటం, క్లాసికల్ సిస్టమ్‌లను కలిపిన హైబ్రిడ్ కంప్యూటింగ్ ద్వారా జీవశాస్త్రం,




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐబీఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), లార్సన్ టూబ్రో సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంవోయు కుదుర్చుకున్న దృశ్యం

మెటీరియల్స్, క్రిప్టోగ్రఫీ వంటి రంగాల్లో విప్లవాత్మక ఫలితాలు సాధించవచ్చని ఇది ఒక కీలక ఘట్టమని టీసీఎస్ సీటీవో డాక్టర్ హారిక్ విన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్ తొలిసారి రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు బీజం వేసిందని టీసీఎస్ ప్రతినిధులు వి. రాజన్న, సి.వి. శ్రీధర్ గుర్తు చేశారు. క్వాంటం వ్యాలీ ద్వారా పరిశోధన, అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు. దివీవి నెట్‌వర్క్ ద్వారా 17 రాష్ట్రాల్లో 43 కేంద్రాలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుతుందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది రెండో క్వాంటం విప్లవమని, ఈవీ బ్యాటరీల నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు దీని ఉపయోగాలు విస్తృతంగా ఉంటాయని ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ అన్నారు. తాజా ఒప్పందంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడినట్టయ్యింది. క్వాంటం కంప్యూటింగ్ పరిశోధనలకు ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ కేంద్రంగా మార్చడం ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నమన్నారు.

## కస్టడీకి రాజ్ కసిరెడ్డి

>> ఎసిపి ప్రత్యేక న్యాయస్థానం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఆయన్ను శుక్రవారం నుండి ఈ నెల 8వ తేదీ వరకు సిట్ కస్టడీకి అప్పగించింది. రోజూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6గంటల మధ్య విచారించాలని పేర్కొంది. మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి కెసిరెడ్డి ప్రతి నెల రూ.50-60 కోట్ల మేర ముడుపులు వసూలు చేసి, ఆ సొమ్మంతా నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డికి చేర్చేవారని సిట్ దర్యాప్తులో గుర్తించింది.

## మీ సలహాలు ఆనందకర సేవలకు దోహదం

>> ఎంచుకోవాలి. సేవలకు సంబంధించి భక్తులు అభిప్రాయాలను ఉత్తమం/సగటు, మకరింత మెరుగుదల అవసరం లేదా బాగాలేదు అనే వాటిపై తమ రేట్‌చేయాల్సి ఉంటుంది. భక్తులు తమ అభిప్రాయాన్ని గరిష్టంగా 600 అక్షరాల పరిమితిలో టైప్‌చేయవచ్చు. వీడియోగా అప్‌లోడ్ చేయవచ్చు. అభిప్రాయం పూర్తిచేసిన వెంటనే "మీ అభిప్రాయం విజయవంతంగా నమోదు చేయబడింది, మీ విలువైన ఫీడ్‌బ్యాక్‌కు ధన్యవాదాలు"అనే ధృవీకరణ సందేశం ఆ మొబైల్‌నంబర్‌కు వస్తుంది. భక్తుల నుండి అందిన అభిప్రాయాలను టిటిడి యాజమాన్యం పరిగణనలోనికి తీసుకుని సేవల ప్రమాణాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటుంది.

## కాందహార్ హైజాకర్ ఇంట్లో ఎన్ఐఎ సోదాలు

**శ్రీనగర్, మే 2:** పహల్గాం దాడి అనంతరం కశ్మీర్‌లో భద్రతా దళాలు గాలింపు చర్యలను మరింత వేగవంతం చేశాయి. ఐసీ 814 విమానాన్ని హైజాక్ చేసిన అల్ ఉమర్ ముజాహిద్దీన్ చీఫ్ ముష్తాక్ అహ్మద్ జర్గర్‌ను ఉగ్రవాదులు విడిపించారు. ఈనేపథ్యంలో అతని నివాసంలో శుక్రవారం భద్రతా దళాలు సోదాలు చేపట్టాయి. కీలక ఆధారాల కోసం ఈ సోదాలు చేపట్టారు. ఈ ఉగ్రదాడికి కర్మ, కర్త, క్రియ అంతా పాకిస్థానేనని ఇప్పటికే ఎన్ఐఏ తన ప్రాథమిక దర్యాప్తులో స్పష్టం చేసింది. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో పాక్ ఈ దాడి చేయించిందని పేర్కొంది. అదీకాక అల్ ఉమర్ ముజాహిద్దీన్ చీఫ్ ముష్తాక్ అహ్మద్ జర్గర్ ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంటున్నాడు. అతడికి, ఈ దాడికి ఏమైనా సంబంధాలుండే అవకాశ ముందని ఎన్ఐఏ భావిస్తోంది. అందులోభాగంగా అతడి ఇంటిలో ఈ తనిఖీలు చేపట్టింది.

## ఎస్సీ హోదా కోల్పోతారు

>> ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఎ.రామిరెడ్డి మరో ఐదుగురిపై ఎస్సీ ఎస్టీ చట్టంతో పాటు ఐపీసీ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ గుంటూరు ఎస్సీ, ఎస్టీ కోర్టులో పెండింగ్‌లో ఉంది. కేసును కొట్టేయాలంటూ నిందితులు 2022లో హైకోర్టులో పిటీషన్ వేశారు. ఫఠిర్యాదులోనే పేర్కొన్నారు. తాజాగా జరిగిన విచారణలో పిటీషనర్ల తరపు న్యాయవాది జేవీ ఫణిదత్ వాదనలు వినిపించారు. ఫిర్యాదుదారు పదేళ్ళుగా ఫాస్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఫిర్యాదులోనే పేర్కొన్నారు. క్రైస్తవం లోకి మారిన వ్యక్తికి ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదు. రాజ్యాంగం(షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్-1950 ప్రకారం హిందువుమా మతాన్ని కాకుండా ఇతర మతాలను స్వీకరించిన వారిని ఎస్సీ, ఎస్టీ చట్టం క్రింద రక్షణ ఉండదని సుప్రీం కోర్టు తీర్పులు ఇచ్చింది. వీటిని పరిగణలోకి తీసుకొని కేసును కొట్టేయండి అని కోరారు. పాస్టర్ ఆనంద్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఫిర్యాదిదారుడు ఎస్సీ అని తహాశీల్దార ధృవపత్రం ఇచ్చారని గుర్తు చేశారు. పిటీషనర్ల తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి ఎస్సీ, ఎస్టీ చట్టం క్ర ఇంద ఫిర్యాదుదారుడు రక్షణ పొందలేడని నిందితులపై ఐపీసీ కింద నమోదు చేసి సెక్షన్లు చెల్లుబాటు కావని తీర్పులో పేర్కొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 03-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
షష్ఠి ఉ.7.54
పునర్వసు మ.12.39
వర్జ్యం రా.8.45-10.22
దు.తె.5.42-ఉ.7.21
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం సంతోషం కలి గిస్తుంది. ఆకస్మిక ధన, వస్తు, లాభాలు పొందుతారు.

**వృషభం :** వ్యవహారాలు విజయం వంతంగా పూర్తిచేస్తారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో మరింత ప్రోత్సాహం పొందుతారు.

**కర్కాటకం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆలయాలు సందర్శిస్తారు.

**సింహం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో తొందరపాట వద్దు..

**తుల :** ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయి. చిన్ననాటి మిత్రుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**మకరం:** వ్యవహారాలలో స్వల్ప అవాంతరాలు ఏర్పడిన అధిగమించి ముందుకు సాగుతారు. వస్తుకొనుగోలు.

**కుంభం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మీనం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలలో చిన్న చికాకులు తప్పవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

03-05Pg3exHMNWJQEVCP.qxd:03-05Pg3exHMNWJQEVCP.qxd 1/1/02 7:56 AM Page 1



# కర్నూలు - గుంటూరు హైవేపై రోడ్డు ప్రమాదం

## శ్రీశైలం నుంచి ఆదోని వెళ్తూ చెట్టును ఢీకొన్న బొలెరో వాహనం - నలుగురు వ్యక్తులు మృతి!

### గాయపడిన క్షత్రగాత్రులను ఆత్మకూరు వైద్యశాలకు తరలించిన పోలీసులు

**ఆత్మకూరు,మే02,ప్రభాతవార్త:** కుటుంబంతో కలసి శ్రీశైలం పుణ్యక్షేత్రంలో వెలసిన మల్లికార్జున బ్రహ్మరాంభిక స్వామి ఆశీస్సుల కోసం ఆదోని పట్టణం నుంచి గురువారం శ్రీశైలానికి బయలు దేరి వెళ్లారు. దర్శనం చేసుకోని తిరుగు ప్రయాణంలో శుక్రవారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని సిద్దాపురం చెరువు కట్ట సమీపంలోని కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై ఘోరా రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న సిఐ రాము, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకోని క్షతగాత్రులను వెంటనే 108 వాహనంలో ప్రవేట్ వాహనాలలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడిక్కడే నలుగురు మృతి చెందారు. మృతులలో చంద్రమ్మ (35) శశికళ(40), గిడ్డయ్య(42), లక్ష్మి(28)లు మృతి చెందారు. రామాంజి అనే వ్యక్తి పరిస్థితి తీవ్రమైన గాయాలు కావడంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు మెరుగైన చికిత్స కోసం తరలించారు. చిన్నపిల్లలు, వృద్దులు, మహిళలు, పెద్దలు అందరికి తలకు, మోచేతులకు, కాళ్ళకు, మెడ, వీపుపై బలమైన గాయాలు కావడం జరిగింది. చికిత్స తీసుకుంటునగానే మరోకరు మృతి చెందారు. 16మందికి పైగా క్షతగాత్రులు తీవ్రమైన గాయాలు, రక్తం అధికంగా పోవడంతో మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుంది. నల్లమల అటవీ ప్రాంతంలోని ఘాట్ రోడ్డులో తీవ్రమైన ఘోర రోడ్డు ప్రమాదం జరగడం ఇదే మొదటి సారి. ఉరుములు, మెరుపులతో గాలివాన భీభత్సవం రావడంతో స్పీడ్‌గా వస్తున్న బొలెరా వాహానం ఆకస్మికంగా అతి వేగంతో వెళ్లి చెట్టుకు డీకొన్నడంతో బొలెరో వాహనంలో ఉన్న కుటుంబ సభ్యులు అందరు వాహానం తిరిగి పడడంతో నలుగురు ప్రాణాలు అక్కడే పోయాయి. వాహనదారులు ప్రాణాంతకమైన మలుపులను దృష్టిలో ఉంచుకోని నల్లమల అటవీ ప్రాంతంలో ప్రయాణం నెమ్మదిగా కొనసాగించాలని పోలీసులు వాహనదారులకు సూచిస్తున్నారు. కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘోరా రోడ్డు ప్రమాదంలో పోయిన ప్రాణాలు తిరగి రావని కుటుంబం అంతా కలసికట్టుగా దైవ దర్శనంకు వెళ్లి కొందరు తిరిగిరాని లోకంకు వెళ్లడం వంటి సంఘటనలు ఎదురవుతే ఆ కుటుంబం అంతా కన్నీమునీరు కావాల్సిందేనని పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదంపై ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి దిగ్ర్భాంతి... మండల పరిధిలని ఎస్ఎన్‌తాండ - బైర్లూటి మద్యలో గల సిద్దాపురం చెరువు సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనపై శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.

ఆదోనికి చెందిన భక్తులు శ్రీశైలం వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరగడం మరవలేనిది అన్నారు. నలుగురు మృతి చెందడంతో మరో 14మంది గాయాపడడం పట్ల విచారణ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులు తెలిపారు. ప్రమాద బాదితులను ఆదుకుంటామని ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలియజేశారు.



గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గంలో తాజాగా అందుబాటులో వచ్చిన పాణ్యం-బుగ్గానిపల్లె డబ్లింగ్ రైలు మార్గం

## సీమలో రూ.477 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు

**గుంతకల్లు రైల్వే,మే 2,ప్రభాతవార్త** రాష్ట్రంలో రూ.477కోట్ల వ్యయంతో భారీ రైల్వే ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ పచ్చజెండా ఊపారు. వీటిలో ఒకటి ప్రారంభోత్సవం కాగా, మరొకటి శంకుస్థాపనలు,రాయలసీమలోని పడమటి గుంతకల్లు నుంచి మల్లప్ప గేట్ వరకు రూ.293కోట్ల అంచనా వ్యయంతో కొత్తగా నిర్మించనున్న 10కి.మీల రైలు ఓవర్ రైలు(ఆర్ఓఆర్) నూతన రైలు మార్గాన్ని ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. అలాగే గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గంలో భాగంగా పాణ్యం-క్రిష్ణమ్మ కోన-బుగ్గానిపల్లె సిమెంట్ నగర్‌ల మధ్య రూ.184కోట్ల వ్యయంతో పూర్తి చేసిన 19కి.మీ డబ్లింగ్ రైలు మార్గాన్ని ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్,సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి, గన్నవరం నుండి గరివిడికి 18 మంది ప్రొఫెసర్లు బదలీ

**గరివిడి ( విజయనగరం జిల్లా ) మే,2 ప్రభాతవార్త:** వాత్త నెలలో వి సి ఐ ఇన్స్ పెక్షన్ జరగనుండటం తో గరివిడి పశు వైద్య కళాశాలకు తిరుపతి, గన్నవరం పశు వైద్య కళాశాలల నుండి 18 మంది ప్రొఫెసర్ లను హడావిడిగా బదిలీ చేశారు. ఈ నెల రెండోవారం,లేదా మూడో వారం లో గరివిడి పశు వైద్య కళాశాల ను పరిశీలించేందుకు న్యూ ఢిల్లీ కి చెందిన వేటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం రానున్న నేపథ్యంలో తిరుపతి, గన్నవరం నుండి ఇక్కడి కి 18 మంది ప్రొఫెసర్ లను తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ వీర బ్రహ్మయ్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతం లో విసిఐ ఇన్స్ పెక్షన్ సమయంలో హడావిడి గా తిరుపతి, గన్నవరం నుండి గరివిడి పశువైద్య కళాశాలకు డెప్యుటేషన్ పై గరివిడి పశు వైద్య కళాశాల కు చెందిన 20 మంది ప్రొఫెసర్ లనుబదిలీ చేసిన అధికారులు మళ్ళీ అదే బృందం పరిశీలనకు రానుండటంతో మళ్ళీ బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా గతంలో వి సి ఐ పరిశీలన అనంతరం వెంటనే అదే ప్రొఫెసర్లు ని గరివిడి నుండి డెప్యూటేషన్ పై తిరుపతి, గన్నవరం కళాశాలకు బదిలీ చేశారు. కాగా 18 మంది ప్రొఫెసర్లులో విశాఖపట్నం, వెన్నెల వలస,వెంకట మంగన్న గూడెం,రామచంద్రాపురం ,విశాఖపట్నం లో గల కళాశాలల నుండి 6 గురు ఆచార్యులు ఉన్నారు.వి సి ఐ పరిశీలన కే ఆచార్యులను పరిమితం చేయడం వలన ఇక్కడ విద్యార్థులు కి విద్యా బోధనలో ఇబ్బంది కర పరిస్థితులు ఉత్పన్నమవు తున్నాయి. శాశ్వత పరిష్కారం లభించక పోవడం వలన ఇక్కడ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయి. యూనివర్సిటీ ఉన్నతాధికారులు, పాలకులు గరివిడి పశువైద్య కళాశాలలో బోధకులు పై దృష్టి పెట్టి శాశ్వతంగా కొనసాగేందుకు తగిన ఆదేశాలు జారీచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఆ దిశ గా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని విద్యార్థులు ఆశిస్తూ ఉన్నారు.

## మోడీని ఆశ్చర్యానికి గురిచేసిన డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి మహా నగర నిర్మాణ పనుల ప్రారంభానికి వచ్చిన ప్రధాని నరేంద్రదామోదరదాస్ మోడీని ఆచ్చెరువుకు గురి చేసారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,ఈ సభలో ప్రారంభ ఉపన్యాసం చేసిన పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ తరువాత కీలక ప్రసంగాన్ని మానవ వనరుల శాఖా మంత్రి ప్రధాని ప్రస్తావన వచ్చినప్పుడల్లా " నమో" అంటూ మాట్లాడారు.ఆయన నరేంద్ర మోడీ పేరును పొట్టిపేరుగా చేసి మాట్లాడి తన ఉపన్యాసాన్ని రక్తి కట్టిస్తే,పెద్దగా వెలుగులోకి రాని ప్రధాని మరో పేరును పవన్ వెల్లడించారు.ప్రతి అంశాన్ని క్షుణంగా అధ్యయనం చేసే అలవాటున్న పవన్ మోడీ రాజకీయాల్లో క్రియాశీలక కాక ముందు ఆయన కొంత కాలం హిమాలయాల్లో సన్యాస (ఏకాంత)జీవనం గడిపిన విషయాన్ని ప్రస్తావించారు.అప్పట్లో ఆయనను మిత్రులు ' అనివాస్" అని ముచ్చటగా పిలిచే వారు, ఎందుకంటే ఆయనకు సొంత ఇళ్ళు ఉండేది కాదు.తరువాత ఆయన మళ్ళీ ఆర్ఎస్ఎస్‌లో కీలకం కావడం అటునుంచి రాజకీయాల్లో రావడం,ఎంఎల్‌ఏ కాకుండా నేరుగా గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యారు.అనంతర పరిణామాల్లో ప్రధాని అయ్యారు.అనివాస్‌గా మోడీకి ఇళ్ళు లేక పోతే కలిగే ఇబ్బంది తెలుసునని అందుకే దేశవ్యాప్తంగా లక్షల్లో ఇళ్ళు ఇస్తున్నారని పవన్ ప్రస్తావించారు.

# శేషాచలం అడవిలో చెలరేగిన మంటలు !

## - ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాలతో కదిలిన రెండుజిల్లాల అధికారులు

### - మధ్యాహ్నానికి అదుపుచేసిన అటవీశాఖ

**తిరుమల,మే 2 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండలు విస్తరించిన చిత్తూరు,కడపజిల్లాల పరిధిలోని అన్నమయ్య జిల్లా బాలపల్లిఅటవీ రేంజ్‌పరిధిలోని ఓ గ్రామంలోచెలరేగిన మంటలు తిరుమల తుంబురుతీర్థం, పాపవినాశనమ్ అడవికి వ్యాపించాయి. గురువారం సాయంత్రం ఈ మంటలు తుంబురుతీర్థం వద్ద పెద్ద ఎత్తున చెలరేగడంతో దట్టమైన పొగఅలముకుంది. అదే సమయంలో చిరుజల్లులు కురవడంతో మంటలు ఆరిపోయాయి. అయితే రాత్రి మళ్ళీ పాపవినాశనమ్ ప్రాంతంలో మంటలు రేగడంతో అటవీశాఖ ,టిటిడివిజిలెన్స్ సిబ్బంది,అగ్నిమాపకసిబ్బంది చీకట్లోనే అడవిలోకి చేరుకున్నారు. మంటలను అదుపుచేయడంలో గంటలతరబడి శ్రమించారు. అయితే మంటలు అదుపులోకి రాలేదు. అర్థరాత్రి ఈ మంటలు కుమారధార,వసుపుధారప్రాజెక్టులున్న అటవీప్రాంతం వైపు మళ్ళాయి. విషయం తెలుసుకున్న అటవీశాఖమంత్రి, ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ స్వయంగా టిటిడి డిఎఫ్ఒ వివేక్‌కు ఫోన్‌చేసి మంటలను పూర్తిగా అదుపుచేయాలని, వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. దీంతో తిరుపతి జిల్లాలోని అటవీశాఖ సిబ్బంది. అన్నమయ్యజిల్లా,చిత్తూరుజిల్లాలోని అటవీశాఖ, అగ్నిమాపక సిబ్బంది రెండువందలమంది వరకు తిరుమల శేషాచలంలోని తుంబురు తీర్థం, పాపవినాశనమ్ అడవిలోకి చేరుకున్నారు. పూర్తిగా పచ్చనిచెట్ల కొమ్మలు,ఈతమండలతో మంటలను అదుపుచేశారు. అప్పటికీ అడవంతా దట్టమైన పొగ అలము కుంది. శుక్రవారం మధ్యాహ్నానికి అడవిలో మంటలను అదుపుచేశారు. కొండల్లో లోయలతో కూడిన దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో అగ్నిమాపక వాహనాలు కూడా చేరుకోలేని పరిస్థితి. టిటిడి అటవీశాఖ అధికారి వివేక్, అన్నమయ్యజిల్లా సబ్ డిఎఫ్ఒ సుబ్బరాజు ఆధ్వర్యంలో స్వయంగా రేంజ్ అధికారులు, సిబ్బంది,అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపుచేశారు. ఎండ తీవ్రంగా ఉండటం, ఎండిన ఆకులు, కొమ్మల కారణంగా మంటలు ఎగసిపడ్డాయి. ఇదిలా ఉండగా 2014 మార్చిలోనూ ఇదే తరహాలో తిరుమల అడవిలో కాకులకొండ, మామండూరు ప్రాంతాల్లో కార్చిచ్చు రగిలి వేలాది ఎకరాలు అటవీప్రాంతం దగ్ధమవడం, ఏకంగా పదిరోజులు ఈ మంటలను అదుపుచేయలేక చివరకు హెలికాప్టర్లద్వారా నీటిని స్ప్రేచేసి మంటలు అదుపులోకి తీసుకువచ్చిన విషయం విదితమే.



టిటిడి అటవీపరిధిలో ఫైర్‌వాల్స్ పునరుద్ధరణ జరగాలని, ప్రమాదవశాత్తు మంటలు వ్యాపిస్తే వేగంగా వ్యాప్తికాకుండా మరిన్ని చర్యలు తీసుకోవాలని అటవీశాఖ వన్యప్రేమికులు కోరుతున్నారు.

# మూడు కొత్త కార్యక్రమాలు చేపట్టిన ఎన్నికల సంఘం

## - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటర్ల జాబితాల ఖచ్చితత్వాన్ని మరింతగా మెరుగుపరచడం, ఓటువేసే ప్రక్రియను పౌరులకు మరింత సులభతరం చేసే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం మూడు కొత్త కార్యక్రమాలకు నాంది పలికినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ వెల్లడించారు. ఎన్నికల కమిషనర్‌లు డా.సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిల సమక్షంలో రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులతో ఈ ఏడాది మార్చి నెలలో నిర్వహించిన సమావేశంలో భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈ కొత్త కార్యక్రమాలను గురించి ప్రకటించినట్లు తెలిపారు. దీనిప్రకారం జనన మరణాల రిజిస్ట్రార్ జనరల్ నుంచి నమోదైన మరణాలకు సంబంధించిన మరణ ధృవీకరణ ఎలక్ట్రానిక్ పద్ధతిలో డేటాను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ఎప్పటికప్పుడు తీసుకొనే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఫారం7లో దరఖాస్తు అందనప్పటికీ బూత్ స్థాయి అధికారులు(బి.ఎల్.ఓ)లు ఈ జాబితా ఆధారంగా క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీచేసి ఓటర్ల సమాచారాన్ని ధృవీకరించడానికి అవకాశం కలుగుతుం దన్నారు. ఓటరు సమాచార స్లిప్(వి.ఐ.ఎస్) లను ఓటర్ల స్నేహపూర్వకంగా రూపొందించడంలో భాగంగా దీని డిజైన్‌ను మార్చాలని భారత ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీనిప్రకారం క్రమ సంఖ్య, ఓటరు పార్ట్ నెంబరు పెద్దగా, ప్రముఖంగా కనిపించేలా దీనిని డిజైన్ చేశారు. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాన్ని సులభంగా గుర్తించేందుకు వీలు కావడంతోపాటు ఓటర్ల జాబితాలో ఓటర్ల పేర్లను త్వరగా గుర్తించేందుకు అవకాశం కలుగుతుంది. ఓటర్ల ధృవీకరణ, ఓటర్ల నమోదు, ఇతర ఎన్నికల సంబంధిత ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టే సమయంలో బి.ఎల్.ఓ.లను ఓటర్లు సులభంగా గుర్తించేందుకు వీలుగా ఇ.ఆర్.ఓ.ల ద్వారా నియమితులైన బూత్ స్థాయి అధికారులకు ఇకపై ప్రామాణిక ఫోటో గుర్తింపు కార్డులను అందజేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. తద్వారా ఓటర్ల నమోదు, జాబితాల తనిఖీ వంటి కార్యక్రమాల సందర్భంగా బి.ఎల్.ఓ.లను గుర్తించి, వారితో ఓటర్లు నమ్మకంగా వారి సమచారాన్ని పంచుకొనేందుకు అవకాశం కలుగుతుంది. ఎన్నికల సంబంధ విధులకు సంబంధించి భారత ఎన్నికల సంఘం, ఓటర్ల మధ్య బి.ఎల్.ఓ.లు మొదటి స్థాయి అనుసంధాన వ్యవస్థగా వున్న నేపథ్యంలో ఇంటింటి సందర్శనలకు వెళ్లేటపుడు ప్రజలు వారిని సులువుగా గుర్తించేలా వుండాలన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి కేంద్రం భారీ నిధులు

## - కేంద్ర భారీ పరిశ్రమలు స్టీల్ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ..

**విజయవాడ మే 2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతితో పాటు రాష్ట్రాభివృద్ధికి, మోలికి వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు, ప్రాజక్టులను కేటాయిస్తున్న దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి కేంద్ర భారీ పరిశ్రమలు స్టీల్ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ధన్యవాదమలు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్వహించిన అభివృద్ధి పనుల పున: ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ అమరావతిలో రూ.58 వేల కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు వచ్చిన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మెదీకి ధన్యవాదములు తెలిపారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోంన్నారు. రాష్ట్రంలో రైల్వే రంగంలో రూ.74 వేల కోట్లు పెట్టు బడులు పెట్టడం జరిగిందన్నారు. అమరావతి ని దేశంలోని ప్రధాన నగరాలకు అనుసంధానం చేసేందుకు దాదాపు రూ.2,245 కోట్లతో నూతన రైల్వే లైను నిర్మాణం మరియు విశాఖ రైల్వేజోన్ నిర్మాణం కేంద్ర సహాకారంతోనే సాద్యమైందన్నారు. పోలవరం ప్రాజక్టుకు రూ.12,500 కోట్లు, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు రూ.11,500 కోట్ల మేర ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా పూడి మడకలో రూ.1 లక్షా 85 వేల కోట్లుతో గ్రీన్ హైడ్రోజన్ కేంద్రం, నక్కపల్లిలో బల్కు డ్రగ్ కేంద్రం ఏర్పాటతో పాటు కృష్ణపట్నాన్ని రూ.4,500 కోట్లతో పారిశ్రామికి కేంద్రంగా తీర్చిదిద్దే పనులు కేంద్ర సహాకారం వల్లే సాద్యమైందన్నారు. రూ.2,800 కోట్లతో ఓర్వకల్లును, రూ.2,200 కోట్లతో కొప్పర్తిని పారిశ్రామిక కేంద్రాలిగా తీర్చిదిద్దేందుకు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. లక్షలాధి మంది యువతకు ఉద్యోగ అవకాశలు కల్పించే విధంగా రామాయపట్నంలో రూ.95 వేల కోట్లతో తీశిదిలి రీఫైనరీని ఏర్పాటు చేయడం జరుగుచున్నది. జాతీయ రహదారులకు వేల కోట్ల నిధులు ఖర్చు పెట్టడం జరుగుచున్నదని, నర్సాపురం నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బీమవరం బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.2,400 కోట్లు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. సిఆర్ఎఫ్ పథకం క్రిందం 200 కి.మి. రాష్ట్ర రహదారులు అభివృద్ది పెద్ద ఎత్తున నిధులను కేంటాయించడం జరిగంన్నారు. ాగి, ాలీ, విాగి, తిాలీీ, పెట్రోలియం, సెంట్రల్, సెంట్రల్ ట్రైబల్ వర్సిటీలతో పాటు పలు వైద్య కళాశాలలను రాష్ట్రానికి కేటాయించినందుకు ప్రధాన మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

## - లారీ ఢీకొని మోటార్ సైకిలిస్ట్ మృతి



మృతుని ఫైల్‌ఫొటో

**కోవూరు,(నెల్లూరు) మే 2 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి సాయిబాబా గుడి సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నెల్లూరు నుంచి కావలి వైపు వెళ్తున్న ఓ లారీ అదే మార్గంలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న కాకుమూడి వెంకటరమణయ్యను వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో తీగ్రాయాలపాలైన రమణయ్య అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కోవూరు హెడ్ కానిస్టేబుల్ రషీద్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంకటరమణయ్య బోర్లు వేసే పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నెల్లూరుకు వెళ్లి తిరిగి మానేగుంటపాడుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కొడవలూరు మండలం మానేగుంటపాడు గ్రామం, దళితవాడకు చెందిన కాకుమూడి వెంకటరమణయ్య బోరు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు, ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ అక్కడికక్కడే లారీని వదిలేసి పరారీ అయ్యాడు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఉదయం టిఫిన్ చేసి ఇంటి నుంచి బయలుదేరిన భర్త కాసేపటికే మృతి చెందడం పట్ల ఆ కుటుంబంలో తీరని విషాదం చోటు చేసుకుంది. ఆస్పత్రి వద్ద వారు పెట్టే రోధనలు చుట్టుపక్కల వారిని కలిచివేశాయి.

# కరువు నేలలో కృషి చేసిన ఇద్దరు విశిష్ట వ్యక్తులు

## - ఒకరు విన్సెంట్ ఫెర్రర్.. మరొకరు పుట్టపర్తి సత్య సాయిబాబా

**అనంతపురం, మే 2 ప్రభాతవార్త బ్యూరో :** కరువు నేల ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద, మధ్యతరగతి వర్గాలకు అండగా నిలబడి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు ఇద్దరు. వారిద్దరిని దేవుళ్ళుగా ప్రజలు కొలుచుకుంటున్నారు. గుడిలో దేవుడి కంటే ఎప్పుడూ మన మధ్య ఉంటూ మనకోసం విదేశాల్లో విరాళాలు తీసుకొచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. వాళ్ళిద్దరూ ప్రస్తుతం మన మధ్య లేకపోయినా వారు బతికున్నప్పుడు చేసిన అభివృద్ధి, సేవ కార్యక్రమాలు సంస్థల రూపంలో ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఆ ఇద్దరు దేవుళ్ళు ఎవరో కాదు ఒకరు భగవాన్ సత్యసాయి బాబా అయితే మరొకరు ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్. స్పెయిన్ దేశంలో పుట్టి ఏదో సేవ చేయాలని ఒక లక్ష్యంతో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఇండియాకు వచ్చి వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ, సేవ కార్యక్రమాలు చేసి చరిత్ర సృష్టించారు. మన భారతదేశ ప్రభుత్వం అందించే అత్యుత్తమ పురస్కారం భారతరత్న. ఇలాంటి పురస్కారాన్ని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌కు చెందిన ఆర్టిటికి అందించిందంటే ఆ సంస్థకు ఎంత పేరు వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. ఆర్‌డిటి సంస్థను అనంతపురంతోపాటు తెలుగు రాష్ట్రాలకు విస్తరింపచేసిన ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 2009 జూన్ 19వ తేదీన చనిపోయారు. ఆయన మరణానంతరం కూడా ఒక సంస్థలా ముందుకు వెళ్తోంది. మిన్సెంట్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్, ఆయన కుమారుడు మాంచో ఫెర్రర్ ఇతర డైరెక్టర్లు, సిబ్బంది ఆర్‌డిటి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తున్నారు. అదేవిధంగా భగవాన్ సత్యసాయిబాబా అనంతపురం జిల్లా పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దారు. అన్ని కులాలు, అన్ని మతాలు ఒక్కటే అని చాటి చెప్పడంతోపాటు నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించేందుకు భగవాన్ సత్యసాయిబాబా చేసిన సేవలు ఎన్నో ఉన్నాయి. దేశ, విదేశాల్లోని ఎందరో భక్తులు, సంస్థలు ఇచ్చిన కోట్లాది రూపాయల విరాళాలతో శ్రీసత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, ఇతర సేవా కార్యక్రమాలను చేపట్టారు. సాగునీళ్ళు దేవుడెరుగు గుక్కెడు మంచినీటి కోసం కూడా ప్రజలు తహతహలాడుతున్న ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల దాహార్తిని తీర్చేందుకు వందల కోట్ల రూపాయలతో శ్రీసత్యసాయి మంచినీటి పథకాన్ని చేపట్టి అమలు చేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. ఆయన ఉన్నా లేకపోయినా శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య రంగాల్లోను, ఇతర సేవా కార్యక్రమాలు కొనసాగే విధంగా భగవాన్ సత్య సాయి బాబా అన్ని వనరులు పకడ్బందీగా సమకూర్చారు. 2011 సంవత్సరం ఏప్రిల్ 24వ తేదీన సత్యసాయిబాబా మన నుంచి దూరమయ్యారు. సత్యసాయిబాబా సేవలు, ఆధ్యాత్మిక, నైతిక విలువలు పెంపొందించే బోధనలు, సేవలు చూసే విదేశాల నుంచి భక్తులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఇక్కడికి వచ్చి చూసిన తర్వాతే అంతర్గతంగా విరాళాలు ఇచ్చేవారు అని చెబుతుంటారు. అయితే ఆ విరాళాల గురించి శ్రీ సత్యసాయి సెంటర్ ట్రస్ట్ ఎంత గోప్యత పాటించేవారు.. ఏడాదికి ఒక సారి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ బడ్జెట్ ప్రవేశపెట్టి అభివృద్ధి కార్యక్రమాలను ఖర్చులు, నిధులు వివరాలను బహిర్గతం చేస్తూ వస్తున్నారు. అదేవిధంగా విన్సెంట్ ఫెర్రర్, ఇతర ఆర్‌డిటి సంస్థ ప్రతినిధులు అనంతపురం జిల్లా కరువు పరిస్థితులను, పేదరికాన్ని, వెనుకబడి తనాన్ని, ఇతర పరిస్థితులను నివేదికల ద్వారా విదేశీ సంస్థలకు, దాతలకు పంపుతూ వచ్చారు. ఆ మేరకు స్పెయిన్ తదితర దేశాల నుంచి ఇక్కడ పరిస్థితులు చూసేందుకు తరచూ వచ్చేవారు. వాళ్లు ఇక్కడ పరిస్థితులను కల్లారా చూసి నివేదికరిస్తూ వచ్చారు. అలాంటి విదేశ ప్రతినిధులకు అర్థమయ్యే విధంగా పరిస్థితులను వివరించేందుకు స్పెయిన్ భాషను మనవాళ్లకు నేర్పించే కోర్సులు కూడా ప్రవేశపెట్టారన్నారు. ఆ విధంగా ఆర్డీటి సంస్థ ఎంతో కృషి చేసి విదేశీ నిధులు ప్రతియేటా వచ్చే విధంగా దారులు కల్పించింది. అయితే గత రెండేళ్ల నుంచి విదేశాల నుంచి ఆర్‌డిటికి నిధులు రావడం కష్టంగా మారింది. ఎఫ్‌సిఆర్ఏ కింద విదేశీ నిధులు విరాళాలు వచ్చే ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిలుపుదల చేసింది. ఈ విషయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు ఆర్డిటికీ అండగా నిలబడ్డారు. ఈ విషయంలో బిజెపికి చెందిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ చొరవ తీసుకొని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలిసి పరిస్థితి గురించి ఆర్డిటిని ప్రత్యేక దృష్టితో చూసి ఆదుకోవాలని విన్నవించారు.


GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE
EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,
STATION HQ (ECHS CELL), SECUNDERABAD
Ph.: 7382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com

EMPLOYMENT NOTICE

1. ECHS CELL, Headquarters Telangana and Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana and Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies (ECHS Polyclinics) |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 02 | Eluru & Secunderabad-II |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 04 | Chittoor, Gidaluru, Gunturu & Secunderabad-I |
| Medical Officer | MBBS | 75,000/- | 07 | Chittoor, Eluru, Gunturu, Karimnagar, Secunderabad-I, Secunderabad-II & Vijayawada |
| Dental Officer | BDS | 75,000/- | 03 | Giddalur, Kadapa & Secunderabad-II |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 12 | Anantapur, Eluru, Giddaluru, Golconda, Guntur, Kadapa, Khammam, Kurnool, Nellore, Secunderabad-I, Secunderabad-II & Sainikpuri |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 03 | Eluru, Giddalur & Kurnool |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 07 | Chittoor, Eluru, Giddalur, Kadapa, Kurnool, Khammam & Nellore |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 03 | Giddalur, Secunderabad-I & Sainikpuri |
| Nursing Assistant | BSc Nursing, GNM/ Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 01 | Nellore |
| Female Attendant | Literate | 16,800/- | 02 | Golconda & Secunderabad-II |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 06 | Chittoor, Secunderabad-I, Secunderabad-II Vijayawada & Mahabubnagar |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 02 | Golconda & Sainikpuri |
| Safaiwala | Literate | 16,800/- | 04 | Guntur, Kurnool, Nellore & Vijayawada |
| Peon | 8th Class or GD Trade (Armed Forces) | 16,800/- | 01 | Vijayawada |

PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY

**(2) For Terms & Conditions, Application Form & Remuneration**: For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES.** For additional details, contact on Tele No 07382361574 & email ID : echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO) will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **16 May 2025 (1800hours)**. Any application received after **16 May 2025** will not be accepted. **Online applications will not be accepted.** **(4)** Interview Date, Timing & Venue : Date & Time of interview will be intimated to all Accepted applicant through email. (5) Candidates meeting the Qualitative Requirements will only be called for interview. Candidates must bring all the original educational certificates, along with work experience and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

**NOTE : CANDIDATES NOT SUBMITTING COMPLETE / INCORRECT DOCUMENT WILL NOT BE CALLED FOR INTERVIEW.**

3-5Pg6exHMNWJQE.qxd:3-5Pg6exHMNWJQE.qxd 1/1/02 7:44 AM Page 1



# వైసిపి కార్యకర్తలకు జెసి ప్రభాకర్ రెడ్డి వార్నింగ్

**అనంతపురం, మే 2 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా మాజీ ఎమ్మెల్యే, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తనదైన శైలిలో వైసీపీ కార్యకర్తలకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పెద్దవడుగూరు మండల కేంద్రంలో శుక్రవారం టిడిపి కార్యకర్తలతో సమావేశం సందర్భంగా వైసీపీ కార్యకర్తలను ఉద్దేశించి చేసి వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తాడపత్రి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యటించవచ్చని, ఐదు వాహనాలకు మించకుండా వాహనాల్లో తిరగవచ్చని రాష్ట్ర హైకోర్టు గురువారం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టిడిపి నేత, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి వైసీపీ కార్యకర్తలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. జేసీ ప్రభాకర్ రెడ్డి పెద్దవడుగురులో ఏమన్నాడంటే... మా వాళ్లకు చెప్తున్నాను వాళ్ల వాళ్లకు చెబుతున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. రాజకీయంగా దూరమైన పెద్దవడుగూరులో అందరూ నా వాళ్లే. నాకు, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి సరిపోదు. నేను అంటే ఆయన సరిపోదు. ఆయన అంటే నాకు సరిపోదు. శనివారము, ఆదివారము మోటార్ సైకిల్ పై మాజీ ఎమ్మెల్యే వస్తాడని చెప్పుకుంటున్నారు. ఎట్లా రాణిస్తారు డిన్నర్ ఎందుకు ఇస్తారు, కొంతమంది కీ తిప్పి డిన్నర్లకు సిద్ధం చేస్తున్నారు. పెద్దవడుగూరు మండలంలోకి తిప్పి డిన్నర్లు ఇప్పించే వారు సూర్యనారాయణ రెడ్డి, గౌడు, శరభారెడ్డి, రామచంద్ర లాంటి వారు ఉన్నారు.. ముందు వాళ్లు డిన్నర్ ఇచ్చి చూడాలని జేసీ ప్రభాకర్ రెడ్డి తనదైన శైలిలో హెచ్చరికలు చేశారు.

# బెట్టింగ్‌కు పాల్పడుతున్న 11 మంది అరెస్టు

## రూ.14.02 లక్షలు స్వాధీనం, ఒక కారు, ల్యాప్‌టాప్, మొబైల్స్ సీజ్: ఎస్‌పి వకుల్ జిందల్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందల్

**విజయనగరం, మే 2 ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం జిల్లా బొబ్బిలి పోలస్ స్టేషన్ పరిధిలోని శివరాంపురం గ్రామ శివారు మామిడి తోటలో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్ వెల్లడించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. శివరాంపురం గ్రామ శివారులోని మామిడితోటలో క్రికెట బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారణ చేయగా, బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టయిందని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన ముషిడిపల్లి దివాకర్ ప్రధాన నిందితుడని, ఆయన క్రికెట్ బెట్టంగ్‌లకు పాల్పడుతూ నగదు సంపాదించాలనే లక్ష్యంతో బెంగళూరుకు చెందిన నిరంజన్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుంచి రాధే ఎక్చేంజ్ అనే బెట్టింగ్ యాప్ అడ్మిన్ తీసుకుని యువతను ఆకర్షించేందుకు విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ పట్నం జిల్లాల్లో కమీషన్ ఇస్తూ ఒక్కో ప్రాంతానికి ఒక్కో ఏజెంట్‌ను నియమించుకున్నాడని తెలిపారు. దివాకర్ పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన గుండాల నవీన్, ఈదుబిల్లి సంతోషలతో కలిసి నేషనల్ ఎక్చేంజ్ అనే మరో బెట్టింగ్ యాప్ అడ్మిన్ ఐడి తీసుకున్నట్లుగా విచారణలో వెల్లడయిందని అన్నారు ఈ కేసులో ప్రధాన నిందితుడు ముషిడిపల్లి దివాకర్‌తో పాటు అంబటి రామ్మోహన్, మహంతి గణేష్, సామిరెడ్డి వాసు, కొట్టంగి మోహనరావు, మూడడ్ల పైడిరాజు, తాటి శంకరరావు, గేదెల శ్రీనివాస్, శీరపు నారాయణరావు, తెర్లి మోహన్‌రావు లను అరెస్టు చేసినట్లు వివరించారు. వీరి వద్ద నుంచి 14 లక్షల 2 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఒక కారు, ఒక ల్యాప్‌టాప్, 13 మొబైల్ ఫోన్‌లను సీజ్ చేసినట్లు వివరించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న నిరంజన్‌రెడ్డి, ఈదురపల్లి సంతోష్, కార్తీక్, నవీన్ ల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు ముషిడిపలి దివాకర్ తన ఏజెంట్లకు 3 శాతం కమీషన్ ఇవ్వడంతో పాటు పోగొట్టుకున్న వ్యక్తుల నగదులో 50 శాతం సొమ్మును ఏజెంట్లకు ఇచ్చి , వారిని బెట్టింగ్‌యాప్ ప్రమోట్ చేసేందుకు ప్రోత్సహించేవాడని ఎస్‌పి వకుల్ జిందల్ వివరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ ల జోలికి యువత పోవద్దని ఆయన సూచించారు. ఈ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు చేయడంలో కీలకంగా పనిచేసిన బొబ్బిలి డిఎస్‌పి భవ్యారెడ్డి, బొబ్బిలి సిఐ కె.సతీష్‌కుమార్, ఎస్ఐ ఆర్.రమేష్, కానిస్టేబుళ్లు ఎన్ సత్యనారాయణ, పి.సతీష్‌కుమార్, కె.ఎర్రంనాయుడు, పి.అప్పారావులను ఎస్‌పి అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సమావేశంలో డిఎస్‌పి భవ్యరెడ్డి, సిఐలు కె.సతీష్‌కుమార్, ఎస్‌బి సిఐలు ఎవి లీలారావు, ఆర్‌విఆర్‌కె చౌదరి, ఎస్ఐ రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

## అమరావతిపై జగన్‌కు అదే అక్కసు : యామినీ శర్మ

**విజయవాడ,ఏప్రిల్ 2,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని మోడీ సహకారంతో కూటమి ప్రభుత్వ హయాంలో అమరావతి సహా రాష్ట్రం మొత్తం సమగ్రంగా అభివృద్ధి చెందనుందని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ పేర్కొన్నారు. పిఎం మోడీ శుక్రవారం రూ.లక్ష కోట్ల విలువైన ప్రాజెక్ట్ పనుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపన కోసం అమరావతి వస్తున్నారు. గత ఐదేళ్ళలో జగన్ పాలనలో రాజధాని లేకుండా చేశారు. ఇప్పుడు జరుగుతున్న కార్యక్రమం మీద కూడ ఆయన అక్కసు వెళ్ళగక్కుతున్నారు అని ఒక ప్రకటనలో మండిపడ్డారు.

## వడగాడ్పులపై ఎపి,తెలంగాణకు ఎన్‌హెచ్‌ఆర్‌సి లేఖ

### - దుర్బల వర్గాల రక్షణకు చర్యలు తీసుకోవాలని 11 రాష్ట్రాలకు ఆదేశం

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** వడగాలుల నుండి నిరుపేదలు, ఎండలో పనిచేసే కార్మికులు, వృద్ధులు, పిల్లలు, ఇల్లులేని వారిని రక్షించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమీషన్(ఎన్‌హెచ్ ఆర్‌సి) ఏపీ, తెలంగాణ సహా మొత్తం 11 రాష్ట్రాలను కోరింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలతో పాటు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్కండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, మహారాష్ట్ర, రాజస్థాన్‌ల ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శులకు లేఖలు రాసింది. ఎన్‌సీఆర్‌బీ డేటా ప్రకారం 2018 నుండి 2022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా వడగాలులకు 3,798 మంది చనిపోయిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వాలు ముందస్తుగా అప్రమత్తం కావాలంది. ఏండవేడిమి కారణంగా తలెత్తే అనారోగ్య సమస్యలు, అందుకందించే చికిత్సకు సంబంధించిన ప్రొటోకాల్స్ విషయంలో ప్రామాణిక నిబంధనలనున అమలు చేయాలి. జాతీయ ప్రకృతి వైపరీత్య నిర్వహణ ప్రాధికార సంస్థ జారీ చేసిన ప్రామాణిక నిర్వహణ నిబంధనలు(ఎన్‌ఓసి)లకు అనుగుణంగా దుర్బల వర్గాలను వడగాలుల నుండి రక్షించడానికి తీసుకున్న ముందస్తు చర్యలపై కార్యాచరణ నివేదికను సమర్పించాలని అని కేంద్రం ఆదేశించింది.



ప్రధాని మోడీకి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

## చంద్రబాబు,పవన్ ప్రత్యేక శ్రద్ధతో క్షిపణి పరీక్ష కేంద్రం : బుద్ధప్రసాద్

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా నాగాయలంక మండలం గుల్లలమోదలో ఏర్పాటు చేయనున్న క్షిపణి పరీక్ష కేంద్రంతో ఈ ప్రాంత ఆర్థిక పరిస్థితులు గణనీయంగా మెరుగవుతాయని అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. గురువారం అవనిగడ్డ లోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రాభివృద్ధికి మైలురాయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేసి ఈ ప్రాజెక్ట్‌ను సాధించారని, వారికి కృతజ్ఞతలని బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. సుమారు రూ. 20వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ క్షిపణి పరీక్షా కేంద్రాన్ని

డీఆర్‌డీఓ నిర్మించనుందని చెప్పారు. క్షిపణి కేంద్రం పనులకు వర్చువల్‌గా శంఖుస్థాపన చేయడంతో పాటు, అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి వస్తున్న ప్రధాని మోడీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కులగణన నిర్ణయంపై హర్షం

**విజయవాడ, మే 2, ప్రభాతవార్త :** జనగణనతో పాటు కులగణన చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయం తీసుకోవడంపై ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం హర్షం వ్యక్తం చేసింది. విజయవాడలో సంఘం కార్యాలయంలో శుక్రవారం సంఘ రాష్ట్ర అధ్యక్షులు డా ఎన్ మారేష్ ఆధ్వర్యంలో బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య ప్రదాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధానితో పాటు ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఐదు దశాబ్దాలుగా తాము చేస్తున్న ఉద్యమం ఫలించిందన్నారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టులో వేసిన కేసును వెనక్కి తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా డా ఎన్ మారేష్ మాట్లాడుతూ విజయవాడ, విశాఖ, తిరుపతిల్లో సంఘం ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. కార్యక్రమంలో సంఘ నేతలు యార్లగడ్డ సందీప్, ఎల్లబాబు, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని పునఃప్రారంభోత్సవం ప్రాంగణంలో 'ఐరన్'శిల్పాలు

**విజయవాడ,మే 2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత హంగామా సాగింది. రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుండి ప్రజలు రాజధాని ప్రాంతానికి చేరుకున్నారు. సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బుద్ధుడు, కాలచక్రం, ఎన్టీఆర్, ప్రధాని నరేంద్రమోడీ విగ్రహాలతో పాటు మేక్ ఇన్ ఇండియా లోగో ఆకట్టుకుంటున్నాయి. దీంతో పాటు 'అమరావతి'అక్షరాలను రూపొందించారు. వీటిని ఐరన్ స్క్రాప్‌తో శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు తీర్చిదిద్దారు. అమరావతి పునఃప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంలో అనేక కళాత్మక దృశ్యాల సందర్శించారు. అమరావతి గత చరిత్ర వివరించే అనేక అంశాలు ఏర్పాటు చేసారు.

## లవ్ జీహాదీకి పాల్పడితే నిందితులకు స్టెరిలైజేషన్!

### బిజెపి ఎంపి అలోక్‌శర్మ సంచలన వ్యాఖ్యలు


**భోపాల్, మే 2:** హిందూ విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని ఒక పద్ధతి ప్రకారం జరుగుతున్న 'లవ్ జీహాద్' అకృత్యాలపై భోపాల్ బిజెపి ఎంపి అలోక్‌శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 'లవ్ జీహాద్' నిందితులకు సంతానోత్పత్తి కలుగకుండా శస్త్రచికిత్స జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక బహిరంగ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన విడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## మండే ఎండలతో వేసవి సెలవులు పొడిగింపు

చెన్నై, మే 2: దేశంలో ఎండలు మండిపోతుండటంతో వేసవి సెలవులను పొడిగించేందుకు కొన్ని రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే దేశంలోని రాష్ట్రాలు విద్యా సంస్థలకు వేసవి సెలవులను ప్రకటించాయి. ఈ ఏడాది ఎండలు, వడగాలులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వేసవి సెలవులను పొడిగించే యోచనలో ఉన్నట్లు గురువారం తమిళనాడు పాఠశాల విద్యా శాఖ మంత్రి అన్బిల్ మహేష్ పేర్కొన్నారు. తమిళనాడులో వేసవి సెలవుల తర్వాత జూన్ 2న చాలా పాఠశాలలు ప్రారంభం కావాల్సి ఉంది. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సెలవులను పొడిగించే విషయంపై ముఖ్యమంత్రిని కూడా సంప్రదిస్తామని ఆయన అన్నారు. మంత్రి ప్రకటనతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మేడే సందర్భంగా అన్బిల్ మహేష్ తిరుచ్చిలోని టీవీఎస్ టోల్‌గేట్ వద్ద కరుణానిధి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడారు. తమిళనాడులో ఎండలు మండిపోతున్నాయి. ఈ వేడి మరింత పెరుగుతుందని వాతావరణ కేంద్రం కూడా హెచ్చరించింది. వేడి ఎక్కువగా ఉంటే పాఠశాలల ప్రారంభం వాయిదా పడవచ్చు. ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజులు, డ్రాపౌట్స్‌పై కూడా మంత్రి కీలక కామెంట్స్ చేశారు. తమిళనాడు ప్రస్తుతం స్కూల్ డ్రాపౌట్ లేని రాష్ట్రమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో ఆ డ్రాపౌట్ రేటును పెంచడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. 1 నుంచి 8వ తరగతి వరకు ఎవరినీ ఫెయిల్ చేయకూడదనే విధానాన్ని తాము అనుసరిస్తున్నట్లు చెప్పారు. కానీ జాతీయ విద్యా విధానంలో 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఉన్నాయి. దీని వల్ల పిల్లల డ్రాపౌట్ రేటు పెరిగే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేయడం సరికాదన్నారు. నిర్దేశించిన ఫీజు కంటే ఎక్కువ వసూలు చేస్తే సంబంధిత పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామన్నారు.

# తెల్లవారుఝామున ఈదురు గాలులు - పిడుగుల విధ్వంసం

### - జగ్గయ్యపేటలో ప్రకృతి బీభత్సం - నష్టాలను పరిశీలించి సహాయక చర్యలకు ఆదేశించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, మే 2, ప్రభాతవార్త :** వేసవి వడగాల్పులతో ఆలస్యంగా నిద్రలోకి జారుతున్న ప్రజానీకం ఒక్కసారిగా ప్రాణభయంతో ఉక్కిరి బిక్కిరైంది. హఠాత్తుగా కన్నెర్రజేసిన ప్రకృతి బీభత్సం నష్టాలను మిగిల్చి కరుమరుగైపోయింది. ఇంటి కప్పులు లేచిపోయి, చెట్ల కొమ్మలు విరిగి ఇండ్లను ధ్వంసం చేస్తూ, నిద్రిస్తున్న వారిని గాయాలపాల్జేయటం, పిడుగు పాటుతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దగ్ధం కావటం, విద్యుత్ సరఫరా 8 గంటలపాటు నిలిచిపోవటం, మామిడి తోటల్లో రాలిపడిన కాయలు, దెబ్బతిన్న పలు రకాల పంటలు వెరసి భయానక పరిస్థితులతో ప్రజలు భీతావహులయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుఝామున ఈదురు గాలులతో మొదలైన వర్షం ఉరుములు-మెరుపులు-పిడుగుల విధ్వంసం సృష్టించింది. కరెంటు స్తంబాలు కూలిపోవటం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవటం, జగ్గయ్యపేట మండల పరిధిలోని పలు గ్రామాలతోపాటు వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల పరిధిలోని గ్రామాల్లో కూడా మామిడి తోటలు పూర్తిగా కాయలు రాలిపోయి రైతుల కంట కన్నీటిని నింపాయి. రేకుల ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు నిద్ర నుండి లేచేలోపుగానే ఇంటికప్పుగా వున్న రేకులు ఈదురు గాలులకు ఎగిరిపోయాయి. నిద్రిస్తున్న వారి మంచాలపై చెట్ల కొమ్మలు విరిగిపడటంతో క్షతగాత్రులైన వారిని ప్రభుత్వవైద్యశాలకు తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. జగ్గయ్యపేట శివారులోని కోదాడ రోడ్‌లో నిరుద్యోగ యువత ఏర్పాటుచేసుకున్న క్రికెట్ శిక్షణా శిబిరంలోని సామగ్రి కూలిపోయింది. దాదాపు రూ.10 లక్షల మేరకు వీరికి నష్టం వాటిల్లినట్లు యువత ఫిర్యాదు చేశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ధూళిపాళ లక్ష్మణరావు పలు ప్రాంతాలు పర్యటించి విద్యుత్ పునరుద్ధరించి సకాలంలో కరెంటు సరఫరా చెయ్యాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించేందుకు తన వంతు కృషిచేస్తానని ఎంఎల్ఏ రాజగోపాల్ హామీ ఇచ్చారు. సిపిఎం నాయకులు కూడా ఈదురు గాలులకు నష్టపోయిన రైతులను, ప్రజలను కలుసుకుని ఈమేరకు బాధితులకు న్యాయం చెయ్యాలని కోరారు.

## ఎస్సీ హోదా కోల్పోతుందని హైకోర్టు ఇచ్చిన తీర్పు దురదృష్టకరం

**విజయవాడ.మే2,ప్రభాతవార్తప్రతినిధి:** దళితులు క్రిస్టియన్ మతంలోకి మారిన మరుక్షణం ఎస్సీ హోదా కోల్పోతుందని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు దురదృష్టకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఏ మతంలోకి మారినా దళితులు అంటరానితనానికి, వివక్షతకు గురవుతూనే ఉన్నారని తెలిపారు. క్రిస్టియానిటీ కులాన్ని గుర్తించకపోయినా కుల వివక్ష కొనసాగుతున్నదని అనేక నివేదికలు వెల్లడించాయన్నారు. మన దేశంలో కులం మతంపై ఆధారపడిలేదని, వ్యవస్థీకృతమై ఉందని పేర్కొన్నారు. కులం పునాదుల్ని తొలగించడానికి అవసరమైన రాజకీయ, ఆర్థిక, సామాజిక చర్యల్ని తీసుకోవాలని కోరారు. కాబట్టి దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తించాలన్నారు. అందుకు అవసరమైన చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇక ప్రధాని చేసిన ప్రసంగం రాష్ట్రాభివృద్ధిపై ఏమాత్రం విశ్వాసం కలిగించేదిగా లేదని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదేళ్లల్లో అమరావతి నిర్మాణానికి సహకరించానని చెప్పడం ఎంతటి దగానో ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. అమరావతిలో కేంద్రప్రభుత్వ కార్యాలయం ఒక్కదానిని కూడా నిర్మించలేదని విమర్శించారు. ఈ పదేళ్లల్లో పూర్తికాని అమరావతి నిర్మాణం మూడేళ్లల్లో పూర్తిచేయాలంటే కేంద్రం ఎంత నిధులు ఇస్తుందో చెప్పలేదని వెల్లడించారు. రాష్ట్రంలో రూ.60వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని చెప్పిన ప్రధాని రాజధాని నిర్మాణానికి ఎంత ఇస్తున్నారో చెప్పలేదని పేర్కొన్నారు. అప్పులు తెచ్చి రాజధాని నిర్మిస్తే ఆ భారం తిరిగి ప్రజలపైనే పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి మనకు హక్కుగా రావాల్సిన నిధుల్ని రాబట్టడానికి రాష్ట్రప్రభుత్వం అఖిలపక్షం వేయాలని కోరారు.

## పిల్లల కోసం ఆధార్ ప్రత్యేక శిబిరాలు

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 5 నుండి 8 వరకు తిరిగి 12 నుండి 15 వరకు రెండు దశల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. 0-6 ఏళ్ళ లోపు పిల్లల కోసం ప్రత్యేకంగా వీటిని ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. చిన్నారుల జనన ధృవీకరణ ఒరిజనల్ పత్రాలను తల్లిదండ్రులు ప్రత్యేక శిబిరాల్లో చూపించి ఆధార్ నమోదు చేయించాలని సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా జనన ధృవీకరణ పత్రం పొందిన 1,07,358 మంది చిన్నారులు ఆధార్ నమోదు చేయించుకోవాల్సి ఉందని తెలిపారు. ఆధార్ ఇప్పటికే నమోదు చేయించుకుంటే అదే విషయాన్ని తెలియచేసి గ్రామ, వార్డు, సచివాలయాల్లోని రికార్డుల్లో నమోదు చేయించుకోవాలని అధికారులు సూచించారు.

# రాజధాని అమరావతి మీదుగా నిర్మిస్తున్న రైల్వే లైన్‌కు ఎర్రుపాలెం, నంబూరు సంబంధించి భూసేకరణ

**విజయవాడ.,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి మీదుగా నిర్మిస్తున్న రైల్వే లైన్‌కు ఎర్రుపాలెం నుంచి నంబూరు సంబంధించి భూసేకరణ ప్రక్రియ శరవేగంగా చేయనున్నారు. ఇప్పటికే 12 గ్రామాల పరిధిలో పెగ్ మార్కింగ్ అంటే రైల్వే లైన్ వెంబడి వేసే మార్కింగ్‌ను అధికారులు పూర్తిచేశారు. తొలుత ఎన్టీఆర్ జిల్లా పరిధితోపాటు తెలంగాణలోని ఎర్రుపాలెం మండల పరిధిలో భూసేకరణ పూర్తిచేయనున్నారు. అనంతరం ఎర్రుపాలెం నుంచి అమరావతి వరకు 27 కిలో మీటర్ల మేర మొదటి దశ పనులు చేపట్టనున్నారు. మొత్తం 56.53 కిలో మీటర్ల మేర ఉన్న ఈ రైల్వే లైన్ కోసం 8 మండలాల్లోని 22 గ్రామాల్లో భూమిని సేకరిస్తున్నారు. ఈ జిల్లాల్లో ఎక్కువ భూములు సేకరణ: తెలంగాణలోని ఖమ్మం పరిధి ఎర్రుపాలెం మండలంలో 24.24 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లాలో 334.62 ఎకరాలు, పల్నాడు జిల్లాలో 333.95 ఎకరాలు, గుంటూరు జిల్లాలో 199.43 ఎకరాల భూములను సేకరిస్తున్నారు. అమరావతి రైల్వేలైన్ ప్రాజెక్టుకు అవసరమైన భూమిలో ప్రైవేటు భూములు 741.8 ఎకరాలు, ప్రభుత్వ భూములు 98.2 ఎకరాలు, ఇనాం భూములు 52.01 ఎకరాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఏయే మండలాల్లో భూసేకరణ కొలిక్కి వస్తే, వాటికి సంబంధించి డబ్బులను రైల్వేశాఖ త్వరలోనే డిపాజిట్ చేయనుంది. అమరావతి, తుళ్లూరు, తాడికొండ, పెదకాకాని మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతుండటంతో ఇంకా పెగ్ మార్కింగ్ జరగలేదు. రెవెన్యూ అధికారుల చర్చలు కొలిక్కి వచ్చిన తరువాత అక్కడ కూడా పెగ్ మార్కింగ్ పూర్తి చేయనున్నారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుకు కేంద్రం 2,047 కోట్ల రూపాయలు వెచ్చిస్తోంది. రైల్వే లైన్ వెళ్లే మండలాలు అందులోని గ్రామాలు తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని కేసిరెడ్డిపల్లి, ఎర్రుపాలెం ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలోని గూడెం మాధవరం, పెద్దాపురం, అల్లూరు, జుజ్జూరు, నరసింహారావుపాలెం, చెన్నారావుపాలెం కంచికచర్ల మండలంలోని పరిటాల, గొట్టుముక్కల. ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు, చిలుకూరు. పల్నాడు జిల్లాలోని అమరావతి మండలంలో ఎండ్రాయి, కర్లపూడి, వైకుంఠపురం. తుళ్లూరు మండలంలోని మోతడక, వడ్డమాను. తాడికొండ మండలంలోని తాడికొండ, కంతేరు, పెదపరిమి పెదకాకాని మండలంలోని పెదకాకాని, కొప్పురావూరు. రైలులూను అందు బటులోకియ వస్తుంది.

## ఆలయ మాఢవీధుల్లో భూసమేత మలయప్ప,భాష్యకార్ల ఊరేగింపు



**తిరుమల,మే 2ప్రభాతవార్తప్రతినిధి:** భగవద్ రామానుజులు జన్మించిన వైశాఖమాస ఆరుద్రనక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమల ఆలయంలో భాష్యకార్ల సాత్తుమొర వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం భాష్యకార్లను ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆ తరువాత నడకదారిలోని భాష్యకార్లసన్నిధిలో వైభవంగా అభిషేకం చేశారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఒక తిరుచ్చిపై, భాష్యకార్లను మరో తిరుచ్చిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో విమానప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేశారు. రాత్రి 7.30గంటల నుండి 9.30గంటల వరకు భాష్యకార్లసన్నిధిలో సాత్తుమొర నిర్వహించారు.

ప్రత్యేక ఆభరణాలతో సళ్ళింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులతో సంబంధాలు నిజమే: భిలావల్ భుట్టో

**లాహోర్, మే 2:** ప్రపంచదేశాలను, అంతర్జాతీయ సంస్థలను నమ్మిస్తూ ఇన్ని రోజులు ఉగ్రవాదులకు తమకు సంబంధం లేదన్న పాకిస్థాన్ ఇప్పుడు స్వరం మార్చింది. ఉగ్రమూకలతో సంబంధాలు ఉన్నాయని బహిరంగాగానే ఒప్పుకుంటోంది. పాక్ అసలు నిజం ఇప్పుడు బయటపడుతోంది. పాకిస్థాన్ ఉగ్రమూకలను పోషించినట్లు,

దాదాపు 30 ఏళ్లుగా ఆ పని అమెరికా కోసం చేసినట్లు ఇటీవల ఆ దేశ రక్షణ మంత్రి క్వాజా ఆసిఫ్ వెల్లడించారు. తాజాగా పాక్ మాజీ విదేశాంగ మంత్రి కూడా అదే బాటలో నడిచారు. గతంలో ఉగ్రవాదులతో తమకు సంబంధాలు ఉండేవని నిజం ఒప్పుకున్నారు. దాని వల్ల దేశం చాలా కోల్పోయిందని చెప్పారు.

ఈ మేరకు ఓ టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో భుట్టో వెల్లడించారు. మా చరిత్రలో అదో దురదృష్టం రక్షణ మంత్రి క్వాజా ఆసిఫ్ చెప్పిన దాని ప్రకారం, పాకిస్థాన్‌కు గతంలోఉగ్రవాదులతో సంబంధాలు ఉందనే విషయం రహస్యమని నేను భావించడం లేదు. దాని కారణంగా మనం, పాకిస్థాన్ బాధపడింది. మనం ఉగ్రవాదం, అతివాదాలను ఎదుర్కొన్నాం. కానీ మనం అనుభవించిన దాని ఫలితంగా, పాఠాలు కూడా నేర్చుకున్నాం. ఈ సమస్యను పరిష్కరించడానికి అంతర్గత సంస్కరణలు చేపట్టాం. పాకిస్తాన్ చరిత్ర చూసుకుంటే, అప్పుడు చేసిన తప్పు మనం ఇప్పుడు చేయడం లేదు. అది మన చరిత్రలో ఒక దురదృష్టకర భాగం అనేది నిజం అని అన్నారు. అయితే, ఇంతకుముందు గురువారం మీర్పుర్‌ఖాస్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడిన భుట్టో మరోసారి శాంతి వచనాలు వల్లెవేశారు.

పాకిస్థాన్ శాంతిని కోరుకుంటుందని, కానీ భారత్ తమను రెచ్చగొడితే యూద్ధానికి సిద్ధంగా ఉందని మేకపోతు గాంభీర్య ప్రదర్శించారు. పాకిస్తాన్ శాంతియుత దేశం, ఇస్లాం శాంతియుత మతం. మేము యుద్ధం కోరుకోము. కానీ ఎవరైనా మన సింధుపై దాడి చేస్తే,

వారు యుద్ధానికి సిద్ధంగా ఉండాలి. మేము యుద్ధ ఢంకా మోగించము. కానీ రెచ్చగొడితే, పాకిస్థాన్ అంతా ఒక్కటై గర్జిస్తే మీరు తట్టుకోలేరు" అని భుట్టో భీరాలు పోయారు.

3-5Pg5exJ.qxd:3-5Pg5exJ.qxd 1/1/02 7:04 AM Page 1



# సుంకాల విషయంలో నిజాయితీయే ముఖ్యం

## డొనాల్డ్ ట్రంప్ చర్చల ప్రతిపాదనపై చైనా



**బీజింగ్, మే 2:** అమెరికా, చైనాల మధ్య పరస్పర సుంకాల నేపథ్యంలో వాణిజ్య యుద్ధం నెలకొన్న విషయం తెలిసిందే. టారిఫ్‌లపై విస్తృతస్థాయిలో చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం చైనా అధికారులను సంప్రదించింది. తాజాగా ఈ విషయంపై బీజింగ్ స్పందిస్తూ.. వాషింగ్టన్ ఇటీవల తీసుకున్న వాణిజ్య విధాన నిర్ణయాలు, సుంకాల తగ్గింపు విషయమై అగ్రరాజ్యంతో చర్చలు జరపాలా? వద్దా అని యోచి స్తున్నట్లు వెల్లడించింది. 'టారిఫ్ సమస్యలపై బీజింగ్‌తో చర్చలు జరపాలనే ఆశను వ్యక్తంచేస్తూ అమెరికా సంబంధిత వర్గాల ద్వారా అనేకసార్లు సందేశాలను పంపింది. దీంతో చర్చల విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకో వాలనే విషయాన్ని అధికారులతో సంప్రదించి ఓ అంచనాకు వస్తాము' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అయితే తమపై టారిఫ్ విధిస్తూ వాణిజ్య యుద్ధాన్ని అమెరికా ఏకపక్షంగా ప్రారంభించిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి అన్నారు. ఇప్పుడు ఆ దేశం తమతో చర్చలు జరపాలంటే తమతో నిజాయితీగా ఉండాలని తెలిపారు. బీజింగ్‌తో వ్యవహరిస్తున్న తప్పుడు పద్ధతులను సరిదిద్దుకొని తమపై విధించిన ఏకపక్ష సుంకాలను ఎత్తివేయడానికి చర్చలు తీసుకోవాలన్నారు. అప్పుడే అమెరికాతో బీజింగ్ సానుకూల చర్చలు చేపడుతుందని తెలిపారు. మరోవైపు చైనానే టారిఫ్‌లపై చర్చల కోసం తీవ్రస్థాయిలో యత్నిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చెబుతున్నారు. బుధ వారం కూడా ఆయన మాట్లాడుతూ డీల్ కుదు ర్చుకోవడానికి బలమైన అవకాశాలున్నాయని చెప్పారు. 'చర్చల్లో మా నిబంధనలకు లోబడే ఒప్పందం చేసుకో నున్నాం. అదే మంచిది' అని ఆయన న్యూస్‌నేషన్ టౌన్‌హాల్ కార్యక్రమంలో వెల్లడించారు. దాదాపు వారం రోజుల క్రితం ట్రంప్ ఇటువంటి ప్రకటనే చేయగా చైనా బహిరంగంగానే ఖండించింది. నాడు బీజింగ్ ప్రతినిధి గువో జియాకున్ మాట్లాడుతూ 'ఇరుదేశాల మధ్య సంప్రదింపులు ఏమీ జరగడం లేదు. వాణిజ్య ఒప్పందం కుదరలేదు' అని చెప్పారు. అయితే ఈ అంశంపై భవిష్యత్తులో చర్చలకు సిద్ధమే అని చెప్పడం విశేషం. అయితే తాము చేసిన కొత్త వాణిజ్య ఒప్పందాల గురించి తమతో చర్చించడానికి 75 కంటే ఎక్కువ దేశాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని వైట్‌హౌస్ పేర్కొంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చైనాపై టారిఫ్‌ల కొరడా విసురుతున్న ట్రంప్ బీజింగ్ నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై సుంకాన్ని 145 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిగా చైనా కూడా అగ్రరాజ్య ఉత్పత్తులపై 125 శాతం టారిఫ్‌లు ప్రకటించింది. దీంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య విభేదాలు భగ్గుమన్నాయి.

# శశిథరూర్‌తో నాఫోటో చూసి కాంగ్రెస్‌కు నిద్రపట్టదు

## తిరువనంతపురంలో ప్రధాని మోడీ ఛలోక్తులు



**తిరువనంతపురం, మే 2:** దేశాభివృద్ధిలో ఓడరేవులద్వారా వాణిజ్యం ఇపుడు కీలకం అవుతున్నదని కేరళలోని ఒక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన ప్రధాని మోదీ ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. శశిథరూర్‌తో కలిసి ఉన్న ఫోటో చాలామందికి నిద్రలేకుండా చేస్తుందని కాంగ్రెస్‌ను ఉద్దేశించి శశిథరూర్, విజయన్ ముందే మోదీ వ్యాఖ్యానించారు. ఈ రోజు శశి థరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ కార్యక్రమం కొందమందికి నిద్రలేని రాత్రిని మిగులుస్తుంది. సందేశం ఎక్కడి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయింది అని మోదీ చమత్కరించారు. అంతకు ముందు గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని శశి థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యంగా నడుస్తున్నప్పటికీ సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన ప్రధాని మోదీని సాదరంగా స్వాగతించా అని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అయితే, కాంగ్రెస్ అధినాయకత్వంతో ఎంపీ శశి థరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు విని పిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా థరూర్ తన సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ మధ్య ఓ కేంద్రమంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ థరూర్ మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశంగా మారింది. గడిచిన 10 ఏళ్లలో భారత ఓడరేవుల సామర్థ్యం రెట్టింపు అయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. పోర్టుల సామర్థ్యం గణనీయంగా మెరుగుపడిందని వివరించారు. నావికుల సంఖ్యలో ప్రపంచంలోని తొలి మూడు దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్న ప్రధాని, టర్న్‌రౌండ్ సమయం 30శాతం తగ్గిందని తెలిపారు. ఇంతకుముందు 75 శాతం భారత షిప్‌మెంట్ కార్యకలాపాలు విదేశీ ఓడరేవులలో నిర్వహించడం వల్ల దేశం చాలా ఆదాయాన్ని నష్టపోయిందని తెలిపారు. తిరువనంతపురంలో రూ. 8వేల867 కోట్లతో నిర్మించిన విజింజం అంతర్జాతీయ ఓడరేవును పినరయి విజయన్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ సమక్షంలో మోదీ ప్రారంభించారు. అంతర్జాతీయ వాణిజ్యం, షిప్పింగ్‌ల కోసం భారతదేశానికి ఈ ఓడరేవు కీలకమవుతుందని ప్రధాని తెలిపారు. దేశాభివృద్ధిలో పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. జి20 శిఖరాగ్ర సమావేశంలోనే మేము భారత్‌మధ్యప్రాచ్యంయూరప్ కారిడార్‌పై అనేక పెద్దదేశాలతో ఒప్పందాలు చేసుకున్నాము. ఓడరేవులకు సంబంధించి కేరళ చాలా ముఖ్య స్థానంలో ఉంది. విజింజం ఓడరేవు నుంచి కేరళ కూడా పెద్ద ఎత్తున ప్రయోజనం పొందబోతోంది. మన దేశంలోని సముద్ర రంగాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని మోడీ అన్నారు.

# ఉగ్రవాదుల అంతానికి భారత్‌కు సహకరించండి

## పాక్‌కు యుఎస్ వైస్‌ప్రెసిడెంట్ జెడి వాన్స్ సూచన

**వాషింగ్టన్, మే 2:** పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ పరిణామాలపై తాజాగా అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ దాడి విషయంలో భారత్ ప్రతిస్పందన ప్రాంతీయ సంఘర్షణలకు దారితీయకుండా ఉండాలని కోరారు. అంతేగాక, ఉగ్రవేటలో న్యూఢిల్లీకి పాక్ సహకరించాలని పిలుపునిచ్చారు. 'పర్యాటకులపై ఉగ్రదాడిపై ఘటన తీవ్ర దిగ్భ్రాంతికరం. అయితే, దీనికి భారత్ ప్రతిస్పందించడం సరైనదే. అయితే, అది విస్తృత ప్రాంతీయ సంఘర్షణలకు దారితీయని విధంగా ఉంటుందని మేం విశ్వసిస్తున్నాం. ఇక, పాకిస్థాన్ కూడా ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆశిస్తున్నాం. కొన్నిసార్లు పాక్ భూభాగం నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాదులను వేటాడటంలో భారత్ చేస్తున్న ప్రయత్నాలకు వారు సహకరించాలి' అని జెడి వాన్స్ ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో వెల్లడించారు. జెడి వాన్స్ సతీసమేతంగా భారత పర్యటనలో ఉన్న సమయంలోనే పహల్గాం ఉగ్రదాడి ఘటన జరిగిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఈ దాడిని వాన్స్ తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేసే పోరాటంలో అమెరికా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా నిచ్చారు. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా పలు అగ్రరాజ్య నేతలు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ భారత్‌కు మద్దతుగా నిలిచారు. ఇదిలా ఉండగా.. భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో అలజడి కొనసాగుతూనే ఉంది. నియంత్రణ రేఖ వెంబడి పాక్ సైన్యం మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి కవ్వింపులకు పాల్పడింది.



కుప్వారా, బారాముల్లా, పూంఛ్, నౌషెరా, అఖ్నూర్ సెక్టార్లలో దాయాది బలగాలు కాల్పులకు తెగబడ్డాయి. వీటిని భారత ఆర్మీ సమర్థంగా తిప్పికొట్టింది. సరిహద్దుల్లో పాక్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడటం వరుసగా ఇది ఎనిమిదో సారి కావడం గమనార్హం. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

# ఐదో తరగతి స్టూడెంట్‌తో టీచర్ జంప్,అరెస్టు

**సూరత్, మే 2:** నాలుగు రోజుల క్రితం 11 ఏళ్ల విద్యార్థితో పారిపోయిన మహిళా ఉపాధ్యాయురాలిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. గుజరాత్‌లోని సూరత్‌లో ఉన్న పూనాగం ప్రాంతం నుంచి ఐదో తరగతి విద్యార్థితో పారిపోయిన సదరు ఉపాధ్యాయురాలిని రాజస్థాన్ సరిహద్దులోని షామ్లాజీ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థితో కలిసి బస్సులో వెళ్తుండగా అరెస్టు చేశారు. మొబైల్ టవర్ లొకేషన్ ఆధారంగా వారు ఉన్న స్థలాన్ని పోలీసులు గుర్తించారు. బాధిత విద్యార్థిని అతడి కుటుంబానికి అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టీచర్, విద్యార్థి కలిసి వడోదర, అహ్మదాబాద్, జైపూర్, దిల్లీ, బృందావన్ వంటి వివిధ ప్రదేశాల్లో తిరిగారు. వారిద్దరు దాదాపు 2,200 కిలోమీటర్ల మేర ప్రయాణించారు. ఈ ప్రయాణం చేసే క్రమంలో బాలుడిని సదరు ఉపాధ్యాయురాలు శారీరకంగా వేధించిందని పోలీసులు తెలిపారు. ఉపాధ్యాయురాలు తన వాంగ్మూలంలోనూ విద్యార్థిని శారీరకంగా వేధించినట్లు అంగీకరించిందని సూరత్ సిటీ డీసీపీ భగీరథ్ గర్వి చెప్పారు. ప్రయాణించే క్రమంలో ఉపాధ్యాయురాలు, టీచర్ కలిసి రెండుహోటళ్లలో రాత్రి బస చేశారని చెప్పారు. దీంతో ఆమెపై పోక్సో చట్టం, భారత న్యాయ సంహితలోని సెక్షన్ 127 కింద కేసు నమోదు చేశామన్నారు. ఇద్దరికీ వైద్య పరీక్షలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. సూరత్ నుంచి పారిపోయే క్రమంలో రైలు ఎక్కేముందు టీచర్ తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసిందన్నారు. ఆ టీచర్‌కు చెందిన రెండో మొబైల్‌ను ట్రాక్‌చేయగా లొకేషన్ వివరాలు తెలిశాయని డీసీపీ పేర్కొన్నారు. ఈ టీచర్ సూరత్‌లోని పూనాగం ప్రాంతంలో ఉన్న ఒక హిందీ మీడియం పాఠశాలలో పనిచేసేది. ఈ క్రమంలోనే ఒక విద్యార్థికి ఆమె చేరువైంది. సదరు



విద్యార్థికి మూడు సంవత్సరాల పాటు ప్రైవేట్ ట్యూషన్ కూడా చెప్పింది. దీంతో ఇద్దరి మధ్య సంబంధం మరింత పెరిగిందని వెల్లడైంది. ఏప్రిల్ 25న మధ్యాహ్నం ఐదో తరగతి విద్యార్థి తన ఇంటి బయట ఆడుకుంటూ అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు. సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలించగా అసలు విషయం బయటపడింది. ఈ విద్యార్థి అదృశ్యం కావడానికి కొన్ని క్షణాల ముందు, తనకు ట్యూషన్ చెప్పే ఉపాధ్యాయురాలితో మాట్లాడినట్లు వెల్లడైంది. దీనిపై అదే రోజున సూరత్‌లోని పూనా పోలీస్ స్టేషన్‌లో కిడ్నాప్ కేసు నమోదైంది. సూరత్ రైల్వే స్టేషన్‌లో రికార్డయిన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు ప్రాథమిక ఆధారంగా సేకరించారు. మహిళా టీచర్, బాలుడు కలిసి అక్కడే రైలు ఎక్కినట్లు సీసీటీవీ ఫుటేజీలో స్పష్టంగా రికార్డయింది. బుక్ మై ట్రిప్ యాప్ ద్వారా ఉపాధ్యాయురాలు టూర్‌కు సంబంధించిన బుకింగ్స్ అన్నీ చేసినట్లు తేలింది.

# ఐదేళ్లలో 119 మంది వైద్యవిద్యార్థుల ఆత్మహత్య



**న్యూఢిల్లీ, మే 2:** దేశవ్యాప్తంగా గత ఐదేళ్లలో 119 మంది వైద్య విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరిలో 64 మంది ఎంబీబీఎస్ అండర్ గ్రాడ్యుయేట్లు, 55 మంది పీజీ మెడికల్ విద్యార్థులు. అలాగే గత ఐదేళ్లలో 1,116 మంది వైద్య విద్యార్థులు చదువును మధ్యలోనే వదిలేశారు. వీరిలో 160 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, 956 మంది పీజీ విద్యార్థులు. యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ (యూడీఎఫ్) నుంచి సమాచార హక్కు (ఆర్టీఐ) ద్వారా నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) ఈ సమాచారాన్ని సేకరించింది. యువ వైద్య విద్యార్థుల ఆత్మహత్యలు, వైద్య విద్యను మధ్యలోనే వదిలేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కాగా, 2018 నుంచి 2022 వరకు 64 మంది ఎంబీబీఎస్, 58 మంది పీజీ విద్యార్థులు సూసైడ్ చేసుకున్నట్లు గత ఆర్టీఐ డాటా ద్వారా వెల్లడైంది. అలాగే 2020-2022 మధ్య 531 వైద్య కాలేజీల్లో సుమారు 68 మంది వైద్య విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎన్ఎంసీ గతంలో నివేదించింది. మరోవైపు యువ వైద్యులపై విద్య, పరీక్షల ఒత్తిడి, తగినంత విశ్రాంతి లేకపోవడం, ప్రతికూల పని వాతావరణం, పని భారం, ఎక్కువ అంచనాలు, తీవ్రమైన మానసిక ఒత్తిడి వంటివి ఆత్మహత్యలు, డ్రాపవుట్‌కు ప్రధాన కారణంగా తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో పని గంటలు తగ్గించడం, వైద్య విద్యార్థులను పర్యవేక్షించడం, కౌన్సెలింగ్ ఇవ్వడం వంటి చర్యలు చేపట్టాలని సీనియర్ వైద్యులు సూచించారు. కాగా, మెడికల్ కాలేజీల నిర్వహణ, నిరక్ష్యంపై ఎంబీబీఎస్, పీజీ వైద్య విద్యార్థులు సుమారు 1680 ఫిర్యాదులు చేసినట్లుఈ సమాచారం ద్వారా వెలుగులోకి వచ్చింది. దీంతో మెడికల్ కాలేజీల్లో వేధింపులు, ర్యాగింగ్‌ను నిరోధించాల్సిన అవసరాన్ని ఇది స్పష్టం చేస్తున్నదని సీనియర్ డాక్టర్లు వెల్లడించారు.

# ఒడిశా కిట్‌లో విద్యార్థిని అనుమానాస్పద మృతి

**కటక్, మే 2:** ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని ప్రతిష్ఠాత్మక కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ (కిట్)లో మరో విషాదం చోటుచేసుకుంది. యూనివర్సిటీకి చెందిన బాలికల హాస్టల్ గదిలో నేపాల్ విద్యార్థిని గురువారం సాయంత్రం విగతజీవిగా కనిపించింది. మూడు నెలల వ్యవధిలో ఇదే క్యాంపస్‌లో నేపాల్ విద్యార్థిని మృతి చెందడం ఇది రెండోసారి కావడంతో తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసుల కథనం ప్రకారం మృతురాలు కంప్యూటర్ సైన్స్ బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆమె స్వస్థలం నేపాల్ రాజధాని కఠ్మాండుకు సుమారు 135 కిలోమీటర్ల దూరంలో ఉన్న బీర్‌గంజ్. గురువారం రాత్రి 8 గంటల సమయంలో బాలికల హాస్టల్‌లోని తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకున్న స్థితిలో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే యూనివర్సిటీ అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరించారు. భువనేశ్వర్‌కటక్ పోలీస్ కమిషనర్ సురేష్ దేవ్‌దత్తా సింగ్ మాట్లాడుతూ, 'కిట్ యూనివర్సిటీలో నేపాల్‌కు చెందిన విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్టు మాకు సమాచారం అందింది. మేం సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించాం. శాస్త్రీయ బృందం వచ్చి అవసరమైన ఆధారాలు సేకరించింది. సమగ్ర విచారణ జరుపుతాం. మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాం. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఎయిమ్స్‌కు తరలించాం' అని తెలిపారు. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల స్పష్టమైన కారణాలు తెలుస్తాయని, ప్రస్తుతానికి దీనిని అనుమానాస్పద మృతి గా పరిగణిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత మూడు నెలల్లో కిట్ యూనివర్సిటీలో నేపాల్



విద్యార్థిని మరణించడం ఇది రెండోసారి. ఫిబ్రవరి 16న బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న ప్రకృతి లమ్సాల్ అనే నేపాల్ విద్యార్థిని కూడా ఇదే విధంగా హాస్టల్ గదిలో విగతజీవిగా కనిపించింది. ఆ సమయంలో సహచర విద్యార్థి ఒకరు తనను లైంగికంగా వేధించారని యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ఆఫీస్ కు ఫిర్యాదు చేసినట్టు తర్వాత వెలుగులోకి వచ్చింది. అయితే, యూనివర్సిటీ యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోలేదని, ఇది 'తీవ్ర నిర్లక్ష్యం' అని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎన్‌హెచ్‌ఆర్‌సీ వ్యాఖ్యానించింది. విద్యార్థి సంఘాలు, పౌర సమాజం తీవ్రంగా స్పందించడంతో, ఆమె మరణించిన మరుసటి రోజే నిందితుడిని అరెస్టు చేశారు. బీజేడీ నేత, మాజీ ఎంపీ అచ్యుత సమంత స్థాపించి, నిర్వహిస్తున్న ఈ యూనివర్సిటీపై అప్పట్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. నేపాల్ విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్బా ఈ ఘటనపై స్పందించారు. నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు భారత ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం, ఢిల్లీలోని నేపాల్ రాయబార కార్యాలయ ఉన్నతాధికారుల ద్వారా దౌత్యపరమైన చర్యలు ప్రారంభించినట్టు సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా తెలిపారు. 'ప్రిసా సాహ్ మరణం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని ఆమె పేర్కొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా రాహుల్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, మే 2:** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు విచారణకు స్వీకరించింది. చార్జిషీట్‌కు సంబంధించిన కేసును విచారించడానికి నిందితులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా ఇతర నిందితులు కోర్టుకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 2025 ఏప్రిల్ 9న మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్లు 3మరియు 4 కింద చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది. కాంగ్రెస్ నాయకులు సామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి వారు కూడా నిందితులుగా ఉన్నారు. నేషనల్ హెరాల్డ్ అనేది 1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక. యంగ్ ఇండియన్ లిమిటెడ్ వైఐఎల్ ద్వారా ఏజేఎల్‌కుచెందిన రూ.2,000 కోట్ల విలువైన ఆస్తులను కేవలం రూ.50లక్షలకు సోనియా, రాహుల్‌గాంధీ కొనుగోలు చేశారని ఈడీ అభియోగాలు మోపింది. వైఐఎల్‌లో రాహుల్‌కు 38శాతం,



సోనియాకు 38శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీచేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమన్నది ఈడీ ప్రధాన ఆరోపణ.

# రెండునెలలపాటు ఆహారం నిల్వచేసుకోండి

## పీవోకే యంత్రాంగం ప్రజలకు సూచనలు




**ఇస్లామాబాద్, మే 2:** పహల్గాం ఉగ్రదాడితో భారత్ ఫాకిస్థాన్‌లమధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగారూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనంచేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆహారం నిల్వచేసుకోవాలంటూ స్థానికులను పీవోకే యంత్రాంగం అప్రమత్తంచేసింది. రెండునెలలకు సరిపగా ఆహారం నిల్వచేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాలప్రజలకు సూచనలు చేసామని చౌద్రీ అన్వర్ ఉల్‌హక్ స్థానిక అసెంబ్లీలో శుక్రవారం తెలిపారు. స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటుచేసింది. ఆహారం ఔషధాలు ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండాచూసుకునేందుకు ఈమొత్తం కేటాయించినట్లు ఉల్‌హక్ తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగదెబ్బతో పీవోకేను తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్ ఆప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసింది. ఇండియాపై విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఉపయోగించే ప్రదేశంగానే పీవోకేను పాక్‌చూస్తోంది. పీవోకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలుబొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా స్థానికుల హక్కులకు రక్షణ లేకపోతోంది. దివాలా అంచున ఉన్న పాకిస్థాన్‌ను స్థానిక తిరుగుబాట్లు, వరుస ఉగ్రదాడులు సతమతంచేస్తున్నాయి. ఈపరిస్థితుల్లో అక్కడ భారత్ అనుకూల వాదం పెరుగుతోంది. భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపి లార్డ్ మేఘనాథ్ ఇటీవల మాట్లాడుతూ కాశ్మీర్ వివాదం రూపుమాపాలంటే ఆక్రమిత కాశ్మీర్‌ను పూర్తిగా భారత్ స్వాధీనంచేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం అన్నారు. ఉగ్రవాదులను శిక్షించేందుకు ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే భారత్ కఠినంగా జవాబివ్వాలనికోరారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలాక్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేసారు. కశ్మీర్ వివాదంలో ఈఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేసారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్న ధీమా వ్యక్తం చేసారు.

# నాక్కూడా బెదిరింపుకాల్స్ వస్తున్నాయ్..

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, మే 2:** తనకు కూడా బెదిరింపు కాల్స్ వస్తున్నాయని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు చెప్పారు. స్పీకర్ యుటి ఖాదర్‌కు బెదిరింపు కాల్ వచ్చిందంటూ విలేకరుల ప్రశ్నకు సీఎం ఈ విధంగా స్పందించారు. నాకు కూడా బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఏం చేయాలి పోలీసులకు సమాచారం ఇచ్చాము. బెదిరింపు కాల్స్ చేస్తున్న వారిని కనుగొని వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాని సీఎం సిద్ధరామయ్య విలేకరులతో అన్నారు. అంతేకాదు, మంగళూరులో జరిగిన రౌడీషీటర్ సుహాస్ శెట్టి హత్య ఘటన నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి అరెస్టు



చేయాలని పోలీసులను ఆదేశించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మంగళూరులో రౌడీ షీటర్ సుహాస్ శెట్టి దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఐదుగురు వ్యక్తులు కొడవల్లు, కత్తులతో నడిరోడ్డుపై నరికి చంపేశారు. ఈ ఘటనతో మంగళూరులో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలు గుమిగూడడాన్ని నిషేధించారు. ఊరేగింపులు, నినాదాలు చేయడం,ఆయుధాలను పట్టుకెళ్లడాన్ని నిషేధించారు. సుహాస్‌ను పథకం ప్రకారమే హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అయితే ఆమర్డర్ వెనుక ఉన్నకారణం ఇంకా తెలియరాలేదు.

# కేంద్ర మాజీ మంత్రి గిరిజా వ్యాస్ మృతి

## ఆమె లేని లోటు కాంగ్రెస్ పూడ్చుకోవడం కష్టం: టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్

**హైదరాబాద్,మే 2,ప్రభాతవార్త:** రాజస్థాన్‌కి చెందిన కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గిరిజా వ్యాస్ (79) గురువారం సాయంత్రం మృతి చెందారు. గత మార్చి 31న ఆమె నివాసంలో పూజా కార్యక్రమం నిర్వహిస్తుండగా దురదృష్టవశాత్తూ ఆమె చీరకు మంటలు అంటుకున్నాయి. మంటల్లో తీవ్రంగా గాయపడిన గిరిజా వ్యాస్‌ను అత్యవసరంగా అహ్మదాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుండి ఆమె చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా కాలిన గాయాల ప్రభావంతో ఆమె ప్రాణాలను కోల్పోయారు. ఆమె పివి నరసింహారావు మంత్రివర్గంలో కేంద్రమంత్రిగా సేవలందించారు. మహిళల హక్కుల కోసం, సామాజిక న్యాయ స్థిరీకరణ కోసం ఆమె ఎంతో కృషి చేశారు. ఆమె నిఖార్సైన నాయకత్వం, పార్లమెంటరీ విధానాలపై ఉన్న లోతైన అవగాహన రాజకీయ వర్గాల్లో విశేష గౌరవాన్ని పొందింది. గిరిజా వ్యాస్ రచయితగా కూడా ప్రసిద్ధి చెందారు, ఆమె రచనల ద్వారా సమాజంలో అభివృద్ధి, మార్పు సాధ్యమని నమ్మకం కలిగించారు. రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా సమర్థవంతంగా పనిచేసిన నాయకత్వం కలిగిన గిరిజవ్యాస్ మరణం కాంగ్రెస్ కటుంబానికి తీరని లోటని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ గిరిజా వ్యాస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ గిరిజా వ్యాస్ మరణం బాధాకరం డాక్టర్ గిరిజా వ్యాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని అన్నారు. 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆమె 1991, 1996, 1999లో ఉదయపూర్ నుంచి హ్యాట్రిక్ విజయాలతో లోక్‌సభ ఎంపీగా ఎన్నికయ్యారని గుర్తుచేసుకొన్నారు. పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ హయాంలో ఆమె కేంద్ర మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. రాజస్థాన్ కాంగ్రెస్ చీఫ్‌గా పనిచేసి కాంగ్రెస్‌పార్టీ గెలుపునకు దోహదపడ్డారని కొనియాడారు.

# దేశరాజధానిలో వర్షబీభత్సం

**న్యూఢిల్లీ మే 2:** దేశ రాజధాని దిల్లీలో వర్షం బీభత్సం సృష్టించింది. శుక్రవారం తెల్లవారుజామున ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో రోజువారీ పనులకు ఆటంకం కలిగింది. ఏకధాటిగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షం కారణంగా దిల్లీలో విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. సుమారు 100 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరో 3 విమానాలను దారి మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. రెండు విమానాలను జైపుర్‌కు, ఒకటి అహ్మదాబాద్‌కు దారి మళ్లించినట్లు తెలిపారు. ఉత్తర భారతంలోని పలు ప్రాంతాల్లో కూడా విమాన సేవలకు అంతరాయం కలిగిందని ఎయిర్ ఇండియా వెల్లడించింది.రానున్న కొన్ని గంటల్లో దిల్లీలో ఉరుములు మెరుపులతో కూడిన అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రాజధాని ప్రాంతానికి రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటివరకూ నలుగురు మృతి చెందినట్లు తేలింది. బలమైన ఈ దురుగాలులతో దిల్లీలో చెట్లు నేలకొరిగాయి. ద్వారకలోని ఖర్ఖరి



కెనాల్ గ్రామంలోని పొలంలో నిర్మించిన ట్యూబ్‌వెల్ గదిపై చెట్టు విరిగి పడిన ఘటనలో నలుగురు మృతిచెందారు. ఒకరు గాయపడ్డారు. మృతులను 26 ఏళ్ల జ్యోతి, ఆమె ముగ్గురు పిల్లలుగా గుర్తించారు. ఆమె భర్త అజయ్ స్వల్ప గాయాలతో బయట పడినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు.

## ప్రధానికి స్వాగతం పలికిన
# స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విశాఖపట్నం, మే 2, ప్రభాత వార్త :**
అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కి విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయంలో ప్రధానిని వ్యక్తిగతంగా కలిసి, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని ఆప్యాయంగా పలకరించారు. అమరావతి రాజధాని అభివృద్ధి పునఃప్రారంభానికి విచ్చేసిన ప్రధానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్జాతీయ వాణిజ్యంపై
# గీతం బిజినెస్ స్కూల్‌లో చర్చ

(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రాతినిధ్యం వహిస్తూ పన్నుల పెంపు ప్రభావం ఆయా దేశాలపై ఎలాంటి మార్పులను తీసుకువస్తోందో చర్చించారు. పన్నుల పెంపు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, కార్మిక చట్టాలు, వాణిజ్య అసమతుల్యతలు, పర్యావరణ అంశాల వంటివి ప్రధానంగా ఈ చర్చలో చోటుచేసుకున్నాయి. కార్యక్రమంలో హాజరైన భారత ప్రభుత్వ సంస్థ ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (ఇసిజిసి) అధికారి పి. అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోని 239 దేశాలలో తమ సేవలు అందిస్తున్నామని ముఖ్యంగా వర్కింగ్ క్యాపిటల్, క్రెడిట్ రిస్క్ ప్రొటెక్షన్‌లతో పాటు విదేశీ కొనుగోలుదారుల నుండి ఎగుమతిదారులకు బకాయిల సేకరణ సంబంధించిన సేవలు అందిస్తున్నామన్నారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితుల కారణంగా దేశంలోని చిన్న మధ్యతరహా ఎగుమతిదారులు విదేశీ కొనుగోలుదారుల నుంచి బకాయిలు చెల్లింపు జరగక తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని వివరించారు. ఇసిజిసి భద్రతతో ఎగుమతిదారులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయడానికి ధైర్యంగా ముందుకు వస్తున్నాయన్నారు. ఎక్సెల్ లాజిస్టిక్స్ సిఇఓ రవిశంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎగుమతి వ్యాపారానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల ద్వారా తక్కువ ధరకు ముడి సరుకులను దిగుమతి చేసుకొనే వీలు కలుగుతోందన్నారు. రాష్ట్రంలో మత్స్య ఉత్పత్తులు, పుగాకు, బియ్యం, రసాయనాలు మరియు ఔషధ ఉత్పత్తులు, ఆటో మొబైల్ ఎగుమతులు భవిష్యత్తులో వృద్ధి చెందనున్నాయని పేర్కొన్నారు. గీతం అంతర్జాతీయ వాణిజ్య విభాగం చైర్ పర్సన్, కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ రాధారమణ పాత్రుని మాట్లాడుతూ అమెరికా, యూరప్ వంటి దేశాల బహుళ జాతి కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయని ఇది అంతర్జాతీయ వాణిజ్యంలో చైనా స్థానాన్ని భారత్ ఆక్రమించడానికి దారితీయగలదన్నారు. యుకె, యూరోపియన్ యూనియన్ మరియు అమెరికాలతో భారత్ జరుపుతున్న వాణిజ్య ఒప్పందాల పై ఆమె ప్రసంగించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన సంప్రదాయ ఉత్పత్తులు ఏటికొప్పాక బొమ్మలు, పోచంపల్లి చీరలు, అరుకు కాఫీ ఎగుమతి సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయన్నారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇన్‌ఛార్జి డైరక్టర్ డాక్టర్ కె.లుబ్జా నిహార్ అధ్యక్షత వహించి బిజినెస్ స్కూల్ ద్వారా నిర్వహిస్తున్న కోర్సుల వివరాలను తెలియజేశారు. డాక్టర్ టి.వెంకటేశ్వర్లు తన ప్రసంగంలో స్టార్టప్‌ల ఏర్పాటుకు విద్యార్థులకు గీతం అందిస్తున్న సహకారాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, పరిశోధకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అకస్మిక తనిఖీ చేపట్టిన
# వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్


**విశాఖపట్నం, మే 2, ప్రభాత వార్త :**
వి ఎం ఆర్ డి ఎ ఉద్యోగ భవన్ లో అన్ని విభాగాల్లో చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, సంస్థకు వచ్చే ప్రజలకు, ఫిర్యాదిదారులకు జవాబుదారీతనంగా ఉండాలని, సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వారిని ఒకే పనిమీద మాటిమాటికి సంస్థ చుట్టు తిరగకుండా చూడాలన్నారు. వి ఎం ఆర్ డి ఎ కి చెందిన భూముల పరిరక్షణకు ప్రత్యేక విభాగం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలని సూచించారు. సంస్థ కి చెందిన సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, వి ఎం ఆర్ డి ఎ కి చెందిన విషయాలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఇంజనీరింగ్, ప్లానింగ్, ఎస్టేట్, పరిపాలన విభాగాల ఉద్యోగులతో మాట్లాడారు. ఈ పర్యటనలో కార్యదర్శి మురళీకృష్ణ, ఎస్టేట్ అధికారి దయానిధి, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్ కార్యనిర్వహక ఇంజినీర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి దాకమర్రి లో మహిళ దారుణ హత్య..?

**విశాఖపట్నం, మే 2 ప్రభాత వార్త**
భీమిలీ పోలీసు స్టేషన్ పరిధిలో దాకమర్రి ఫార్చ్యున్ లే ఔట్ లో శుక్రవారం ఉదయం మహిళ దారుణమైన హత్య కలకలం రేపింది. ఆ మహిళను పెట్రోల్ పోసి దారుణంగా హతమార్చినట్లు తెలుస్తోంది. మృతి చెందిన మహిళ 25 సంవత్సరాల వివాహితుగా పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి సీపీ వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించనున్నారు. భీమిలి పోలీసులు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతి రాలు ఎవరు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగారు. విచారణలో భాగంగా నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. సీసీ కెమెరాల్లో పోలీసులు అన్వేషణ కొనసాగిస్తున్నారు.

## అమరావతిలో చీఫ్ సెక్రటరీ కె . విజయానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, విశాఖ నగర మేయర్.

**విశాఖపట్నం, మే 2 ప్రభాత వార్త**



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కు నూతనంగా ఎన్నికైన మేయర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ను అమరావతి సచివాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. మహా విశాఖ నగర అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని చీఫ్ సెక్రటరీని మేయర్ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె . విజయానంద్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు నూతనంగా ఎన్నికైన సందర్భంగా మేయర్ పీలా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ , రాష్ట్ర అభివృద్ధి నేపథ్యంలో మహా విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు జీవీఎంసీ లో సుపరిపాలనను సాగిస్తూ విశాఖ నగర ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలు, అందించవలసిన సంక్షేమ కార్యక్రమాలు పై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ పీలా శ్రీనివాసరావును ,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును వారు కోరారని మేయర్ తెలిపారు

# స్నేహ మేక్స్ అనే సంస్థ ఘరానా మోసం..!!

## డిపాజిట్ల పేరుతో రూ.6.32 కోట్లు టోకరా
## రిటైడ్ పోలీసు ఉద్యోగి కి 37 లక్షల పేరుతో శఠగోపం

**విశాఖపట్నం, మే 2 ప్రభాతవార్త**
నగరంలో ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. నగదు డిపాజిట్ చేస్తే నెలవారీగా పెద్ద మొత్తంలో వడ్డీ.. లేదా ఏడేళ్లలో రెండింతలు చెల్లిస్తామని చెప్పిన ఓ సంస్థ డిపాజిటర్లకు రూ.6.32 కోట్ల మేర టోకరా వేసింది. డిపాజిటర్ల నుంచి సేకరించిన కోట్లాది రూపాయలను దారి మళ్లించి మోసానికి పాల్పడింది. బాధితుల ఫిర్యాదు మేరకు స్నేహ మేక్స్ అనే సంస్థపై ద్వారకా పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కటిక శివ భాగ్యారావు అనే వ్యక్తి ఎస్సీ, ఎస్టీలకు చేయూత అందిస్తామని పేర్కొంటూ ఒక పేబ్యాక్ సొసైటీని ఏర్పాటు చేశాడు. దీనిలో భాగంగా 2008లో సీతంపేట రాజేంద్రనగర్లో 'స్నేహ మేక్స్' అనే సంస్థను స్థాపించాడు. తన సంస్థలో నగదు డిపాజిట్ చేస్తే నెలకు వడ్డీ తో చెల్లిస్తామని నమ్మబలికాడు. లేదంటే ఏడేళ్లు కడితే నగదు రెట్టింపు ఇస్తామని చెప్పాడు. అతడి మాటలు నమ్మిన న్యూకరాస ప్రాంతానికి చెందిన రిటైర్డ్ పోలీసు ఉన్నతాధికారి ప్రకాశ్ రూ.37 లక్షలు డిపాజిట్ చేశాడు. అతడితో పాటు అదే వర్గానికి చెందిన ఉన్నత స్థాయి ఉద్యోగులు ఒక్కొక్కరూ సుమారు రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల చొప్పున డిపాజిట్ చేశారు. ఇలా మొత్తంగా 17 మంది ఆ సంస్థలో డిపాజిట్ చేశారు. 2024 జూన్ వరకు సక్రమంగా వడ్డీ చెల్లించారు. చెల్లింపు గడువు ముగిసినా నగదు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వచ్చారు. ఈ క్రమంలో తాము మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. సేకరించిన డిపాజిట్లతో సంస్థ యజమాని తన కుటుంబసభ్యుల పేరిట స్థిరాస్తులు కొనుగోలు చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంస్థ యజమానులైన శివ భాగ్యారావు, కటిక స్వర్ణలత, శ్రీకాంత్, కృతికుమార్, ఆటిటర్ ప్రసాద్పై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. వారి ఫిర్యాదు మేరకు ద్వారకా సీఐ డి.వి.రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొనసాగుతున్న త్రీ సభ్య కమిటీ విచారణ

**విశాఖపట్నం, మే 2 ప్రభాతవార్త**
సింహాచలం గోడ కూలిన ప్రమాదంపై రెండో రోజు కమిషన్ విచారణ నిర్వహించారు . ఇందులో భాగంగా సర్క్యూట్ హౌస్ లో శుక్రవారం విచారణ జరిపారు. ఈ విచారణకు దేవాదాయ, టూరిజం శాఖ అధికారులతో పాటు అర్చకులు కూడా హాజరయ్యారు. వైదిక విధానాలకు విరుద్ధంగా గోడ నిర్మాణం చేశారన్న ఆరోపణల పై త్రిసభ్య కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. వి.ఎం.ఆర్.డి.ఏ. పోలీసు ఉన్నతాధికారులు కూడా విచారణకు హాజరయ్యారు. పూర్తిస్థాయిలో సంబంధిత అధికారుల నుంచి వివరాల రాబట్టి మరో 24 గంటల్లో ప్రభుత్వానికి త్రిసభ్య కమిటీ సభ్యులు నివేదికను అందించనున్నారు. అయితే ఈ విచారణలో పలువురు అధికారులు ఇస్తున్న సమాధానాల పట్ల త్రిసభ్య కమిటీ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ఘటనపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు ప్రతిపక్ష పార్టీ నేతల నుంచి ఆరోపణల వచ్చిన నేపథ్యంలో సంఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం ఆగమేఘాల మీద ఈ కమిటీ ఏర్పాటు చేసి ఈ ఘటనపై నిజ నిజాలు నిర్ధారించి నివేదిక అందించాలని ఆదేశించడం జరిగింది. ప్రభుత్వం ఆదేశాల మేరకు త్రీ సభ్య కమిటీ సింహాచలం కొండపై చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి అక్కడ కొందరు అధికారులను విచారించడం జరిగింది అలాగే రెండో రోజు కూడా సర్క్యూట్ హౌస్ లో విచారణ ప్రారంభించింది. విచారణలు మాత్రం ప్రతి అధికారి సరైన సమాధానం చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. రాజకీయ నేతల నిర్ణయాల వల్ల కొందరు ప్రభుత్వ అధికారులు బలి కావాల్సి వస్తుందని ప్రచారం కూడా జరుగుతుంది. సుమారు నెల రోజులు సమయంలో నిర్మించాల్సిన గోడను నాణ్యత లోపంతో చందనోత్సవం దగ్గరగా ఉందనే ఉద్దేశంతో హడావిడిగా పది రోజులలో ఈ గోడను నిర్మించడమే భక్తుల పాలిట శాపంగా మారింది. అయితే ఈ విషయంలో ప్రభుత్వానిది తప్పు లేదని కొందరు సిబ్బంది తీసుకున్న చప్పుడు నిర్ణయాల వల్ల జరిగిన ఘటనగా చూపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. అయితే త్రీ సభ్య కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు ప్రభుత్వం పలువురు పై చర్యలు తీసుకుంటుంది. ఎవరిపై వేటు పడుతుందో అనేది పలువురు అధికారులలో టెన్షన్ మొదలైంది.

# మన్యం బంద్‌తో అల్లూరి ఏజెన్సీ దిగ్బంధం..





(7వ పేజీ నుంచి తరువాయి)

ద్వారాలను తోపుడు బండ్లను,కర్రలను అడ్డంగా పెట్టి వాహనాలు రాకపోకలను స్తంభింప జేశారు.అలాగే పాడేరు ఆర్టీసీ బస్సులను సర్వీసులకు వెళ్లకుండా ఉండేలా ఆర్టీసీ కాంప్లెక్సు రోడ్డు వద్ద నిర్వాహకులు రోడ్డుకు అడ్డంగా బైఠాయించి ఆదివాసీలకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అలాగే మైదాన ప్రాంతాల నుంచి అలాగే పాడేరు నుంచి వాహనాలు రాకపోకలు జరగకుండా వంతాడపల్లి చెక్ పోస్టు వద్ద ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు బంద్ నిర్వాహకులతో రోడ్డుపై బైఠాయించి వాహనాలు రాకుండా స్తంభింప జేశారు.అలాగే పాడేరు పట్టణంలో వాహనాలు తిరగ కుండా ఎక్కడి కక్కడే ఆందోళన కారులు రోడ్డుపై బైఠాయించి నిర్బధించారు.మైదానం ప్రాంతం నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సును పాడేరు ఎమ్మెల్యే,ఆందోళన కారులు అడ్డగించి నిలుపుదల చేయడంతో పాడేరు సి ఐ సిబ్బందితో వచ్చి బస్సును వెళ్లనీయండి అంటూ చెప్పడంతో సి ఐ తో ఎమ్మెల్యే,ఆందోళన కారులు వాగ్వివాదానికి దిగారు.దీంతో కొంత సేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది.బంద్ కారణంగా పాడేరు పట్టణంలో ఉన్న అన్ని షాపులు,దుకాణాలు,హొటళ్ళు,టీ దుకాణాలు, వైన్ షాపులు వ్యాపారులు మూసి వేసి మన్యం బంద్ కు సహకరించారు.దీంతో పాడేరు పట్టణ రహదారులు,ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మానుష్యంగా మారాయి. బంద్ నిర్వాహకులు రోడ్డుపైనే భోజనాలు చేసారు. బంద్ సందర్భంగా పాడేరు పట్టణంలో పలు ప్రాంతాలకు వెళ్లి బంద్ ను పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు,ఎంపి గుమ్మా తనూజ రాణి,జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,సాధన ప్రతినిధులు,వివిధ సంఘాల ప్రతినిధులు కుడుముల కాంతారావు, అప్పలనర్స,కూడా రాధా కృష్ణ,మాణిక్యం సమరెడ్డి,కూడా కృష్ణారావు తదితరులు రోడ్డుకు అడ్డంగా బైఠాయించి ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలంటు నినాదాలు చేశారు. పాడేరులో మన్యం బంద్ తో దిగ్బా%శీ%దానికి గురైంది.బంద్ లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందో బస్తును ఏర్పాటు చేసారు.అల్లూరి జిల్లా ఏజెన్సీలో మన్యం బంద్ విజయవంతం అయింది.

## వయోజనులు గతానికి వారదులు ..
# భవిష్యత్తుకు మార్గదర్శకులు

(7వ పేజీ నుంచి తరువాయి)

దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన సీనియర్ సిటిజన్స్ హెూమ్ ల వర్చువల్ గా ప్రారంభోత్సవంలో భాగంగా అనకాపల్లి జిల్లా కసింకోట మండలం జి.భీమవరం గ్రామంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ ఫాస్టిక్స్ వారిచే నిర్వహించనున్న సీనియర్ సిటిజన్ హెూమ్ ను గౌరవ భారత రాష్ట్రపతి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని అన్నారు. నేటి పోటీతత్వం మరియు వేగవంతమైన జీవితంలో, సీనియర్ సిటిజన్ల మద్దతు, ప్రేరణ మరియు మార్గదర్శకత్వం మన యువతరానికి చాలా ముఖ్యమైనవని రాష్ట్రపతి అన్నారు. సీనియర్ సిటిజన్లకు ఉన్న అనుభవాలు మరియు జ్ఞానం యువతరానికి సంక్లిష్టమైన సవాళ్లను ఎదుర్కోవడానికి సహాయపడుతుందన్నారు. వృద్ధులు గతానికి ఒక వారధి లాంటివారని, భవిష్యత్తుకు కూడా మార్గదర్శకులని రాష్ట్రపతి అన్నారు. మన వృద్ధులు తమ వృద్ధాప్యాన్ని గౌరవంగా, చురుగ్గా జీవించేలా చూసుకోవడం ఒక దేశంగా మన సమిష్టి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా సీనియర్ పౌరులకు సాధికారత కల్పిస్తోందని, తద్వారా వారు జీవితంలోని అన్ని అంశాలలో చురుకుగా పాల్గొనవచ్చునన్నారు. వృద్ధుల ఆనందం మరియు శ్రేయస్సు కోసం అందరు పౌరులు తమను తాము అంకితం చేసుకోవాలని, వారి మార్గదర్శకత్వాన్ని విలువైనదిగా పరిగణించాలని మరియు వారి విలువైన సహవాసాన్ని ఆస్వాదించాలని ఆమె కోరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మహిళలు, బాలలు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమశాఖ రాష్ట్ర కార్యదర్శి ఎ. సూర్యకుమారి ఈ సంధర్భంగా మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ రాష్ట్రపతి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో బారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ పోర్టల్ మరియు దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్స్ హెూమ్ ల వర్చువల్ ప్రారంభోత్సవం జరిగిందని తెలిపారు. అందులో బాగంగా అనకాపల్లి జిల్లా కసింకోట మండలం జి.భీమవరం గ్రామంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ ఫాస్టిక్స్ వారిచే నిర్వహించనున్న సీనియర్ సిటిజన్ హెూమ్ ను గౌరవ భారత రాష్ట్రపతి వర్చువల్ గా ప్రారంభించారన్నారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, అందరూ ఈ పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. పది సంవత్సరాల తరువాత ఈ సంవత్సరం రాష్ట్రానికి కొత్తగా 15 సీనియర్ సిటిజన్ గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ పథకాలు వినియోగించుకొనుటకు గాను అవసరమైన సీనియర్ సిటిజన్ కార్డులను గత నెలరోజులలో లక్ష కార్డులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్డులు అవసరమైన వారు వారి సంబంధిత గ్రామ/వార్డు సచివాలయంలో గాని, లేదా వయోవృద్ధుల సంక్షేమశాఖ కార్యాలయంలోగాని, ఆన్లైన్ పోర్టలులో గాని ధరఖాస్తు చేసుకొని పొందవచ్చునని ఆమె తెలిపారు.సంవత్సరానికి అయిదు లక్షల రూపాయలు వైద్య ఇన్సూరెన్స్ సదుపాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబంలో వయోవృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని, వారి యోగ క్షేమాలు, బాగోగులు చూసుకోవలసిన బాధ్యత వారి పిల్లలు, కుటుంబ సభ్యులపై ఉందన్నారు. వారికి అవసరమైన ఉపకరణాలు అందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సంచాలకులు ఎ. రవిప్రకాష్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు బి.ఆశయ్య, పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ ఫాస్టిక్స్ నిర్వాహకురాలు డి.రజని, సెక్రటరీ ఎమ్. సత్యవాణి, మహిళా,శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు కె. అనంతలక్ష్మి, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# సుందరయ్య కాలనీ లో ఘనంగా అన్నసమారాధన



**గాజువాక,మే02,ప్రభాతవార్త:**
జీవీఎంసీ 71వ వార్డు పరిధి సుందరయ్యకోలనీ మన్నాట్యాంక్ దగ్గర అభయ ఆజనేయస్వామి ఆలయ పదవ వర్సికోత్సవ సందర్భంగా శుక్రవారం ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలుకులు,మాజీ కౌన్సిలర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పప్పు రాజారావు మాట్లాడుతూ 71వ వార్డు దుర్గానగర్, సుందరయ్యకాలనీ, శ్రీరామ్ నగర్, శ్రీనగర్, మన్నా వాటర్ ట్యాంక్ ఏరియాలు ఒక్కపుడు స్లమ్ ప్రాంతాలుగా ఉండేవని,వాటి అభివృద్ధికి తాను ఎంతో కృషి చేసానని అన్నారు. ఆలయ పదవ వర్సికోత్సవము సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, స్థానిక నాయకులు నాయుడు, బాపిరాజు, నాగబాబు , రామ్మోహన్, సతీష్, కె. వీరస్వామి,వానపల్లి జగ్గారావు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ ఏఎస్ఐ రమణ మృతి



**ఆరిలోవ , మే 2 , ప్రభాతవార్త**
ఆరిలోవ పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కె.వి. రమణ శుక్రవారం ఉదయం మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ సీక్లీవ్ లో ఉన్నారు . మరలా విధుల్లోకి జాయిన్ అయి సింహాచలం చందనోత్సవంలో విధులు నిర్వహించినట్లు ఆరిలోవ పోలీసులు తెలిపారు. అప్పుఘర్లో నివాసముంటున్న ఆయన తన ఇంటి వద్ద బైక్ స్టాండ్ వేస్తూ కిందపడి తలకు తీవ్రమైన గాయం అవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## మత్స్యకారులకు అండగా ప్రభుత్వం : భీమిలి ఎమ్మెల్యే గంటా



**భీమిలి, మే 2: ప్రభాతవార్త**
జీవనోపాధి కోసం నిత్యం ప్రమాదాలతో పోరాటం చేసే మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వేట నిషేధ భృతి కింద నియోజకవర్గంలోని అయిదు గ్రామాలకు చెందిన మత్స్యకారులకు శుక్రవారం రూ.4.05 కోట్లు సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం, చిన్న నాగమయ్యపాలెం, కె.నగరంపాలెం, చిప్పాడ గ్రామాల్లో గతంలో 1700 మందికి రూ.1.70 కోట్ల భృతి అందించగా, ఇప్పుడు 2025 మంది మత్స్యకారులకు రూ.4.50 కోట్ల సాయాన్ని అందించామని వివరించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వేట నిషేధ భృతిని రూ. 10 వేల నుంచి రూ.20 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లి తిరిగి ఇళ్లకు చేరినంత వరకూ వారి కుటుంబాలు భయం అంచున జీవిస్తారన్నారు. చెప్పిన మాట ప్రకారం మత్స్యకార జీవన భృతిని రెట్టింపు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి గంటా పాలాభిషేకం చేయడం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గంటా నూకరాజు, గాడు వెంకటప్పడు, లొడగల అప్పారావు, శాఖారి శ్రీనివాస్, వై.అనీల్ ప్రసాద్, గొలగాని నరేంద్ర, పాసి నరసింగరావు, కాళ్ల నగేష్ కుమార్, మొల్లి లక్ష్మణరావు, ఎం.సోంబాబు, గరికిన ఎల్లాజీ, మత్స్య శాఖ జేడీ లక్ష్మణరావు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో సాఫ్ట్వేర్ ఉద్యోగిని మృతి

**విశాఖపట్నం మే 2: ప్రభాతవార్త**



విశాఖ నగరం కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో,మురళీనగర్ అయ్యప్ప నగర్ సాఫ్ట్వేర్ ఉద్యోగిని కరెంట్ షాక్ తో శుక్రవారం మృతి చెందారు. పద్మవతి (29) పాల ప్యాకెట్లు, రెండో అంతస్తు నుంచి కేబుల్ వైర్ ద్వారా పైఅంతస్తుకు తీస్తున్న క్రమంలో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు ఆమె భర్త అజయ్ 5వ పట్టణ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న 5వ పట్టణ పోలీసులు,సీఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కు కేజీహెచ్ కు తరలించారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతలు మరియు హామీదారులు : 1) మెస్సర్స్ ఆర్ & ఆర్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ : యర్రా రవి కుమార్, సర్వే నెం.45పి, 47పి మరియు 15పి, ప్లాట్ నెం.253/డి, ఎపిఐఐసి ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్, బొబ్బిలి. 2) శ్రీ యర్రా రవి కుమార్, తండ్రి : యర్రా చిన్న కోదండం, డి.నెం.55-6-5/17, శేషాద్రి ఎన్‌క్లేవ్, జె ఆర్ నగర్, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం-530022.
సార్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 31.05.2021 న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.31.05.2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,10,23,725/- (అక్షరాల ఒక కోటి పది లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. 09.08.2021 న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.15.08.2021 న ఈనాడు (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) స్థానిక దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తేది. 31.05.2021 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**హైపాథికేట్ చేయబడిన ప్లాంట్ & మెషినరీ వివరములు:**
విజయనగరం జిల్లా, బొబ్బిలి, ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్, సర్వే నెం.45పి, 47పి మరియు 15పి, ప్లాట్ నెం.253/డి నందు మెస్సర్స్ ఆర్ & ఆర్ ఇండస్ట్రీ, ఫ్యాక్టరీ భూమి మరియు భవనంలో ఉంచిన మెషినరీ.

| Sl. No. | Description of Machinery | Make |
|---|---|---|
| 1. | Wire drawing Machine set (6 Block) along with motors | Associate Engineer |
| 2. | Grinding Machine | - |
| 3. | Grinding Machine | - |
| 4. | Wire Drawing Machines (7 Block) along with Motors. | B R Engineering |
| 5. | Pointing Machine | Allied Machines |
| 6. | De-Scaler | Allied Machines |
| 7. | De-Polisher | Allied Machines |
| 8. | Electrical Control Panel | Allied Machines |
| 9. | Wood Furance Complete (Outer Part, Inner Part, Stand and Chimney) | - |
| 10. | 5 MT (4 Fall) capacity electrical wire Hoist with motors | Tristar Analytical Services |
| 11. | 400 kva, 3 phase, 50 hz Copper wound OLTC Transformer | SIRIS |
| 12. | But welding Machine | - |
| 13. | 630 AMPS Power Control Centre | SVD Power Systems |

తేది : 24.04.2025
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త





## ప్రధానికి స్వాగతం పలికిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

వివరాలు 6లో..

వయోజనులు గతానికి వారధులు ..

# భవిష్యత్తుకు మార్గదర్శకులు

**మనం వారి మార్గదర్శకత్వాన్ని విలువైనదిగా పరిగణించాలి**
**భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**





అనకాపల్లి, మే 2, ప్రభాత వార్త : తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శుక్రవారం రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం జరిగిన 'ఏజింగ్ విత్ డిగ్నిటీ' కార్యక్రమానికి భారత రాష్ట్రపతి హాజరయ్యారు. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ పోర్టల్ ప్రారంభం, సీనియర్ సిటిజన్స్ హెూమ్‌ల వర్చువల్ ప్రారంభోత్సవం, సహాయాలు మరియు సహాయక పరికరాలు పంపిణీ చేసారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కొరకు ప్రతిజ్ఞ చేసారు.

తరువాయి 6లో..





## మన్యం బంద్‌తో.. అల్లూరి ఏజెన్సీ

# దిగ్బంధం..

**వాహనాలు రాకపోకలు బంద్ - నిర్మానుష్యంగా ఏజెన్సీ రహదారులు: మూతపడిన షాపులు**




పాడేరు,మే2, ప్రభాతవార్త: జీఓ నంబర్ 3 ను కొనసాగించాలని..ఆదివాసీ గిరిజన యువత కోసం ప్రత్యేక డిఎస్సీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని,ఏజెన్సీలో నీటికి నూరు శాత ఉద్యోగాలు ఆదివాసీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి ప్రజా సంఘాలు,గిరిజన ప్రత్యేక డిఎస్సీ సాధన కమిటీ శుక్రవారం ఇచ్చిన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ పిలుపుతో అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ దిగ్బంధానికి గురి అయింది.మన్యం బంద్ కు కారణంగా బంద్ నిర్వాహకులు తెల్లవారు జామునే రోడ్లపైకి వచ్చి ఏ ఒక్క వాహనం తిరగకుండా పాడేరు పట్టణ వీధిల్లోకిని ముఖ

తరువాయి 6లో..





## అకస్మిక తనిఖీ చేపట్టిన వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్

తరువాయి 6లో..



అమరావతి పునః నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ, ఎమ్మెల్యే లు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్ బాబు, కేఎస్ఎన్ రాజు, మేయర్ పీలా శ్రీనివాస్ తదితరులు.

## శభాష్ నూర్జహాన్.!



( నక్కపల్లి ప్రభాతవార్త ) నడవలేని స్థితిలో ఉన్న పండు ముసలమ్మ పోలవరపు గురమ్మ కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె వద్దకు మండలంలోని చందనాడ వెల్ఫేర్ అసిస్టెంట్ నూర్జహాన్ వెళ్లి పింఛన్ శనివారం నేరుగా ఆమె వద్దకు వెళ్లి అందజేశారు. వచ్చే నెల బ్రతికి ఉంటానో లేదో తెలియదు ఆఖరి పెన్షన్ అందుకుంటున్నానేమో అంటూ అభ్యర్థన మేరకు ఆసుపత్రి లో పింఛన్ కొరకు ఆరాట పడిన పోలవరపు గుర్రమ్మ లను చూసిన వెల్ఫేర్ అసిస్టెంట్ నూర్జహాన్ కన్నీరు పెట్టుకున్నారు. నూరేళ్లు మీరు బ్రతికి ఉండాలని ఆమెకు ధైర్యం చెప్పారు. సాహసించిన నూర్జహాన్ ను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ,సర్పంచ్ భార్గవ్, కార్యదర్శి పివిపి రాజశేఖర్ లు అభినందించారు.





## అంతర్జాతీయ వాణిజ్యంపై
# గీతం బిజినెస్ స్కూల్‌లో చర్చ

విశాఖపట్నం , మే 2, ప్రభాత వార్త : అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ సహ అగ్ర రాజ్యాల మధ్య ప్రస్తుతం జరుగుతున్న పన్నుల యుద్ధం వాటి ప్రభావం పై ఎమ్‌బిఎ విద్యార్థులకు అవగాహన కలిగించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో శుక్రవారం వాణిజ్య నిపుణులతో చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ దేశాలకు

తరువాయి 6లో..

# భీమిలి దాకమర్రిలో మహిళ దారుణ హత్య..?

- పెట్రోల్ పోసి తగలబెట్టిన నిందితులు..!
- గుర్తు తెలియని మహిళ గా గుర్తింపు
- శుక్రవారం ఉదయం స్థానికుల ఫిర్యాదు తో కలకలం
- సంఘట స్థలాన్ని పరిశీలించిన సీపీ,ఏసీపీ
- నిందితుల కోసం 6ప్రత్యేక బృందాలు గాలింపు






## కొనసాగుతున్న త్రీ సభ్య కమిటీ విచారణ

- రెండో రోజు పలువురు అధికారులకు ప్రశ్నలు గుప్పించిన కమిటీ
- అధికారుల సమాధానాలపై కమిటీ అసంతృప్తి
- మరో 24 గంటల్లో నివేదిక ప్రభుత్వానికి అందజేత
- చందనోత్సవం మరణాల పై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్
- నేడో రేపో తప్పని వేటులు..!!

వివరాలు 6లో..

## స్నేహ మేక్స్ అనే సంస్థ ఘరానా మోసం..!!

డిపాజిట్ల పేరుతో
రూ.6.32 కోట్లు టోకరా
రిటైర్డ్ పోలీసు ఉద్యోగి కి
37 లక్షల పేరుతో శఠగోపం

తరువాయి 6లో..

# మన్యం బంద్‌తో అల్లూరి ఏజెన్సీ దిగ్బంధం

**- వాహనాలు రాకపోకలు బంద్ - నిర్మానుష్యంగా ఏజెన్సీ రహదారులు - మూతపడిన షాపులు**







**పాడేరు, మే 2, ప్రభాతవార్త**

జీఓ నంబర్ 3 ను కొనసాగించాలని..ఆదివాసీ గిరిజన యువత కోసం ప్రత్యేక డీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని,ఏజెన్సీలో నీటికి నూరు శాత ఉద్యోగాలు ఆదివాసీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి ప్రజా సంఘాలు, గిరిజన ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ శుక్రవారం ఇచ్చిన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ పిలుపుతో అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ దిగ్బంధానికి గురి అయింది.మన్యం బంద్ కు కారణంగా బంద్ నిర్వాహకులు తెల్లవారు జామునే రోడ్లపైకి వచ్చి ఏ ఒక్క వాహనం తిరగకుండా పాడేరు పట్టణ వీధుల్లోకిని ముఖ ద్వారాలను తోపుడు బండ్లను,కర్రలను అడ్డంగా పెట్టీ వాహనాలు రాకపోకలను స్తంభింప జేశారు. అలాగే పాడేరు ఆర్టీసీ బస్సులను సర్వీసులకు వెళ్లకుండా ఉండేలా ఆర్టీసీ కాంప్లెక్సు రోడ్డు వద్ద నిర్వాహకులు రోడ్డుకు అడ్డంగా బైఠాయించి ఆదివాసీలకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అలాగే మైదాన ప్రాంతాల నుంచి అలాగే



పాడేరు నుంచి వాహనాలు రాకపోకలు జరగకుండా వంతాడపల్లి చెక్ పోస్టు వద్ద ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు బంద్ నిర్వాహకులతో రోడ్డుపై బైఠాయించి వాహనాలు రాకుండా స్తంభింప జేశారు.అలాగే పాడేరు పట్టణంలో వాహనాలు తిరగ కుండా ఎక్కడి కక్కడే ఆందోళన కారులు రోడ్డుపై బైఠాయించి నిర్బంధించారు.మైదానం ప్రాంతం నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సును పాడేరు ఎమ్మెల్యే,ఆందోళన కారులు అడ్డగించి నిలుపుదల చేయడంతో పాడేరు సిఐ సిబ్బందితో వచ్చి బస్సును వెళ్లనీయండి అంటూ చెప్పడంతో సిఐతో ఎమ్మెల్యే, ఆందోళన కారులు వాగ్వివాదానికి దిగారు. దీంతో కొంత సేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది.బంద్ కారణంగా పాడేరు పట్టణంలో ఉన్న అన్ని షాపులు, దుకాణాలు, హోటళ్ళు,టీ దుకాణాలు,వైన్‌షాపులు వ్యాపారాలు మూసి వేసి మన్యం బంద్ కు సహకరించారు. దీంతో పాడేరు పట్టణ రహదారులు, ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మానుష్యంగా మారాయి. బంద్ నిర్వాహకులు రోడ్డుపైనే భోజనాలు చేశారు. బంద్ సందర్భంగా పాడేరు పట్టణంలో పలు ప్రాంతాల్లో పర్యటించి బంద్ ను పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, ఎంపి గుమ్మా తనూజ రాణి, జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, సాధన ప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు కుడుముల కాంతారావు, అప్పలనర్స, కూడా రాధా కృష్ణ, మాణిక్యం సమరెడ్డి,కూడా కృష్ణారావు తదితరులు రోడ్డుకు అడ్డంగా బైఠాయించి ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలంటూ నినాదాలు చేశారు. పాడేరులో మన్యం బంద్‌తో దిగ్బంధానికి గురైంది. బంద్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందో బస్తును ఏర్పాటు చేసారు. దీంతో మన్యం బంద్ విజయవంతం అయింది.

## నేటి బంద్‌కు ఆదివాసీ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు

**- రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక**
**- ఆదివాసీ గిరిజన సంఘంజాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనరస**

**పాడేరు, మే2,. ప్రభాతవార్త**

శుక్రవారం నిర్వహించిన బంద్ స్పూర్తితో సమస్యలు పరిష్కరించే వరకు వివిధ రూపాల్లో పోరాటం ఉధృతం చేస్తామని ఆదివాసీ గిరిజన సంఘంజాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనరస హెచ్చరించారు డిఎస్సీ సాధన కోసం మే 3న డిఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో లో నిర్వహించే మన్యం బంద్ కు ఆదివాసీ గిరిజన సంఘం సంపూర్ణమైన మద్దతు ఇస్తుందని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పల నరస ప్రకటించారు. మెగా డిఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంతా టీచర్స్ పోస్టు మినహాయించాలని, సి.ఎం చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు చేయాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరవధిక బంద్‌కు పిలుపు నిచ్చింది. అందులో భాగంగా నేడు మన్యం బంద్ విజయంతమైంది. రేపు నిర్వహించే మన్యం బంద్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయ, గిరిజన, కార్మిక, మహిళ సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు వివిధ రూపాల్లో పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అప్పుల బాధతో మనస్థాపానికి లోనై యువకుడు ఆత్మహత్య

**హుకుంపేట, మే 2, ప్రభాతవార్త**

అప్పుల బాధతో తీవ్ర మనస్థాపానికి లోనై గిరిజన యువకుడు ఆత్మహత్య చేసుక ఉన్నాడు. హుకుంపేట ఎస్సై సురేష్ అందించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల కేంద్రానికి కూతవేటు దూరములో ఉన్న కొంతిలి కోలిని గ్రామానికి చెందిన కొర్ర ప్రవీణ్(28) అనే



గిరిజన యువకుడు పశువు వ్యాపారం చేయడానికి సుమారు రెండు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. అయితే పశువుల వ్యాపారంలో నష్టం రావడంతో ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనస్థాపానికి లోనై ఇంటికి సక్రమంగా రాకుండా ఎక్కడెక్కడో తిరుగుతూ ఉండేవాడు. గత నెల 28వ తారీఖున బయటకు వెళ్లి 2వ తేదీ ఉదయం తన సోదరుడికి సవమై చెట్టుకు వేలాడుతు కనిపించాడు. తీవ్ర భయాందోళనకు లోనై తమ కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. ఈ విషయం తెలుసుకున్న హుకుంపేట ఎస్సై సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన జరిగిన వివరాలు కుటుంబ సభ్యుల వద్ద నుంచి వివారాలు సేకరించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పాడేరు ఏరియా ఆసుపత్రి కి తరలించారు.

# జిఓనెం3 ప్రత్యామ్నాయంగా మరో జిఓ ఇస్తాం

*- జిఓ3 ను నిర్వీర్యంచేసి చంపింది వైసిపి ప్రభుత్వం*
*- ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు తీయలేదు*
*- వైసిపి క్రీడల్లో యువ తబలికావద్దు*
*- కూటమిప్రభుత్వంలోనే గిరిజనులకు న్యాయం*
*- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి*

**పాడేరు, మే 2, ప్రభాతవార్త**

ఆదివాసీ గిరిజన యువత అధైర్య పడవద్దని ఎవరి మాటలు విని, నమ్మి మోసపోవద్దని వైసిపి రాజకీయ ఆటలో ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువత పావులుగా మారొద్దని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి,అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి పిలుపు నిచ్చారు.శుక్రవారం పాడేరు పాత్రికేయులకు పంపిన ప్రకటనలో మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ జీఓ నంబర్ 3 ను పూర్తిగా నిర్వీర్యం చేసి,ఆ జిఓను చంపేసింది వైసీపీ ప్రభుత్వమే నని మంత్రి ఘాటుగా విమర్శించారు. జిఓ నంబర్ 3కు ప్రత్యామ్నాయంగా జిఓను కూటమి ప్రభుత్వం తీసుకు రావడానికి కట్టుబడి ఉందనీ ఆ ప్రయత్నంలో ప్రభుత్వం ఉందన్నారు. జిఓ నంబర్ 3కు ప్రత్యామ్నాయంగా జిఓ తీసుకు వస్తూ సమానహక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వంలోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని అన్యాయం జరగదని మంత్రి సంధ్యారాణి హామీ ఇచ్చారు. గిరిజన నిరుద్యోగులకు అన్ని విధాల సహాయంగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సి ద్వారా 16,437 పోస్టులలో 2,024 పోస్టులు గిరిజనులకే దక్కనున్నాయని మంత్రి స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ క్యాన్సిల్ చేయమని గిరిజన యువత అడగటం డిమాండ్ చేయడం ఎంతవరకు భావ్యంగా ఉంది..ధర్మంగా..?? ఉన్నదటూ మంత్రి ప్రశ్నించారు.ఈ డిఎస్సీలో కొరత ఉందని ప్రభుత్వాన్ని అడగటంలో న్యాయం ఉన్నదని మంత్రి సంధ్యారాణి అన్నారు.గత ఐదేళ్లుగా నిరుద్యోగ యువత నిరీక్షించినా వైసీపీ ప్రభుత్వంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా తీయని వారి మాటలు ఆదివాసీ గిరిజన నిరుద్యోగులు నమ్మొద్దని మంత్రి సంధ్యారాణి విజ్ఞప్తి చేసారు.అల్లూరి జిల్లాలో జరుగుతున్న ధర్నాలు,ర్యాలీలు,బంద్ లు వైసిపి నాయకులు ముందు కొచ్చి నడిపిస్తున్నారని వైసిపి పైశాచిన ఆనందానికి వారి క్రీడల్లో గిరిజన యువత బలికావద్దని మంత్రి కోరారు.అల్లూరి జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి,ఒక ఎమ్మెల్సీ,జిల్లా చైర్పర్సన్,11 మండలాల్లో జెడ్పీటీసీలు, ఎంపిపిలు అధిక శాతం వైసిపి వారే ఉన్నారని కావునా కావునా వారంతా గిరిజన యువతను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారని వారి మాటలు నమ్మి గిరిజన యువత మోసపోవద్దని ఖచ్చితంగా జిఓ నంబర్ 3 కు ప్రత్యామ్నాయంగా వేరే జి ఓ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చి గిరిజన యువతకు న్యాయం చేస్తామని ఎవరు మాటలు నమ్మి మీ భవిష్యత్ నాశనం చేసుకోవద్దని జిల్లా ఇన్చార్జి గుమ్మడి సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు.



# అరకులోయలో రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం

**అరకు రూరల్, మే 2, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని, శత శాతం ఉద్యోగాలు ఆదివాసీలకే ఇవ్వాలని, జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ, ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర మన్యం బంద్ అరకులోయలో విజయవంత



మయ్యింది. దీనిలో భాగంగా ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ, ప్రజా సంఘాల నాయకులు వేకువ జాము నుండే రోడ్డుమీదికి వచ్చి బంద్ ను పర్యవేక్షించారు. బంద్ లో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభ రవిబాబులు ప్రత్యేకంగా పాల్గొని ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించి, శత శాతం ఉద్యోగాలు ఆదివాసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ గిరిజన ప్రత్యేక డీఎస్సీ కి ఆర్డినెన్స్ తీసుకురావాలని, జిఓ నెంబర్ 3 ను పునరుద్ధరణ చేయాలని, 100 శాతం గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని, ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులను మెగా డీఎస్సీ నుండి మినహాయించాలని, ఏజెన్సీ ప్రాంతంలోని టీచర్ పోస్టులు మొత్తం ఆదివాసీలకే దక్కాలన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా బంద్ కారణంగా స్థానిక పర్యాటక ప్రాంతాలు గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యానవన కేంద్రం, కాఫీ హౌస్ లు మూసివేయుగా, వ్యాపార, దుకాణాలు మూతబడ్డాయి. అలాగే వాహన రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కిండంగి రామారావు, వి ఉమామహేశ్వరరావు, మగ్గన్న, బుజ్జిబాబు, ఎం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాచిపెంట శాంతి కుమారి, చిన్న స్వామి, వైసిపి పార్టీ నాయకులు కామిడీ అశోక్, శెట్టి అప్పాలు, దురియ ఆనంద్, పాంగి చిన్నారావ్, కడలి శివ, ముఖి సాంబయ్య తదితరులున్నారు.

# బాల్యవివాహాల పట్ల ప్రతిఒక్కరికి అవగాహన తప్పనిసరి :సిడిపిఓ

**చింతపల్లి, మే 2, ప్రభాతవార్త**

బాల్య వివాహాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చింతపల్లి సిడిపిఓ జీ రమణి అన్నారు. శుక్రవారం మండలంలోని గొందిపాకలు సచివాలయంలో కిషోర్ వికాసం వేసవి సెలవుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో బాల్య వివాహాలు కట్టడికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల పట్ల ప్రతి ఒక్కరికి చైతన్యం కలిగించాలన్నారు. బాల్యవివాహాల వలన రక్తహీనత పౌష్టికాహార లోపం కలిగిన పిల్లలు పుట్టే అవకాశం ఉందన్నారు అలాగే తల్లికి వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. బాల్యవివాహాల పట్ల ప్రజా ప్రతినిధులు యువత అవగాహన కల్పించి చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు.



కిషోర్ బాలికలు బాల్య వివాహాల గురించి అవగాహన చేసుకోవాలని తోటి బాలికలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మోహన్ రావు, ఎం ఎస్ కె రత్నం, ఆశ ఏ సిడిపిఓ రామలక్ష్మి విజయ్ కుమారి అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యారు.

# ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది

*- గిరిజనులు సమన్వయంతో సహకరించి బంద్ విరమించాలని విజ్ఞప్తి*
*- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్*

**పాడేరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతాలలో ఉండే గిరిజనులకు న్యాయం చేయడానికి న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉండేలా ప్రత్యామ్నాయ అవకాశాలను పరిశీలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గిరిజనులందరూ సంయమనం పాటించి చేస్తున్న బందును విరమించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు ఆంధ్రప్రదేస్ ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలు స్థానికీకరించడానికి జనవరి 10, 2000 తేదిన జిఓ 3ను ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖా ద్వారా జారీ చేసిందని, ఈ జిఓ ద్వారా, షెడ్యూల్డు ప్రాంతాలలో ఉపాధ్యాయ నియామకంలో స్థానిక ఎస్టీ అభ్యర్థులకు 100 రిజర్వేషన్లు, 33 స్థానిక మహిళలకు ఉపరిజర్వేషన్లు కల్పించడం జరిగిందనీ కలెక్టర్ తెలిపారు. ఈ జిఓ.3 తర్వాత జరిగిన దాదాపు 11 జనరల్ మరియు స్పెషల్ డిఎస్సీ లలో నియామకాలు జరిగి 100 ఉద్యోగాలు స్థానిక ఎస్టీ అభ్యర్థులతోనే నింపడం జరిగిందన్నారు. తదుపరి 22, ఏప్రిల్, 2020 తేదిన దేశంలో అత్యున్నత న్యాయ స్థానం అయిన సుప్రీమ్ కోర్ట్ రాజ్యాంగ ధర్మాసనం ఎపి స్టేట్ వేసేస్ ఇతరుల కేసులో జిఓ 3 రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తూ తీర్పు వెలువరించినందున, సుప్రీమ్ కోర్ట్ తీర్పు తరువాత ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో నియామక విధానాలను పున:పరిశీలించి సవరించవలసి వచ్చిందన్నారు. సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పు తరువాత (2020 తరువాత) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మొదటగా మెగా డీఎస్సి 2025 ప్రకటన చేసి ఉపాధ్యాయ నియామకాలు చెప్పట్టడం జరుగుతుందనీ, ఈ మెగా డీ ఎస్సి లో జి ఓ 3 ను పరిగణనలోకి తీసుకోక పోవడం వలన జనరల్ రోస్టర్ ప్రకారం రిజర్వేషన్ల ప్రాప్తికి పోస్టులను ప్రకటించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వలన జీఓ 3 ను అమలు పరచడంలో న్యాయపరమైన చిక్కుల వలన ప్రభుత్వం జిఓ.3కు ప్రత్యామ్నాయంగా గిరిజనులకు న్యాయం చేయడానికి సాధ్యసాధ్యులు పరిశీలించుచున్నదనీ, ఏజెన్సీ ప్రాంతాలలో ఉండే గిరిజనులకు న్యాయం చేయడానికి న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉండేలా ప్రత్యామ్నాయ అవకాశాలను పరిశీలిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నందున, గిరిజనులు సంయమనం పాటిస్తూ సహకరించి బంద్ ను విరమించుకోవాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## మన్యం బంద్ విజయవంతం

**- జీవో నెంబర్ 3 పునరుద్ధరణ, ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ సాధన డిమాండ్.**

**చింతపల్లి, మే 2, ప్రభాతవార్త**



మెగా డీఎస్సీ తో ఆదివాసి గిరిజనులకు తీవ్ర నష్టం జరిగిందని, జీవో నెంబర్3 కు ప్రత్యేక ఆర్డినేషన్ జారీచేసి న తరువాతనే డీఎస్సీ ప్రకటన విడుదల చేయాలనే ప్రత్యేక డిమాండ్ తో ఏజెన్సీ వ్యాప్తంగా గిరిజనులు చేపట్టిన బంద్ శుక్రవారం చింతపల్లిలో విజయవంతమైంది. సిపిఐ, సిపిఎం, వైయస్సార్సీపి వామపక్షాలు బంద్ విజయవంతానికి కృషి చేశాయి. ప్రభుత్వ ప్రైవేట్ వాహనాలను కొంతమేరకు అడ్డగించి రాకపోకలను నిలుపుదల చేశారు. మండలంలోని చింతపల్లి, లోతుగడ్డ, లోతుగడ్డ జంక్షన్, వింటాడా పలు గ్రామాల్లో ఆదివాసి బందుకు మద్దతుగా వ్యాపారస్తులు దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. తమ డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ జీవో నెంబర్ 3 ప్రయోజనాలను ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ప్రాంతంలో ఉన్న ఉద్యోగాల ఖాళీలను నతశాతం గిరిజనులతో భర్తీ చేయాలని అన్నారు జీవో నెంబర్ 3 రద్దుతో మెగా డీఎస్సీలో ఏజెన్సీలో కేవలం 6 మాత్రమే ఉద్యోగాలు గిరిజనులకు దక్కుతున్నాయని మిగిలిన 94 శాతం ఉద్యోగాలు గిరిజనేతరులకు దక్కే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు జీవో నెంబర్ 3 ప్రయోజనాలను పునరుద్ధరిస్తామని ఆదివాసులకు తప్పకుండా న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు మాటిచ్చారని అది అమలు చేయకుండానే మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగ గిరిజనులకు జీవన నష్టం కలిగించారని అన్నారు. ఈ ప్రకటనతో ఆరు శాతం ఉద్యోగాలకు సుమారు 12 వేల మంది గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పడాల్సి వస్తుందన్నారు. తక్షణమే జీవో నెంబర్ 3 కి ప్రత్యామ్నాయంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బందు నేపథ్యంలో సీఐ ఎం వినోద్ బాబు నేతృత్వంలో ఎస్సైలు వెంకటేశ్వరరావు, వెంకటరమణలు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ఎక్కడ ఇటువంటి సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. బందుకు వైసిపి నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరబుఅనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, సిఐటి యు మండల నాయకులు పాంగి ధనుంజయ్, చిరంజీవి పడాల్, కాంగి వెంకాయమ్మ, దండకారుణ్య విమోచన సమితి సభ్యులు, ఉపాధ్యాయ నాయకులు కుడుముల వెంకటరమణ, పలువురు నాయకులు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## నేడు కొనసాగనున్న నిరవధిక మన్యం బంద్

**పాడేరు,మే2, ప్రభాతవార్త**

ప్రత్యేక డీ ఎస్సి సాధన కమిటీ ప్రజా సంఘాలు ఇచ్చిన మన్యం బంద్ పిలుపుతో శుక్రవారం నిర్వహించిన మన్యం బంద్ కు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో నిరవధిక మన్యం రెండవ రోజు శనివారం (3వ తేదీన కూడా) కినసాగించ నున్నామను ఆదివాసీ ప్రత్యేక డీ ఎస్సి సాధన కన్వీనర్ కూడా రాధా కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన మన్యం బంద్ కు ఏవిధంగా అన్ని వర్గాల ప్రజలు సహకరించారో రెండవ రోజు శనివారం బంద్ కు కూడా సహకరించాలని రాధా కృష్ణ విజ్ఞప్తి చేసారు.

## మన్యం బంద్ కారణంగా జరగని పాడేరు ఐటిడిఎ గ్రీవెన్స్

**పాడేరు, మే 2, ప్రభాతవార్త**



మన్యం నిరవధిక బంద్ కారణంగా శుక్రవారం జరగవలసిన పాడేరు ఐటిడిఎ గ్రీవెన్స్ బంద్ కారణంగా జరగలేదు. ఈ గ్రీవెన్స్‌కు పాడేరు పట్టణంలో అందుబాటులో ఉన్న ముగ్గురు నలుగురు అధికారులు మాత్రమే వచ్చి కొంతసేపు సమావేశ మందిరంలో కూర్చొని వెళ్ళిపోయారు.ఒక్క అర్జీదారుడు కూడా బంద్ కారణంగా రాకపోవడంతో సమావేశ మందిరంలో ఉన్న వేదికపై ఉన్న కుర్చీలు,అధికారుల కోసం వేసిన కుర్చీలు ఖాళీగా దర్శనం ఇచ్చాయి.అంతేకాకుండా పాడేరు ఐటిడిఎ కార్యాలయం ప్రాంగణం అంతా అధికారులు,సిబ్బంది లేకపోవడంతో నిర్మానుష్యంగా దర్శనం ఇచ్చింది. అధికారికంగా గ్రీవెన్స్ లేదని ప్రకటించక పోయినా అధికారులు రాక,అర్జీలను ఇవ్వడానికి ప్రజలు రాక గ్రీవెన్స్ వెల వెల పోయింది.

## మోదకొండమ్మ తల్లి ఆలయ గర్భగుడి తాత్కాలికంగా మూసివేత

**పాడేరు, మే 2, ప్రభాతవార్త**



రాష్ట్ర జాతరగా పేరుగాంచిన శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయం లో ఉన్న మూలవిరాట్ కు రంగులుదిద్దే కార్యక్రమం ఆదివారం నుండి జరుగుతున్నది. ఐదు రోజులు పాటు గర్భగుడి మూసివేయడం జరుగుతుందని ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు అన్నారు. ప్రస్తుత దర్శనాలు తాత్కాలికంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి భక్తుల సందర్శనార్థం ఉత్సవ విగ్రహాన్ని భక్తులకు అందుబాటులో ఉంచుతామని అన్నారు. అందుకుగాను భక్తులు సహకరించి జాతరన్న జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నారు.

## విజయవంతంగా మన్యం బంద్

**డుంబ్రిగుడ, రూరల్, మే 2, ప్రభాతవార్త**



గిరిజన ప్రాంతంలో ఉన్న జీవో నెంబర్ 3, పునరుద్ధరణ చేయాలని, గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు 100 శాతం గిరిజన అభ్యర్థుల చేత డీఎస్సీ భర్తీ చేయాలని కోరుతూ అఖిలపక్షం, ఆదివాసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో, శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేసి బంధు నిర్వహించారు. గిరిజనులు, ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కలిసి ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. శుక్రవారం అరకు వారపు సంత నిర్మాణస్యంగా మారింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోక సింహాచలం, అశోక్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సుమారు ఏడాది కావస్తున్న డీఎస్సీ పేరుతో గిరిజన అభ్యర్థులకు మభ్యపెడుతుందని జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పటివరకు స్పందించకపోవడం విచారకారమని జీవో నెంబర్ 3 ని పునరుద్ధరణ చేయకపోతే దసలు వరిగ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, వైసిపి పార్టీలకు చెందిన పోతురాజు, సురేష్ కుమార్, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు,కటారి కృష్ణారావు, సర్పంచులు గుమ్మ నాగేశ్వరరావు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## జి.ఓనెం 3 స్థానంలో ప్రత్యామ్నాయ జిఓ ప్రభుత్వం ఇస్తుంది

*- వైసీపీ ప్రలోబలకు ప్రజలు లోనుకాకండి*
*- టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి*

**పాడేరు,మే2, ప్రభాతవార్త**



అల్లూరిసీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు మాజీ మంత్రి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి మాట్లాడారు. తెలుగు ప్రజల కోసం ఆదివాసి బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ ఏర్పడిందని ఆదివాసి ప్రాంత అభివృద్ధి కోసం నిరుద్యోగ ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక ఐటిడిఏలు ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదాని ఏ పార్టీకి రాణి ఆలోచన ఏ నాయకుడికి రాని ఆలోచన స్వర్గీయ ఎన్టీఆర్ 1986 సంవత్సరంలో 275 జీవో తెచ్చి గిరిజన ప్రాంతంలో గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు ఇచ్చే విధంగా జీవో జారీ చేశారని, 2000లో నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాడు జీవో నెంబర్ 3 తీసుకువచ్చి గిరిజన ప్రాంతంలో గిరిజనులకే ఉద్యోగాలు ఇచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జీవో నెంబర్ 3 కోసం కనీసం రివ్యూ పిటిషన్ వేయలేని పరిస్థితి ఏర్పడిందని కనీసం జీవో నెంబర్ 3కోసం అసెంబ్లీలో కూడ ప్రస్తావన తీసుకోరాకుండా చేసిన నాటి ఆదివాసీ ఎమ్మెల్యేలు, ఎంపిలు కూటమి ప్రభుత్వంపై విమర్శించడం సరి కాదని అలాగే ఆదివాసీ ఎమ్మెల్యేలు గిరిజనుల ఓట్లతో గెలిచి కనీసం అసెంబ్లీకి వెళ్ళి మాట్లాడకుండా రోడ్ల మీద రాస్తారోకోలు బంద్ లో పాల్గొవడం దుర్మార్గమని దమ్ముంటే అసెంబ్లీ కి వెళ్లి జీవో నెంబర్ 3 కోసం మాట్లాడందని అన్నారు అలాగే కూటమి ప్రభుత్వం తప్పకుండ జిఓ నెంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ జీవో తీసుకు వస్తుందని, వైసిపి ప్రలోభాలకు గిరిజనులు లోను కావద్దని వైసిపి చేసిన మోసం వల్ల ఉపాధి ఉద్యోగ అవకాశాలతో పాటు వయోపరిమితి పెరిగిపోయి నిరుద్యోగులు తీవ్ర ఆందోళన గురవుతున్నారన్నారు. ఆదివాసి సంఘాలు చేసే న్యాయబద్ధమైన కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకునే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని టీడీపీ డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్, పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాథ్, పెదబయలు మండల మహిళా అధ్యక్షులు కిముడు మహేశ్వరీ, క్లస్టర్ ఇంచార్జి గడుతుల మురళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ

ఎలమంచిలి, మే 2, ప్రభాతవార్త



పట్టణంలోని యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇటీవల నియమితులైన ధూళి రంగనాయకులను యాదవ సంఘం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ధూళి రంగనాయ కులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు సముచిత స్థానం కల్పించిందని, పార్టీని నమ్మి పార్టీ కి కృషి చేసిన ఏ కార్యకర్తను తెలుగుదేశం అధినాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విస్మరించరని అన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా మీకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ధూళి వెవ్వఖ్య, కోన శంకర్రావు, అచ్చిబాబు, వియ్యపు సత్తిబాబు, గొల్ల గాని సన్నిబాబు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పించిన సీనియర్ సివిల్ జడ్జ్ విజయ

ఎలమంచిలి, మే 2, ప్రభాతవార్త



మండలంలోని లైన్ కొత్తూరులో గ్రామంలో గల హిప్కార్ట్ కార్యాలయ ఆవరణలో ప్రపంచ కార్మికుల దినోత్స వం మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ, ఎస్ వెంకటేశ్వ రరావు సహాయ కార్మిక అధికారి ఆధ్వర్యంలో కార్మికులకు న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ విజయ పాల్గొన్నారు. సంద ర్భంగా సీనియర్ సివిల్ జడ్జి విజయ కార్మికులకు న్యాయ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవా సంస్థ అధికారులు న్యాయవాదులు, కార్మికులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

అనకాపల్లి, మే 2, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం సూర్య కుమారి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు తీర్ధ ప్రసాదం అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ ఛైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ఈ కార్యక్రమంలో పండగ ప్రత్యేక అధికారిని కే శోభారాణి, సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపల్లి రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్,మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగులరాజారావు,మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మీ, ఎర్రవరపు లక్ష్మీ, దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బస్సులకు జెండా ఊపి ప్రారంభిస్తున్న బుద్ద

అనకాపల్లి, మే 2, ప్రభాతవార్త



పామర్రు నియోజకవర్గం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో నియోజవర్గం పరిశీలకులు మాజీ శాసన మండల సభ్యులు, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి,బుద్ధ నాగ జగదీశ్వరరావు అమరా వతి శంకుస్థాపనకు, విచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ బహిరంగసభకు పామర్రు నియో జకవర్గం నుండి బయలుదేరిన బస్సులకు జండా ఊపి నాగ జగదీష్ ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో పామర్రు మండల పార్టీ కుదరవల్లి ప్రవీణ్,చంద్ర, చాట్ల రమేష్, దాలిపర్తి ప్రసాద్ పొనుగంటి సందీప్ గణేష్ రామాంజనేయులు, జన్ను శోభన్ బాబు కూటమి నాయకులతో కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోడగలను పరామర్శించిన వైకాపా రాష్ట్ర నేత" వీసం"


నక్కపల్లి, ప్రభాతవార్త



మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడగల చంద్రబాబు కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ గురువారం పరామర్శించారు. ఇటీవల గుండెకు సంబంధించిన ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసినదే.! ఈ మేరకు డిఎల్ పురం లో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు పల్ల బాబురావు, అయినంపూడి రామకృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

## ఉపమాక ఆలయంలో ఘనంగా రామానుజుల వారి తిరునక్షత్రం

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో భగవద్ రామానుజల వారి 1008వ వార్షిక తిరున క్షత్రం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఆలయంలో ఉదయం నిత్యపూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భగవద్ రామానుజల వారి ఉపాలయంలో గల రామానుజల వారి మూల మూర్తులకు, ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు ముందుగా ప్రత్యేక తిరుమంజన కార్యక్రమములు, నూతన వస్త్ర అలంకరణలు నిర్వహించారు. అనంతరం స్థానిక శ్రీవైష్ణవ గోష్ఠి వారిచే ఉపదేశ రత్నమాల, ఇరామానుజ నూర్రం న్దాది, కోయిల్ తిరువాయ్ మొజి సేవా కాలములు నిర్వహించారు. అనంతరం రామానుజల వారి అష్టోత్తర శతనామార్చన, ధూపదీప నైవైద్యాలు, తీర్థ గోష్ఠి, భక్తులందరికీ ప్రసాద వినియోగం నిర్వహించారు.

## రామరక్ష రథయాత్రకు బ్రహ్మారథం పట్టిన భక్తులు

- పట్టణములోని కొత్తపేట రామాలయం దగ్గర హారతి కార్యక్రమంలో కిక్కిరిసిన భక్తులు

ఎలమంచిలి, మే 2, ప్రభాతవార్త



మండలంలో అయోధ్య రామరక్ష రథయాత్ర 20 వ రోజు సాయంత్రం 5 గంటలకు ఏటికొప్పాకలో ప్రారంభమై పద్మరాజుపేట, బయ్యవరం, పురుషోత్తపురం, లైన్ కొత్తూరు,ఎర్రవరం కొత్త ఎర్రవరం, పట్టణములోని కొత్తపేట రామాలయం వద్ద హారతి కార్యక్రమంలో భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రతి గ్రామంలోనూ కోలాట బృందాలు భజన బృందాలు కోలాహలంగా భక్తులు ప్రభయాత్రగా గ్రామాలకు అయోధ్య రాముని ఆహ్వానించారు. ఏటికొప్పాక పద్మరాజుపేట గ్రామాలలో హారతి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం సమరసత సేవ ఫౌండేషన్ విభాగ కన్వీనర్ గరిమెళ్ళ రాధాకృష్ణ రామ జన్మభూమి కోసం ప్రసంగం ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలోఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, కలిదిండి శివాజీ బహదూర్, దాట్ల వర్మ, బోరవెల్లి ప్రమోద్ కుమార్, ఎస్ ఎస్ ఎఫ్ కన్వీనర్ నరేంద్ర చౌదరి, ఉత్తరాంధ్ర జోన్ ధర్మ ప్రచారకు ఆడారి గంగాధర్, కౌన్సిలర్ కావ్య, పెంటయ్య, పడాల శ్రీను, సూరిబాబు,సర్పంచులు రాజాన వెంకటలక్ష్మి, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పండు, సిహెచ్ అప్పలనాయుడు, సత్యనారాయణ, పోతురాజు నాయుడు, రామస్వామి నాయుడు,పప్పు ఈశ్వరరావు, పోలమరశెట్టి వెంకట్, పాలసొసైటీల అధ్యక్షులు, పెద్దలు కోలాటం బృందాలు, స్వామి గరిడీలు, చెట్టు భజనలు, హరి భజనలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





అమరావతిలో జరిగే ప్రధాని మోదీ సభకు నక్కపల్లి నుంచి ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ లు తో పాటు ప్రత్యేకమైన బస్సులో బయలుదేరిన దృశ్యం
...నక్కపల్లి, ప్రభాతవార్త

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి, మే 2, ప్రభాతవార్త

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అభినందనలు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశం లో జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యాల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కెజిబివి విద్యా లయాలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో పదవతరగతిఫలితాలలో రెండవ స్థానం, ఇంటర్మీడియెట్ ఫలితాలలో మొదటిస్థానం సాధిం చడం అభినందనీయమని, వచ్చే సంవత్సరం కూడా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.



ఎస్.ఎస్.ఎ. అదనపు ప్రోజెక్టు కోఆర్డినేటరు ఆర్. జయప్రకాష్ జిల్లా ఫలితాలను వివరిస్తూ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు సంబంధించి పదవతరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం సాధించడం జరిగిందని, జిల్లాలో గల 20 పాఠశాలలకు గాను 8పాఠశాలలో నూరుశాతం ఉత్తీర్ణత, ఇంటర్మీడియెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించడం జరిగిం దని, 20 కళాశాలలకుగాను 5 పాఠశాలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 550 పైగా మార్కులు సాధించిన 40 మంది పదవతరగతి విద్యార్థినులను, 950 పైగా మార్కులు సాదించిన ఇంటర్మీడియెట్ విద్యార్థినులను వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఏలూరు జిల్లా అగిరిపల్లిలో గల హిల్ పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఒలింపిక్ ఆటల పోటీలలో ఉత్తమ ఫలితాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం

అనకాపల్లి, మే 2, ప్రభాతవార్త



స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆఫ్ అనకాపల్లి వారి ఆధ్వ ర్యంలో ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభించి నట్లు మార్షల్ ఆర్ట్స్ కోచ్ ఉమా వెంకట మహేశ్వ రరావు తెలిపారు. శరీర దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి ప్రతీ ఒక్కరికీ క్రీడలు ఎంతో దోహద పడతాయని మార్షల్ ఆర్ట్స్ కోచ్ ఉమా వెంకట మహేశ్వరరావు (బ్లాక్ బెల్ట్ డ్రాన్, ఇంటర్నేషనల్ రెఫరీజడ్జ్) తెలిపారు. మీడియా తో ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడాసాధికార సంస్థ పర్యవేక్షణ లో స్థానిక ఉడ్ పేట అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రాంగణంలో స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆఫ్ అనకా పల్లి వారి ఆధ్వర్యంలో మే 1 నుంచి జూన్ 1 వరకు ఉచితంగా కరాటే, కిక్ బాక్సింగ్‌ల శిక్షణా తరగతులు నిర్వహిస్తునట్లు ఆయన పేర్కొ న్నారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు బాలబాలికలు, యువకులకు ఈ శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవాలని ఆయన తెలియజేశారు. ఈ మేరకు 9704471628 నంబర్‌కు ఆసక్తి కలవారు సంప్రదించ వలసిందిగా ఆయన కోరారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి.!

నక్కపల్లి, ప్రభాతవార్త

బావివద్ద నీరు తోడుతుండగా ప్రమాదవ శాత్తు కాలు జారి బావిలో పడిన సంఘటనలో ఒక గృహిణి మృతి చెందింది.! ఎస్సై విభీషణరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్. రాయవరం గ్రామానికి చెందిన పిట్ల రేవతి (22)భర్త రామకృష్ణ విశాఖపట్నంలో పెయింటింగ్ కు సంబంధించి పనిచేస్తున్నాడు. రేవతి తాతఇంటి దగ్గరే కాపురం ఉంటుంది. శుక్రవారం రేవతి సమీపంలో ఉన్న తోటలో గేదెలు కాస్తున్న తాతకు భోజనం తీసుకెళ్లేం దుకు వెళ్ళింది. బావి వద్దకు వెళ్లి పశువులకు నీరు తెస్తానని చెప్పి వెళ్ళగా ఎప్పటికీ ఇంటికి రాకపోవడంతో సోదరుడు గింజల హరీష్ బావి వద్దకు వచ్చి చూసేసరికి బావిలో మృతదేహం కనిపించడంతో కన్నీరు మున్నీరై పోలీసులు ఆశ్రయించారు. గింజల హరీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులకు అన్యమత ప్రచారం చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయునిపై విచారణ

ఎలమంచిలి, మే 2, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో వివిధ తరగతుల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులను ఎలమంచిలి చర్చికి తీసుకువచ్చి బైబిల్ అన్యమాత ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయునిపై పట్టణ ఎస్సై సావిత్రి . ఎంతమంది పిల్లలు ఎలమంచిలి రెహబోతు చర్చకు వచ్చారు వారి దగ్గర నుండి పూర్తి వివరాలను సేకరించారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

నక్కపల్లి, ప్రభాతవార్త



ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నక్కపల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో, భవన నిర్మాణ కార్మికులు, పెయింటింగ్ కార్మికులు, అంగన్వాడీ వర్కర్స్ పెద్ద ఎత్తున మేడే ఉత్సవాల్లో పాల్గొన్నారు,ఆయా కేంద్రాల్లో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, సిఐటియు మండల కన్వీనర్ ఎం.రాజేష్, సిఐటియు జిల్లా నాయకులు ఎం.దుర్గారాణి మాట్లాడుతూ ఎందరో కార్మిక సంఘాల నాయకులు రక్త తర్పణం, త్యాగాలు ఫలితంగా వచ్చిన ఇరవై తొమ్మిద కార్మిక చట్టాలను రద్దుచేసి పారిశ్రామిక వేత్తల లాభాల కోసం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం ఈ దేశ కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుందని దీనిని యావత్ కార్మిక వర్గం వ్యతిరేకిస్తూ పోరాడాలని కోరారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో ఏర్పడిన ఎనిమిది గంటల పని దినాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి పారిశ్రామికవేత్తలు లాభాల కోసం 12 గంటల పని దినంగా మార్పు చేయడం కోసం చర్యలు చేపట్టిందని ఇప్పటికే బీజేపీ పాలిత అనేక రాష్ట్రాల్లో 12 గంటల పనికి దానం అమలు చేస్తున్నారని ఇది అత్యంత దుర్మార్గమైన చర్యని ఇది పాతకాలపు నాటి అనాగరిక, దోపిడీ విధానాలను తీసుకొచ్చి కార్పొరేట్లకు కార్మికుల హక్కులను తాకట్టు పెట్టడమే అవుతుందని దీనికి వ్యతిరేకంగా ఈ నెల 20వ తేదీన భారతదేశ కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమ్మె చేయబోతుందని ఆ సమ్మెలో నక్కపల్లి ప్రాంతంలో ఉన్న కార్మిక వర్గం పాల్గొని మన హక్కులను కాపాడుకోవాలని కోరారు. అనేక విభాగాలలో, రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రవాణా రంగంలో కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని అంగన్వాడీ, ఆశ, మిడ్డే మీలు, ఐకెపి లో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఆవిష్కరించారు. ముందుగా స్వర్గీయ పిట్ల అప్పారావుకు నివాళులర్పించిన అనంతరం కార్యక్రమాన్ని పిట్ల పోతురాజు, నూకరాజు, రిక్షా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మండల పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు మణికంఠ, ఉపాధ్యక్షులు గుడాల శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు, గిరి, పి.శ్రీను, నాగు, వెంకటేశ్వరరావు, బుజ్జి, కనకరాజు, లోవరాజు, అప్పారావు,దేవుళ్ళు, ప్రసాద్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో హెల్త్‌పబ్లిక్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఎలమంచిలి, మే 2, ప్రభాతవార్త



నియోజకవర్గ రాంబిల్లి గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో డిఎం, హెచ్ ఓ, సి ఎస్ ఆర్ సౌజన్యంతో 50 లక్షలు ఆర్థిక సహాయంతో హెల్త్ పబ్లిక్ యూనిట్ను ఎమ్మెల్యే సుందర విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలు అభివృద్ధి చెందుతూనే రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని గ్రామాల లోని అభివృద్ధికి ప్రాధాన్యతఇస్తున్నారని అన్నారు. ప్రజలకు అత్యంత అవసరమైన విద్య వైద్య ఆరో గ్యలపై ప్రత్యేక దృష్టి సారించారని, గ్రామాలలో ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన దిశగా చర్యలు చేపడతారని ఇందులో భాగంగా సుమారు 50లక్షల రూపాయలు వ్యయంతో పబ్లిక్ యూనిట్లు ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, దిన్ బాబు,తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు

## స్పెషల్ డీఎస్సీ సాధన ఏజెన్సీ బంద్ విజయవంతం

హుకుంపేట,మే 2, ప్రభాతవార్త



ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో మెగా డీ ఎస్సి లో గిరిజన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని,ఐటీడీఏ పరిధిలో స్పెషల్ డీఎస్సి ప్రకటించి,100 శాతం గిరిజ నుల కే టీచర్ పోస్టులు కేటాయించాలనీ డిమాండ్ చేస్తూ గిరిజన, ఉద్యోగ, ప్రజా సం ఘాల పిలుపు తో శుక్రవారం జరిగిన బంద్ విజయవంతమైంది. వేకువజాము నుండే ఆందోళన కారులు రోడ్ల పైకి వచ్చి వాహనాలను అడ్డగిం చారు. వ్యాపార సంస్థలు, ప్రభుత్వా కార్యాలయాలు స్వచ్ఛంధ మూసి వేసి ,బంద్ కు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ,సీపీఎం నాయకులు సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ 881 టీచర్ పోస్టులకు గానూ గిరిజనుల కు,కేవలం 30 ఉద్యోగాలు కేటాయించడం అన్యాయమన్నారు. గత వైసీపీ జగన్ ప్రభుత్వంలో జీవో నంబర్ 3 సుప్రీంకోర్టు రద్దు చేసిన, 7 గురు మంది ఎమ్మెల్యేలు,1 ఎంపీ,కార్పొరేషన్ చైర్మన్‌లు, ఎస్టీ కమిషన్ చైర్మన్ లు,సభ్యులు ఏనాడు జీవో నంబర్ 3 కోసం ఆలోసించలేదన్నారు.ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం కూడ అన్యాయానికి తల పెట్టిందన్నారు. సిఎం చంద్రబాబు అరకు ఎన్ని కలసభలో జీవో నంబర్ 3 అమలు చేసి,ఏజెన్సీలో నూటికి,నూరు శాతం గిరిజనులకే ఇస్తామని, ఇచ్చిన హామీ నీ నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో హుకుంపేట మాజీ వైస్ ఎంపీపీ బత్తిరి రవి ప్రసాద్,గండేరు సత్యం,గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణా రావు,గిరిజన మహిళ సంఘం జిల్లా కార్యదర్శి సొంటేన హైమా వతి,ఉద్యోగుల సంఘాల నాయకులు వాసు, పాంగి మత్స్యరాజు,తడిగిరి సర్పంచ్ పెనుమల రంజీత్ కుమార్,వైస్ సర్పంచ్, గిరిజన సంఘం నాయకులు కిల్లో రామారావు,పీసా మండల అధ్యక్ష కార్యదర్శులు చప్పలి శంకర్ రావు,జన్ని వెంకట రమణ,డీఎస్సి అభ్యర్థులు, ఉద్యోగులు,వందలాది గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## మొదలైన బల్క్ డ్రగ్స్ రోడ్ల పనులు

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట శివారు బోయ పాడు, బుచ్చిరాజుపేట, చందనాడ, ప్రాంతాల్లో ప్రతిష్టాత్మంగా నెలకొల్పే బల్క్ డ్రగ్స్ ఫార్మా కంపెనీకి సంబంధించి ముందస్తుగా రహదారి మార్గాల కోసం బీటీ రోడ్లను వేస్తున్నారు. మండ లంలోని డిఎల్ పురం వద్ద రోడ్ నెంబర్ 24 లో 500 మీటర్లు పొడుగునా ఈ రహదారి పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ బల్క్ డ్రగ్స్ పను లను వేగవంతంగా జరుగుతున్న పరిస్థితులను చూస్తున్న చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

### పెద్దబోది గల్లం గ్రామ పీర్లపంజా

# భూఆక్రమణపై వక్ బోర్డ్ విచారణ.!

- హాజరైన ముస్లిం పెద్దలు



నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలో పెద్ద బోధి గల్లం గ్రామానికి సంబంధించిన రెవెన్యూ సర్వేనెంబర్ 143/2 లో 3.06 ఎకరాల పీర్ల పంజా భూమి ఆక్రమణకు గురైందని ఆరోపణల మేరకు గ్రామస్తులు ముస్లిం పెద్దల సమక్షంలో వక్స్‌బోర్డు అధికారులు శుక్రవారం విచారణ చేప ట్టారు. ఈ ఆక్రమణకు గురైన భూమికి సంబంధించి ముస్లిం పెద్దలు న్యాయం చేయాలని వక్ బోర్డ్ అధికారులను ఆశ్రయించిన విషయం తెలిసినదే. స్పందించిన అధికారులు ఏ.కె నజీర్ సాహెబ్, వక్స్ బోర్డు ఇన్స్పెక్టర్ అహమద్ మొహిద్దీన్ గ్రామస్తులు, గ్రామ పెద్దలు సమక్షంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులం



దరూ ముక్తకంఠంతో ఈ పీర్ల భూమి భూమి గత వంద సంవత్స రాలుగా కౌలుకు మాత్రమే ఇచ్చామని కౌలుదారుడు అన్యాయంగా ఈ భూమిని తన పేరుట తప్పుడు రికార్డు సృష్టించి ఆక్రమించుకుని గ్రామానికి అన్యాయం చేయదలుచుకున్నారని వారి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి గ్రామానికి సంబం ధించిన ఈ పీర్లభూమి తమ గ్రామానికి దక్కేలా చర్యలు తీసుకోవా లని విచారణ అధికారులకు సర్పంచ్ మున్నిషా ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలు, గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన ఆక్రమణదారులు ఫిర్యాదుదారులు వినతుల మేరకు జిల్లా ఉన్న స్థాయి అధికారులకు ఈ నివేదికను దృష్టికి తీసుకువెళ్తామని ఇరు వర్గాల వారికి వివరించారు. ఈ విచారణకు



హాజరైన మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ వక్ బోర్డ్ అధికారులతో పూర్తిస్థాయిలో మాట్లాడారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది చాలా దారుణం అని తప్పుడు రికార్డులు సృష్టించాలని పూర్వీకులు గ్రామాలకు ఉపయోగపడే విధంగా దానం ఇచ్చేవారని అటువంటి వాటిని కూడా ఆక్రమించడం సరైన పద్ధతి కాదని అన్నారు ఈ ప్రాంతానికి తగిన న్యాయం చేయడానికి తన వంతుగా కృషి చేస్తానని చెబుతూ 1912లో చల్లా సత్యనారాయణ శాస్త్రి పీర్ల మాన్యానికి ఆ భూమిని కేటాయించారని, ప్రస్తుత పరిస్థి తుల్లో భూమిని అప్పట్లో 20 రూపాయలకి కొంతమందికి సిత్తు చేసుకోవడానికి అప్పజెప్పితే ప్రస్తుతం ఆ భూమికి ఆన్లైన్లో నకిలీ పత్రాలు సృష్టించి ఈ భూమి మాదే అని భూమి పైకి రావడం దారుణమన్నారు. 1998-1999 సంవత్సరాల్లో ఈ భూమిపై రెవెన్యూ వారికి పోలీసువారికి గ్రామస్తులు ఫిర్యాదు చేయగా అప్పుడు రెవెన్యూ వారు వక్‌బోర్డు వారు కలిసి ఆ భూమి గ్రామానికి సంబంధించిందని గ్రామస్తులకే అప్పగించారని వెంకటేష్ చెప్పారు. ఆ భూమినీ అప్పుడు ఎవరైతే సిత్తు కి తీసుకున్నారు వారి వారసులు వచ్చి ఆ భూమి మాకు చెందిందని రావడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.పెత్తందారుడు మారడంతో గ్రామానికి చెందిన భూమిని అక్రమించుకుందామని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమి విషయంపై హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసు కువెళ్లి న్యాయం చేస్తామని గ్రామస్తులకు ముస్లిం పెద్దలకు వెంకటేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మున్నీసాబేగం, అజీమ్,గ్రామ ముస్లిం పెద్దలు విచారణకు హాజరయ్యారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## కురుపాంలో ఆదివాసీలు రాస్తో రోకో



కురుపాం, మే 2, ప్రభాతవార్త

జీవో నెంబర్ 3 రద్దుతో ఆదివాసి యువతకు అన్యాయం జరిగిందని ఆదివాసీ నాయకులు శ్రీను అన్నారు. శుక్రవారం రాష్ట్ర మన్యం బంద్ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మద్దతుతో బంద్ చేపట్టరు. రావాడ కూడలి వద్ద రాస్తోరోకో నిర్వహించారు. ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు శ్రీను మాట్లాడుతూ జీవో నెంబర్ 3ని పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆదివాసి స్పెషల్ డీఎస్సి నోటిఫికేషన్ విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెస్ జారీచేసి వంద శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియమకాలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి యువతకు ఇచ్చిన హామీని అమలు చేయాలని లేదంటే ఆందోళన చేపట్టి పోరాటాలు చేస్తామనిహెచ్చరించారు.

## ప్రధాని కులగణ సర్వే నిర్ణయం స్వాగతిస్తున్నాం : రాపాక

సాలూరు, మే 2, ప్రభాతవార్త



జనగణనతో పాటే కులగణన చేపట్టేందుకు ప్రధాని మోడీ నిర్ణయాన్ని కేంద్ర సూపర్ క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు రాపాక మాధవరావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కులగణన సమానత్వం సాధించే దిశగా మొదటి అడుగని అలాగే దీనివలన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగన సర్వేను పారదర్శకంగా చేయాలని దీనికి ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ పూర్తి మద్దతు తెలుపుతుందని స్పష్టం చేశారు.అలాగే ఇలాంటి విప్లవాత్మకమైన నిర్ణయాన్ని తీసుకు న్నందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

## గంజాయి అక్రమ రవాణాకు అడ్డాగా మారిన బొడ్డవర ప్రాంతం..

### పోలీసు చెక్ పోస్ట్ ఉన్నా రహస్య మార్గాలు గుండా గంజాయి తరలింపు



శృంగవరపుకోట, మే 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకు ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయి అక్రమ రవాణాకు మండలంలోని బొడ్డవర ప్రాంతం అడ్డాగా మారినట్లు తెలుస్తుంది.అరుకు ఏజెన్సీ ప్రాంతానికి వెళ్ళే ముఖద్వారమైన బొడ్డవరలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు 2021లో పోలీసు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు.ఇక ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను చెక్ పోస్ట్ వద్ద పోలీసులు విశృతంగా తనిఖీలు నిర్వహిస్తూ చాలా సంధర్భాల్లో గంజాయి పట్టుకున్న సంఘటనలు ఉన్నాయి.ఇవి అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి ఎస్.కోట వైపు ప్రధాన రహదారుల గుండా వచ్చే వాహనాల తనిఖీల్లో పోలీసులు చెక్ పోస్టు వద్ద గంజాయి పట్టుకుంటున్న సంఘటనలు.ఇక అసలు విషయానికొస్తే చెక్ పోస్ట్ పరిధి చుట్టూ గంజాయిని తరలించేందుకు అనేక రహస్య మార్గాలు ఉన్నట్లు తెలుస్తోంది.చెక్ పోస్ట్ సమీపంలో గంటికొండ అటవీ ప్రాంతం ఉంది.అటవీ ప్రాంతంలో నక్కలవలస నుంచి అయితన్నపాలెం గ్రామానికి కలుపుకుని రహదారి ఉంది.ఈరహదారి గుండా మోటారు సైకిల్ పై స్మగ్లర్లు భారీగా గంజాయిని తరలిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా అమ్మపాలెం గ్రామ సమీపంలో జీడీ తోటలు గుండా స్మగ్లర్లు గంజాయి తరలిస్తున్నట్లు తెలుస్తుంది. ఈవిధంగా బొడ్డవర ప్రాంతం చుట్టూ ఉన్న పలు రహస్య మార్గాల ద్వారా కొంతవరకు గంజాయి తరలిపోతున్నట్లు సమాచారం.అయితే గంజాయి రవాణాను అరికట్టేందుకు ఒకపక్క పోలీసులు కృషి చేస్తున్నప్పటికీ మరోపక్క రహస్య మార్గాలు ద్వారా గంజాయి తరలిపోతుంది.ఇక రహస్య మార్గాలు ద్వారా తరలిపోతున్న గంజాయి రవాణాపై పోలీసులు మరింత నిఘా పెట్టవలసిన అవసరం ఉంది.

## ప్రజా రాజధాని పునః ప్రారంభ కార్యక్రమానికి హాజరైన తోయక

కురుపాం, మే 2, ప్రభాతవార్త



అమరావతి లో జరుగుతున్న ప్రజా రాజధాని పునః ప్రారంభ కార్యక్రమం నకు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి హాజరైరు. శుక్రవారం ప్రజా రాజధాని పునః ప్రారంభ కార్యక్రమం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరైన సభ కు ప్రభుత్వ విప్ ,కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరయ్యారు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి నియోజకవర్గంనుండి కార్యకర్తలను తరలించారు. నియోజకవర్గం నుండి వందలాది సంఖ్యలో అమరావతి వెళ్లారు.

## డిసీసీ వైస్ చైర్మన్‌గా బంగారు నాయుడు...



శృంగవరపుకోట, మే 2, ప్రభాతవార్త

విజయనగరం డిసీసీ వైస్ చైర్మన్‌గా గడి బంగారు నాయుడును నియమించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాలుతో జిల్లా డిసీసీ ప్రెసిడెంట్ ఎం.విద్యా సాగర్ బంగారు నాయుడును వైస్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈమేరకు డిసీసీ ప్రెసిడెంట్ విద్యాసాగర్ బంగారు నాయుడుకు నియామక పత్రాన్ని అందజేశారు. బంగారు నాయుడు గతంలో ఎస్.కోట మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా పనిచేశారు.బంగారు నాయుడు పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి పార్టీ నాయకత్వం ఆయనకు జిల్లా స్థాయిలో చోటు కల్పించింది. బంగారు నాయుడు స్వస్థలం ఎస్.కోట మండలం బొడ్డవర పంచాయతీ అంబదాసుపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి.ఇక బంగారు నాయుడు నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## గిరిజన ప్రాంతంలో జరుతున్న పనులపై విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేయాలి

### ఆదివాసీ గిరిజనాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్

కురుపాం, మే 2, ప్రభాతవార్త

మన్యం జిల్లాలో పలు ఇంజనీరింగ్ శాఖలో చేపడుతున్న పనులలో నాణ్యత లోపంతో అనేక అవకతవగలుగా పనులు జరుగుతున్నాయని కనుక వెంటనే విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేయాలని ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా గిరిజన ప్రాంతంలో ఐటిడిఎ, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ శాఖలు ఆధ్వర్యంలో జాతీయ ఉపాధి హామీ నిధులతో చేపడున్న నూతన రహదారులు, పాత రహదారులు మరమ్మత్తులు , పాఠశాలల ప్రహరిలు నిర్మాణాలు పూర్తిగా నాణ్యత లోపించడమే కాకుండా తుతూ మంత్రంగా జరుగుతున్నాయని అన్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకుండా గుత్తేదారులు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపతున్నారు అన్నారు.అయితే క్వాలిటీ కంట్రోల్ అధికారులు సైతం తప్పుడు నివేదికలు ఉన్నత అధికారులకు సమర్పిస్తున్నారు కనుక వీటిపై విజిలెన్స్ అధికారులు సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులు పై చర్యలు తీసుకోవాలని కోరారు.


## కొత్త పింఛన్లు కోసం పండుటాకుల నిరీక్షణ

గరివిడి మే,2 ప్రభాత వార్త

ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తారని అరవై ఏళ్లు నిండిన వృద్ధులు, భర్త కోల్పోయిన వితంతువులు నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వం గత 11 నెలలు గా కొత్త పింఛన్లు మంజూరు చేయక పోవడంతో పండుటా కుల్లో తీవ్ర అసహనం చోటు చేసుకుంటుంది.కొత్త పింఛను మంజూరు విషయంలో వృద్ధులు, వితంతువులు సచివాలయం,మండల పరిషత్ కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేసే పరిస్థితి సాక్షాత్కరిస్తోంది. ప్రతీ ఒక్కరిని కలుస్తూ వారు కొత్త పింఛన్లు ఎప్పుడు మంజూరు అవుతాయి అంటూ అడుగు తూ ప్రాధేయ పడటం ,కన్నీరు పెట్టుకోవడం అనునిత్యం కనిపిస్తోంది. కొత్తగా భర్తకు పింఛను అందుతూ ఆయన మృతి చెందిన నేపథ్యంలో బార్య కు పింఛను అందించేందుకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించడం,కొత్తవి అందివ్వడం జరిగింది తప్ప, కొత్తగా అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఇతరులకు పింఛన్లు మంజూరు చేయక పోవడంతో వారిలో తీవ్ర నిరాశ చోటుచేసుకుంది.

## మలేరియా నియంత్రణకు ఐఆర్ఎస్

పార్వతీపురం,మే2, ప్రభాతవార్త



జిల్లాలో మలేరియా నియంత్రణ లక్ష్యంగా కృషి చేయాలని, ఐఆర్ఎస్ పక్కాగా నిర్వహించాలాని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు అన్నారు. ఈ మేరకు జిల్లేడువలస గ్రామంలో ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీ లించారు. ఐఆర్ఎస్ ఆవశ్యకతపై అక్కడ ప్రజలకు వివరించారు. ఐఆర్ఎస్‌కు వినియోగమవు తున్న ఏసిఎం5% మోతాదుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 915 గ్రామాల్లో ఐఆర్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదని అన్నారు. ప్రజ లందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీటితో పాటుగా సిబ్బంది డ్రైడే, ఫేవర్ సర్వే కార్యక్రమాలు పక్కాగా చేపడుతూ జిల్లాలో మలేరియా నియంత్రణకు కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన గోచెక్క, డోకిసిల గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి నమోదు, ఫార్మసీ రికార్డులు పరిశీలించారు. ఓఆర్ఎస్, మందుల నిల్వల లభ్యతపై అడిగి తెలుసుకొన్నారు. జిల్లా మలేరియా అధికారి వై.మణి, పిహెచ్సీ వైద్యాధికారు లు డా ఐశ్వర్య, డా కె.కౌశిక్, సబ్ యూనిట్ అధికారి ధనుంజయ, ఎంటిఎస్ రామకృష్ణ, సూపర్వైజర్లు కృష్ణంరాజు, జయ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ అవగాహన ర్యాలీ



నెల్లిమర్ల, మే 2, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ గంటా సతీష్ ఆధ్వర్యంలో నెల్లిమర్లలోని రామతీర్థం జంక్షన్లో సాయంత్రం సవిదాన్ బచావో అభియాన్ లో భాగంగా ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వినయ్ కుమార్ రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగ ఆవశ్యకతను తెలుసుకోవాలని ఆయన సూచించారు. పలు నినాదాలు చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రజలు ముందుకు రావాలని, రాజ్యాంగ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ గంటా సతీష్ జిల్లా ఓబిసి చైర్మన్ తారకేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఐశ్వర్య, జిల్లాలోని నియోజక వర్గాల ఇన్చార్లు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు

మక్కువ మే 2 ప్రభాతవార్త



మండలంలోని వెంకట బైరిపురం పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు విపత్తు నిర్వహణ బృందం గ్రామంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రకృతి వైపరీత్యాల్లో ఏ రకమైనటువంటి జాగ్రత్తలు పాటించాలి, ముందస్తు చర్యలు ఎలా తీసుకోవాలి అలాగే వరద ఉధృతి అయ్యేటప్పుడు ఏ రకమైనటువంటి చర్యలు చేపట్టాలి అనే వాటిపై అవగాహన కల్పించారు. మక్కువ మండలానికి శివారులో ఉన్న కొత్తవలస చెక్ డ్యామ్ వద్ద నీటిలోని ప్రాక్టికల్ నిర్వహించారు. అనంతరం వెంకట బైరిపురం హైస్కూల్లో ఫైర్ బ్రిగేడియర్ పెట్టి ఆపరేషన్ ఎలా చేయాలి, భూకంపాలు వచ్చేటప్పుడు ఏ రకంగా ప్రజలు రక్షించాలని గ్యాస్ సిలిండర్ సిలిండర్ మంటలకి చెలరేగేటప్పుడు మంటలను ఏ విధంగా అదుపు చేయాలి అనే కార్యక్రమాలు ప్రజలు ఎంతమంది కూడా ఆకట్టుకునేవిధంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇబ్రహీం, ఈ ఓ పి ఆర్ డి దేవకుమార్, పిఓ పి జగన్మోహన్ వైద్యాధికారి హరికృష్ణ, సిడిపిఓ అనంతలక్ష్మి, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం



బలిజిపేట, మే 2 ప్రభాతవార్త

బలిజిపేట మండలం కేంద్రంలో సమైక్య కేంద్రం యందు బాలీజీపేట ప్రోజేటీ సిడిపివో ఆధ్వర్యంలో తేది 02/05/2025 నుండి 10/6/2025 వరకు కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం అన్ని గ్రామాల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని ఈరోజు కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంలో ఈరోజు కార్యక్రమం కిశోర బాలికలు అంటే ఏంటి ఈరోజు నుంచి జూన్ 10వ తేదీ వరకు ఏ ఏ కార్యక్రమాలు నిర్వహించు కుంటాం అనే దాని గురించి కూడా వివరించారు కిశోర బాలికలు అభివృద్ధి మరియు సంరక్షణ గురించి బలిజిపేట సచివాలయంలో సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి సీడీపీఓ ఎస్.సులేఖ పద్మ సూపర్‌వైజర్ ఎఎన్ఎం వెల్ఫేర్ అసిస్టెంట్ విఆర్వీ అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

దత్తిరాజేరు, మే 2 ప్రభాతవార్త



మండలంలోని చౌదంతి వలస కోరపు కొత్తవలస మరడాం సచివాలయాల్లో సమాచార హక్కు చట్టంపై అధికారులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఎంపీడీవో వై.వి రాజేంద్రప్రసాద్ అన్నారు .సమాచార హక్కు చట్టం 2005 కమిషనర్ ఆదేశాలు మేరకు పరిపాలన అధికారి తో శుక్రవారం అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసిన అధికారులపై ప్రజలు సమాచారం, సమస్యలు తెలుసుకునేందుకే సమాచార హక్కు చట్ట%శీ% ద్వారా తెలుసుకో వచ్చు అన్నారు. ప్రజలు ఏసమస్య పైన సమాచార హక్కు చట్టం వేస్తే దానికి అధికారులు సమాచారం అందజేయాలి అన్నారు. సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు కార్యదర్శులు శివరామకృష్ణ శ్రీను ప్రజలు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థలు బలోపేతం కావాలి

### రైతులకు రెట్టింపు ఆదాయం రావాలి ..బ్రెడ్స్ ఎన్జీవో రామకృష్ణంరాజు



నెల్లిమర్ల, మే 2, ప్రభాతవార్త

రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్.పి.ఒలు) బలోపేతం కావాలని బ్రెడ్స్ ఎన్జీవో సిఇఒ రామకృష్ణం రాజు పిలుపునిచ్చారు. గురువారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో పది మండలాల ఎఫ్.పి.ఒలు, అకౌంటెంట్లకు క్లస్టర్ బేస్డ్ బిజినెస్ ఆర్గనైజేషన్ (సిబిబిఒ) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తాము పండించే పంటలను తామె మార్కెటింగ్ చేసుకొని రెట్టింపు ఆదాయం పొందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి జనరల్ మేనేజర్ కెవివిఆర్ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి రుణ సదుపాయం కావాలన్నా అందించడానికి తమ బ్యాంకు సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎఫ్.పి.ఒలకు ఎదురైన ఇబ్బందులకు పరిష్కార మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ కోదండపాణి, డిసిసిబి చీఫ్ మేనేజర్ యు.స్వాతి, మండల వ్యవసాయాధికారి పి.వి.మల్లిఖార్జున్, చార్టెర్డ్ అకౌంటెంట్ ఎస్.సూర్య, ట్రైనర్ ప్రభాకర్, కో–ఆర్డినేటర్ జి.ఆదిత్య పాల్గొన్నారు.

## కిషోర్ బాలికల వికాసమే ప్రభుత్వ ధ్యేయం : రత్నకుమారి

రామభద్రపురం, మే 2, ప్రభాతవార్త



పాత రేగ సచివాలయం నందు కిశోరి వికాసం కార్యక్రమం జరిపించడమైనది ఈ కార్యక్రమమునకు కిషోర్ బాలికలు అందరూ హాజరైతిరి, బాలికల పరిచయాలు మరియు కార్యక్రమం గురించి వివరించడం అయినది, సూపర్వైజర్ రత్నకుమారి అంగన్వాడి కార్యకర్తలు

## కొండ వెలగాడ పీహెచ్సీని తనిఖీ చేసిన డీఎంహెచ్వో జీవన రాణి

నెల్లిమర్ల, మే 2, ప్రభాతవార్త



మండలంలోని కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జీవనరాణి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వైద్యాధికారుల తో మాట్లాడారు రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు ను గురించి ఆరా తీశారు. ఫార్మాసిస్ట్ ఐ ఎల్ ఆర్, టెంపరేచర్ రిజిస్టర్ ను తనిఖీ చేసి వాక్సిన్ నిర్వహణ గురుంచి తగు ఆదేశములు ఇచ్చారు. సంభందిత స్టాఫ్ నర్స్ తో మాట్లాడి ఈ హెచ్ ఆర్ ప్రోగ్రాం నమోదు సంఖ్య ను పెంచాలని సూచించారు.మందులు నిల్వ గదిని పరిశీలించి యు విన్ పోర్టల్ ను, ఈ హెచ్ ఆర్, టెంపరేచర్ రిజిస్టర్,ఈ –ఔషధి యాప్ లపై దృష్టి పెట్టవలసిందిగా ఫార్మాసిస్ట్ ను ఆదేశించారు. కొండ వెలగాడ గ్రామంలో జరుగుతున్న ఫ్రై డే, డ్రై డే కార్యక్రమం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో , స్థానిక వైద్యాధికారులు డా.ధనంజయ్ , డాక్టర్ పీవీ .శిరీష సిబ్బంది పాల్గొన్నారు.

## రామభద్రపురం మండలంలో ఎంఎస్ఎన్ఈ పార్క్ మంజూరి



బొబ్బిలి, మే2 ప్రభాతవార్త

బొబ్బిలి నియోజకవర్గం రాంబద్రపురం మండలం కొట్టెక్కి గ్రామంలో 100 ఎకరాలు ఎంఎస్ఎన్ ఈ పార్క్ మంజూర అయిందని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు వెల్లడించారు. మన జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఈ విషయంపై నాయుడు కృషి ఉందని అన్నారు. విజయనగరం జిల్లాకు సంబంధించి నియోజకవర్గంలో సుమారు 20075 ఎకరాల్లో ఎంఎస్సీ పార్క్ నిర్మించినట్లు తెలియజేశారు బొబ్బిలి నియోజకవర్గం కొట్టక్కి గ్రామం వద్ద ఈ పార్కును నిర్మిస్తామని ఆయన తెలియజేశారు

## జిల్లా ప్రజలకు సహకార బ్యాంకు సేవలు విస్తృతం: డిసిసిబి చైర్మన్ నాగార్జున



చీపురుపల్లి, మే 2, ప్రభాతవార్త

జిల్లా సహకార బ్యాంకు సేవలను ప్రజలకు మరింత చేరువగా చేస్తానని విజయనగరం డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు. శుక్రవారం డీసీసీబీ చైర్మన్‌గా నియమితులైన నాగార్జునకు జిల్లా నలుమూలల నుంచి నాయకులు అభినందనలు తెలియజేస్తూ నాగార్జునను పూలమాలలతో సత్కరించారు. పలువురు ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్చాలతో సత్కరించారు. జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మిషనరీ శ్రీనివాసరావు తదితర నాయకులు నాగార్జునను సాలువులతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా తూర్పు సంఘం నాయకులు అంబల్ల అప్పలనాయుడు,ఆర్లే కృష్ణారావు గిరడా అప్పలనాయుడు,మజ్జి అప్పారావు, పిన్నింటి సూర్యనారాయణ,ముడిలి నాగభూషణం,సైలాడ శ్రీ హరిబాబు,కరణం శ్రీనివాసరావు ,కంది వెంకటరమణ, ఆల్తి రమణమూర్తి చీపురుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు గంగుపల్లి సత్యనారాయణ, రౌతు రాము, రవీంద్ర నాయుడు, విశ్వేశ్వరరావు, బ్రహ్మణ సంఘ నాయకులు బోగాపురపు వాయునందన శర్మ,రామూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు..

## పూడి కేరంగి బిటి రహదారి నిర్మాణంతో గిరిజనులు ఆనందం



పాచిపెంట మే 2, ప్రభాతవార్త

మండలంలో ఏజెన్సీ గిరిజన పంచాయతీ అయిన పూడి నుండి క్యారంగి సుమారు 8 కి.మీ టి రోడ్డు నిర్మాణం ఎట్టకేలకు పూర్తి కావడంతో ఆ ప్రాంత ప్రజలు ఎప్పుడా ఇప్పుడా ఎదురుచూస్తున్న ఐదు సంవత్సరాలకు ఈ రోడ్డు పూర్తి కావడంతో గిరిజనులు రాకపోకలకు సౌలభ్యం కలిగిందని పలువురు గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణం కొరకు గత ప్రభుత్వం అధికారంలో రహదారి నిర్మాణం కు సుమారుగా 5. 75 .కోట్లు రూపాయలు నిధులు మంజూరయ్యాయి.

## నాటు సారా అమ్ముతున్న ఇద్దరు అరెస్ట్ : సిఐ శ్రీనివాస్

కురుపాం, మే 2, ప్రభాతవార్త



అక్రముగా అమ్ముతున్న నాటు సారా ను పట్టుకొని ఇద్దరిని అరెస్ట్ చేసినట్లే ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు తెలిపారు శుక్రవారం కురు పాం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిదిలో చిన మేరంగి గ్రామంలో అక్రమంగా నాటు సారా అమ్మకాలను నిరో దించే కార్యక్రమంలో భాగంగా దాడులు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 22 లీటర్ నాటు సారా సీజ్ చేసి కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో ఎవరైనా గాని అక్రమంగా నాటుసారా తయారీ రవాణా, అమ్మకాలు చేసినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాటిని నిర్వహిస్తున్నట్ల ఎవ్వరికీ తెలిసిన ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్ ఎస్. ఆర్ చంద్ర కాంత్ సిబ్బంది పాల్గున్నారు.



## మే 7న వాసవీమాత జయంతి

విజయనగరం మే 2, ప్రభాతవార్త

వైశాఖమాస శుక్ల పక్ష దశమి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా రెండు రోజులు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని దేవస్థానం అధ్యక్షుడు నారాయణం శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం దేవస్థానం కార్యాలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. దేవాలయం అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ ఏసీ చేయించడం, ఫ్లోరింగ్, అధునాతనమైన విద్యుత్ దీపాల ఏర్పాటు, అదే విధంగా దేశంలో మొట్ట మొదటిసారిగా వాసవి మాత జీవిత చరిత్రకు సంబంధించిన 25 ఘట్టములు హైదరాబాద్ కు చెందిన శిల్పులచే ఎంతో ఆకర్షణీయంగా రూపొందించామన్నారు. ఈ ఘట్టములను రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్ ముఖ్య అతిథిగా ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో విశిష్ట అతిథిగా రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గౌరవ అతిథిగా స్థానిక శాసన సభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతిరాజు హాజరువుతారని తెలిపారు. దేవాలయం గౌరవ అధ్యక్షులు కోలగట్ల వీరభద్రస్వామి పర్యవేక్షణ లో కార్యక్రమాలు జరుగుతాయని శ్రీనివాస్ వివరించారు. పాలకమండలి సభ్యుడు మురుగన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెత్సా సత్యన్నారాయణ మూర్తి, ఎస్.బి.టి.మార్కెట్ అధ్యక్షుడు బుడ్డెపు వెంకటరావు,చెన్నా బుచ్చి జనార్ధనారావు, సీతారామయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3 రద్దుతో ఆదివాసి యువతకు అన్యాయం

సాలూరు మే 2, ప్రభాతవార్త



సాలూరు మండలం మామిడిపల్లిలో శుక్రవారం రాష్ట్ర మన్యం బంద్ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మద్దతు తెలియజేసి బంద్ చేపట్టింది.ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు వంతల సుందర్రావు మాట్లాడుతూ జీవో నెంబర్ 3 ని పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆదివాసి స్పెషల్ డీఎస్సి నోటిఫికేషన్ విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెస్ జారీచేసి వంద శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియమకాలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి యువతకు ఇచ్చిన హామీని అమలు చేయాలని లేదంటే ఆందోళన చేపట్టి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.చినబాబు తాడంగి గాసి సన్యాసిరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా ముందు జాగ్రత్తగా నోటీసులు

పాచిపెంట మే 2, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట దనాన వీధిలో గ్రామ కంఠం భూములో భూ ఆక్రమణ చేసి అక్రమ కట్టడాల వివాదం విషయమై స్థానిక మండల దన్నానవీధి మహిళలు తహసీల్దారుకు గురువారం ఫిర్యాదు చేశారు. అలాగే శుక్రవారం అదే సమస్యపై తహసీల్దారు వద్ద మహిళలతో పాటు పలువురు యువకులు ప్రస్తావించారు. తహసీల్దార్ డి .రవి,స్పందించి ఆ స్థలము గ్రామకంఠం కావడంతో అదే విధంగా కోర్టులో అక్రమ దారులు ఇంజక్షన్ దాఖలు కావడం వలన చట్ట ప్రకారము ఆ స్థలం వద్ద ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు గా పంచాయతీ కార్యదర్శి వీఆర్వో ల తో అక్రమ కట్టడాలకు పాల్పడిన వ్యక్తికి నోటీసులు అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు విఆర్ఓ భూ ఆక్రమణ దారుల వద్దకు వెళ్లి నోటీసు అందజేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతలు మరియు హామీదారులు : 1) మెస్సర్స్ ఆర్ & ఆర్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ : యర్రా రవి కుమార్, సర్వే నెం.45పి, 47పి మరియు 15పి, ప్లాట్ నెం.253/డి, ఎపిఐఐసి ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్, బొబ్బిలి. 2) శ్రీ యర్రా రవి కుమార్, తండ్రి : యర్రా చిన్న కోదండం, డి.నెం.55-6-5/17, శేషాద్రి ఎన్క్లేవ్, జె ఆర్ నగర్, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం-530022.

సార్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 31.05.2021 న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.31.05.2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,10,23,725/- (అక్షరాల ఒక కోటి పది లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. 09.08.2021 న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.15.08.2021 న ఈనాడు (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) స్థానిక దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది. 31.05.2021 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

హైపాథికేట్ చేయబడిన ప్లాంట్ & మెషినరీ వివరములు:
విజయనగరం జిల్లా, బొబ్బిలి, ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్, సర్వే నెం.45పి, 47పి మరియు 15పి, ప్లాట్ నెం.253/డి నందు మెస్సర్స్ ఆర్ & ఆర్ ఇండస్ట్రీ, ఫ్యాక్టరీ భూమి మరియు భవనంలో ఉంచిన మెషినరీ.

| Sl. No. | Description of Machinery | Make |
|---|---|---|
| 1. | Wire drawing Machine set (6 Block) along with motors | Associate Engineer |
| 2. | Grnding Machine | - |
| 3. | Grinding Machine | - |
| 4. | Wire Drawing Machines (7 Block) along with Motors. | B R Engineering |
| 5. | Pointing Machine | Allied Machines |
| 6. | De-Scaler | Allied Machines |
| 7. | De-Polisher | Allied Machines |
| 8. | Electrical Control Panel | Allied Machines |
| 9. | Wood Furance Complete (Outer Part, Inner Part, Stand and Chimney) | - |
| 10. | 5 MT (4 Fall) capacity electrical wire Hoist with motors | Tristar Analytical Services |
| 11. | 400 kva, 3 phase, 50 hz Copper wound OLTC Transformer | SIRIS |
| 12. | But welding Machine | - |
| 13. | 630 AMPS Power Control Centre | SVD Power Systems |

తేది : 24.04.2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తులాహ్వానం

రాజాం, మే 2 ప్రభాతవార్త:
రాజాం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో ఈ విద్యా సంవత్సరంనకు గాను వివిధ ట్రేడ్‌ల్లో ప్రవేశాలు కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ప్రిన్సిపాల్ బందారు భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశాల కొరకు అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 24 లోపు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అనంతరం 26న స్థానిక ఐటిఐలో అన్ని అసలు ధృవపత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే ఈ విద్యా సంవత్సరంనకు గాను కోపా, మెకానిక్ డీజిల్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, ట్రేడ్‌లో మాత్రమే ప్రవేశాలు చేపడతామని తెలియజేశారు.

## వీరఘట్టంలో ఈదురు గాలుల బీభత్సం

### -కుండపోత వర్షం -భారీ వృక్షాలు నేలమట్టం -నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు -తక్షణమే స్పందించిన పోలీస్, విద్యుత్ శాఖ



వీరఘట్టం, మే 2 ప్రభాతవార్త:
ఎప్పుడు లేనంతగా వీరఘట్టం మండలంలో ఈదురు గాలులతో భారీ వర్షం సంభవించడంతో భారీగా నష్టం వాటిల్లింది. గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా ప్రారంభమైన వర్షంతో పాటు ఈదురు గాలులు ఉధృతమై ప్రజల్ని తీవ్ర భయభ్రాంతులకు గురిచేసాయి. అతిపెద్ద గాలులతో పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ గాలుల బీభత్సానికి ఎం.రాజపురం జంక్షన్ నుండి వండువ వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో గంటల కొలది ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీని కారణంగా పూర్తిగా విద్యుత్‌కు కూడా అంతరాయం కలగడంతో కటిక చీకట్లో ప్రయాణికులు అత్యంత దారుణంగా గడపవలసిన పరిస్థితి దాపురించింది. ఈ విషయం తెలుసుకొని స్థానిక ఎస్సై జి.కళాధర్ హుటాహుటినా సంఘటన స్థలానికి తమ సిబ్బందితో తరలి వెళ్లి జెసిబి సాయంతో వెను వెంటనే రోడ్డుపై ఉన్న భారీ వృక్షాలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. చెట్లు రోడ్డు పైన పడడంతో రాత్రి 11:00 గంటల వరకు వీరఘట్టం వైపు గాని అటు పాలకొండ వైపుగాని వెళ్లే వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అయితే ఎస్సై కళాధర్ తన వ్యూహరచనతో ట్రాఫిక్‌ను క్లియర్ చేసి ప్రయాణికుల ఇబ్బందుల్ని తొలగించారు. దీంతో ఎస్సై చేపట్టిన తక్షణ చర్యలు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా ఆయనను అభినందనలతో ముంచేత్తారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ఏఈ కె.అనిల్‌కుమార్ తమ సిబ్బందిని వెంటబెట్టుకొని ఫీల్డ్‌లోకి వెళ్లి తక్షణ చర్యలు చేపట్టారు. అయితే ఈదురుగాలులకు భారీ వృక్షాలు విద్యుత్ తీగలపై పడడంతో మండలంలో సుమారు 22 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వీటిని సరి చేయించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారు. అయితే మండల కేంద్రం వీరఘట్టంకు శుక్రవారం ఉదయం విద్యుత్‌ను పునరుద్ధరించారు.

## ఆ ఎనిమిది మందికి పింఛన్లు ఇచ్చేసారు

### సర్పంచ్ పోరాటంతో లబ్ధిదారులకు న్యాయం



కోటబొమ్మాళి, మే 2 ప్రభాతవార్త:
అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి గడిచిన మూడు నెలలగా ఏవో సాకులు చెప్పి అర్హులైన వృద్ధులకు పించను ఇవ్వకుండా నిలుపుదల చేసిన అధికారులకు సర్పంచ్ నిలదీయటంతో సమాధానం చెప్పలేక శుక్రవారం ఆ ఎనిమిది మంది వృద్ధులకు పించను అందజేశారు. మండలం కమలనాభపురం గ్రామానికి చెందిన దువ్వారపు అప్పన్న, కర్రి లక్ష్మణ, రోణంకి సింహాచలం, గురువెల్లి గోపాలరావు, కూన సుగ్రీవులు, మొజ్జాడ సూర్యనారాయణ, బొడ్డేపల్లి ధర్మా రావు, నెయ్యిల లక్ష్మీనారాయణలకు వృద్ధాప్య పింఛన్లు మూడు నెలలుగా అధికారులు ఇవ్వలేదు. దీంతో గ్రామ సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి, మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందర్రాజు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి అధికారులకు పించను ఎందుకు ఇవ్వటం లేదు తమకు చెప్పాలని గట్టిగా నిలదీయటం, గురువారం సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు డిప్యూటీ ఎంపీడీవో ఛాంబర్‌లో లబ్దిదారులతో కలిసి బైఠాయించటంతో చేసేది లేక శుక్రవారం ఫించనులను అందజేస్తామని చెప్పి అందజేశారు. దీంతో లబ్దిదారులు సర్పంచ్‌కు, నాయకులకు అభినందనలు తెలిపారు.

## శిథిలావస్థలో సీతంపేట తహశీల్దార్ కార్యాలయం



సీతంపేట, మే 2 ప్రభాతవార్త:
సీతంపేట తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో సిబ్బంది తమ కార్యకలాపాలు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర రికార్డులు భద్రపరచడానికి నానా అవస్థలు పడుతున్నారు. వర్షాలు, ఈదురు గాలులు వచ్చాయంటే సిబ్బందిలో ఆందోళన మొదలవుతుంది. ఏ క్షణం భవనం కూలిపోతుందని బిక్కుబిక్కుమంటూ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. పైనుంచి పెచ్చులు ఊడిపడి ఏ ప్రమాదం సంభవిస్తుందని ఆందోళన చెందుతున్నారు. గతంలో తహశీల్దార్ కార్యాలయానికి భవన నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ సకాలంలో అధికారులు స్పందించకపోవడం వలన నిధులు రద్దయ్యాయి. దీంతో భవన నిర్మాణ పనులు జరగని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం దృష్టి సారించి శిథిలావస్థకు చేరిన తహశీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## కిశోర బాలికలకు సాధికారిత ముఖ్యం -ఐసిడిఎస్ సిడిపిఓ సిమ్మాలమ్మ



వీరఘట్టం, మే 2 ప్రభాతవార్త:
కిషోర బాలికలకు సాధికారత ముఖ్యమని ఐసిడిఎస్ సిడిపిఓ బి.సిమ్మాలమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని కంబర, నడిమికెళ్ల, నడుకూరు గ్రామాలలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు మండల స్థాయిలో కిషోర వికాసం వేసవికాలం స్పెషల్ క్యాంపెయిన్‌ను నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మే 2వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిశోర బాలికలకు వేసవి సెలవుల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహించుచున్నామని అన్నారు. బాలబాలికలు అవగాహన కార్యక్రమాలపై వివరిస్తూ బాల్యవివాహాలు రుతుక్రమం, పరిశుభ్రత, బాలల హక్కులు, పోషణ, ఆరోగ్యం, లింగ సమానత్వం, విద్య ఆవశ్యకత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, తదితర అంశాలపై వివరించారు. అనంతరం మండలంలోని గ్రామ సచివాలయాల స్థాయిలో క్యాలెండర్‌లో సూచించిన తేదీలలో అవగాహన సదస్సులు నిర్వహించి తీసుకురావాలని తెలిపారు. అనంతరం క్యాలెండర్‌లో ఉన్న వివరాలను ఈ సందర్భంగా తెలిపారు. సెషన్ 1లో బాలికల సమిష్టి పరిచయం, ఒకరినొకరు తెలుసుకోవడం, మే 6న సెషన్ 2లో రుతుక్రమ పరిశుభ్రత, నిర్వహణ మరియు లైంగిక విద్య, మే 13న సెషన్ 4లో బాలల హక్కులు మరియు బాలల రక్షణ పిఓసిఎస్ఓ, మే 16న సెషన్ 5లో కౌమార దశలో ఇనుము లోపం, రక్తహీనత, మే 23న సెషన్ 7లో విద్య కెరీర్ మార్గదర్శకత్వం మరియు నైపుణ్యాల ప్రాముఖ్యత, మే 27న సెషన్ 8లో సైబర్ భద్రత మరియు ఆన్ లైన్ భద్రత సమస్యలు, జూన్ 3న సెషన్ 10లో కౌమార బాలికల నాయకత్వం మరియు సాధికారత, జూన్ 6న సెషన్ 11లో శారీరక వ్యాయామం, క్రీడలు మరియు ఆటల ప్రాముఖ్యతపై కిషోర వికాసం వేసవి సెలవుల క్యాలెండర్‌లో సూచించిన పలు తేదీలలో సెషన్ అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు కె.లలితకుమారి, లీగల్ ప్రోబెషన్ ఆఫీసర్ పి.శ్రీధర్, సూపర్‌వైజర్ రాజేశ్వరి, జ్ఞానమ్మ, ఓ.ఆర్.డబ్ల్యు హరికృష్ణ, అంగన్‌వాడి టీచర్స్, మహిళా సంరక్షణ అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## నాటుసారా రహిత గ్రామంగా సంగాం ఎంపిక



రాజాం, మే 2 ప్రభాతవార్త:
వంగర మండలం సంగాం గ్రామం నాటుసారా రహిత గ్రామంగా ఎంపిక చేశామని రాజాం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ ఆర్.జైభీమ్ తెలిపారు. ఈ సందర్భంగా జైభీమ్ మాట్లాడుతూ గతంలో ఈ సంగాం గ్రామంలో నాటుసారా అమ్మకాలు జోరుగా సాగడంతో పాటు అలాగే తయారీదారులపై అధిక సంఖ్యలో కేసులు నమోదు కావడంతో, ఆ గ్రామాన్ని జిల్లా యంత్రాంగం సి కేటగిరీలో చేర్చారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నాటు సారాను నిర్మూలించే క్రమంలో నవోదయం 2.0 పేరుతో గ్రామాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఇదే గ్రామంలో సంగాం గ్రామంలో నాటుసారా నివారణ గురించి మండల స్థాయి కమిటీ, అలాగే గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసి ప్రజల్లో లోతుగా నాటుసారా సేవించడం వలన కలిగే అనర్ధాలను వివరిస్తూ, అదేవిధంగా నాటుసారా తయారు చేసి అమ్మకాలు జరిపి పట్టుబడిన వారికి కలిగే చర్యలు గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో సచివాలయం సిబ్బంది, సహకారంతో నాటుసారా నిర్మూలనపై హోర్డింగులు ఏర్పాటు చేసి, అలాగే ప్రతి ఇంటికి కరపత్రాలు పంపిణీ చేయడంతో ప్రజల్లో మార్పు కలిగి నాటుసారా రహిత గ్రామంగా ఎంపిక చేయబడింది. అలాగే ఈ సంగాం గ్రామాన్ని గ్రామ దత్తత అధికారి అయిన జి.మాన్యాలు ఆధ్వర్యంలో నాటుసారా రహిత గ్రామంగా ఎంపిక చేశామని సీఐ జై భీమ్ తెలిపారు.

## మలేరియా నివారణపై ప్రత్యేక దృష్టి



సీతంపేట, మే 2 ప్రభాతవార్త:
సీతంపేట మండలంలో మలేరియా జ్వరాలు సోకకుండా ఉండాలనే ఉద్దేశంతో ఐఆర్ఎస్ పిచికారి చేయడం జరుగుతుందని జిల్లా మలేరియా నివారణ అధికారి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం దోనుబయ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కోసంగి. బూర్జుగూడ గ్రామాల్లో ఐఆర్ఎస్ పిచికారి చేయడం జరిగిందన్నారు. 212 మలేరియా ఐ రిస్క్ గ్రామాల్లో ముందస్తుగా మలేరియా జ్వరాలు సంభవించకుండా ఉండాలని ఉద్దేశంతో పిచికారి చేయడం జరుగుతుందని మలేరియా మరణాలు ఎక్కడ జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఉపవైద్యాధికారి డాక్టర్ విజయ పార్వతి. మలేరియా సబ్ యూనిట్ అధికారి మోహనరావు, వైద్యాధికారి డాక్టర్ భానుప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## చింతామణి ట్రస్ట్ ఉదారత



కవిటి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త
చింతామణి ట్రస్ట్ హైదరాబాద్ వారు ఎందరో ప్రతిభ గల పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ తమ ఉదారతను గత నాలుగేళ్లుగా చాటుకుంటున్నారు. శుక్రవారం శ్రీచింతామణి ఆలయం ప్రాంగణంలో 11 మంది ప్రతిభ గల పేద విద్యార్థులకు సుమారు నాలుగు లక్షల రూపాయలు నగదును శ్రీచింతామణి ట్రస్ట్ సభ్యులు ఇంద్రాదేవి, చింతామణి మణికుమార్, కుటుంబ సభ్యులు చేతుల మీదుగా అందించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీచింతామణి ట్రస్ట్ హైదరాబాద్ వారు విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహం ఎనలేనిదని అన్నారు. విద్యార్థులంతా సదవకాశాన్ని వినియోగించుకొని మరింత ప్రతిభ కనబరిచి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, మాజీ సర్పంచ్‌లు అరంగి మధు, పాండవ చంద్రశేఖర్, బంధాల వెంకటేశ్వరరావు, ఉపోదయ అధ్యక్షులు అరంగి కృష్ణారావు, గ్రామపెద్దలు పొల్లాయి లక్ష్మణమూర్తి, మొగలిపూరి నాగేశ్వరరావు, బెందాళం రంగారావు, బెందాళం సురేష్, ఎస్ఎంసి చైర్మన్ తెప్పల మోహన్‌రావు, పొల్లయి సింహాచలం, గోరకల రామారావు, హెచ్ఎం బెందాళం మల్లేశ్వరరావు, బెందాళం చక్రధర్, బాలక శ్రీను, బీపీరెడ్డి, మొగలిపూరి సీతారాం పలువురు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బి.గొనపపుట్టుగలో వేసవి క్రీడాశిక్షణ శిబిరం



కవిటి, మే 2 ప్రభాతవార్త:
మండలం బి.గొనపపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం పీఈటీ బల్లెడ రమేష్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. నెల రోజులు పాటు జరిగే ఈ శిక్షణ శిబిరంలో వాలీబాల్, కబాడీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్ వంటి క్రీడలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో 8 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వయసు గల బాల బాలికలు పాల్గొనవచ్చునని తెలియజేశారు.

## ఉద్దానం ప్రాజెక్టు నుంచి నీటి సరఫరాకు చర్యలు



ఇచ్ఛాపురం, మే 2 ప్రభాతవార్త:
మున్సిపాలిటీలో నీటి ఇబ్బందులు కలిగించేం దుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఉద్దానం ప్రాజెక్టు నుంచి నీటి సరఫరాకు పనులు వేగవంతం చేస్తున్నారు. కేంద్ర పౌర విమానయానశాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఉద్దానం ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా చర్యలు చేపట్టారు. భువనేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ఉదానం పైపులైన్‌ను సంతపేట పంపుహౌస్‌కు నీటిని తరలించేందుకు తాత్కాలికంగా ఏర్పాట్లు చేశారు. ఈ పనులను చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్ పరిశీలించారు. 24 గంటల్లో పనిని పూర్తి చేసి నీటి సరఫరాకు పునరుద్దరణ చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ గుజ్జు నారాయణరెడ్డిని ఆదేశించారు.

## పద్మపురం గెడ్డపై రూ.29లక్షలతో చెక్‌డ్యాం నిర్మాణ పనులకు భూమిపూజ



ఇచ్ఛాపురం, మే 2 ప్రభాతవార్త:
తులసిగాం పంచాయతీ ఇన్నీసుపేట పద్మపురం గెడ్డపైచెక్‌డ్యాం నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ భూమిపూజ చేశారు. 29లక్షల రూపాయల ఉపాధిహామీ నిధులతో ఈ చెక్‌డ్యాం నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ రమణారావు, ఏఈ మధుసూదన్ పాణిగ్రాహి, వర్క్ఇన్‌స్పెక్టర్ దంతులూరి వరహాలరాజు, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, మాజీ ఎఎంసి చైర్మన్ సాడి సహదేవరెడ్డి, దక్కత కామేశ్వరరావు, లోపింటి పద్మనాభం, ఎర్రయ్య, సారధి, శంకరనారాయణ, రామయ్య, పైల వాసు, సత్యం, కామరాజు, కుగోరు కోలయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## 13 లీటర్ల నాటుసారాతో ఇద్దరు అరెస్ట్



ఇచ్ఛాపురం, మే 2 ప్రభాతవార్త:
స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో వేర్వేరు కేసుల్లో 13 లీటర్ల నాటుసారాతో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. బాసుదేవ్ మహంతి వద్ద మూడు లీటర్ల నాటుసారాతో ఎస్సై జి.వి.రమణారావు, ఎన్.కృష్ణారావులు, సిబ్బంది లక్ష్మణరావు, సూర్యారావులు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మొబైల్ పార్టీ ఇన్‌స్పెక్టర్ శ్యామలపుట్టుగ గ్రామంలో నిర్వహించిన దాడుల్లో బంజు శ్యామలరావు వద్ద పది లీటర్ల నాటుసారాతో అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇద్దరినీ కోర్టులో హాజరు పర్చి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి

### -అరటి, పామాయిల్ పంటలకు భారీ నష్టం



వీరఘట్టం, మే 2 ప్రభాతవార్త :
మండలంలో గురువారం రాత్రి సంభవించిన కుండపోత వర్షం, ఈదురు గాలులకు మండలం అతలాకుతలమైంది. మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా సమీపంలో గురువారం రాత్రి పిడుగు పడటంతో లెంక మురళి అనే రైతుకి చెందిన రెండు ఆవులు మృతి చెందాయి. ఎప్పటిలాగే యధావిధిగా బంగ్లా సమీపంలో ఆరుబయట ఆవులను కట్టి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పెద్ద పిడుగు వాటిపై పడడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. నిరుపేద రైతు కుటుంబానికి చెందిన మురళి కుటుంబం వీటిని చూసి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తమకు ఆధారం ఇవేనంటూ వారు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పట్టించాయి. అలాగే ఈదురు గాలులకు మండలంలోని కంబర, కంబరవలస, కిమ్మి, చిట్టపులివలస తదితర గ్రామాల్లో అరటి పంట, పామాయిల్ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ చెట్లు గాలులకు విరిగి నేలమట్టమవ్వడంతో రైతులు లబోదిబోమంటున్నారు. తమకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఆదుకొని తమను ఆర్థికంగా గట్టెక్కించాలని వారంతా కోరుతున్నారు.

## ఎస్.కోట సివిల్ కోర్టు జడ్జిగా కనకలక్ష్మీ బాధ్యతలు స్వీకరణ



శృంగవరపుకోట, మే 2, ప్రభాతవార్త
ఎస్.కోట జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా బి.కనకలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె జిల్లాలోని గజపతినగరం కోర్టు నుంచి ఎస్.కోట కోర్టుకు బదిలీపై వచ్చారు.పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం న్యాయమూర్తి బి.కనకలక్ష్మి బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమయ్యారు. న్యాయవాదుల సంఘ అధ్యక్ష, కార్యదర్శి జి.సూరిదేముడు,బీవీఎస్ రామారావు ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి దుస్సాలువతో సత్కరించారు.ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ త్వరితగతిన కేసులను పరిష్కరించడంలో న్యాయవాదులందరూ తనకు పూర్తి సహాయ సహకారాలు అందజేయాలని కోరారు.అలాగే చెక్ బౌన్స్, ప్రామిసరీ నోట్లు వంటి కేసుల్లో ఎక్కువ వాయిదాలకు ఆస్కారం లేకుండా నిర్ణీత సమయంలోగా తీర్పు వెలువరించటం జరుగుతుందన్నారు.ఇక జూనియర్, సీనియర్ న్యాయవాదులు అనే బేధం లేకుండా న్యాయబద్ధంగా కేసుల పరిష్కారానికై కృషి చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.అప్పలనాయుడు,సీనియర్ న్యాయవాదులు ఎం.దుర్గాప్రసాద్, ఏజీపీ అల్లు సత్యాజీ,జి.ప్రకాష్, ఎస్టీవీ దాసు, బి.త్రిమూర్తులు, ఎం.దొరబాబు, వి.ఈశ్వరరావు,డబ్ల్యు.ఎన్.శర్మ పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## నేడు, రేపు బారువా బీచ్ ఫెస్టివల్



శ్రీకాకుళం,మే 2, ప్రభాతవార్త ప్రతినిధి
బారువా బీచ్ ఫెస్టివల్స్ ఏర్పాట్లు పక్కాగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బారువా బీచ్ ఫెస్టివల్స్ పై జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తో కలిసి శుక్రవారం ఆయన జిల్లా అధికారులుతో ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు. స్పోర్ట్స్ ఏర్పాట్లు పై చర్చించారు. పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి చర్చించారు. బీచ్ అంతా పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం ఆలివ్ రిడ్లీ తాబేళ్లను సముద్రములో విడిచిపెట్టారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ దొనక పృథ్వి రాజ్ కుమార్, ఆర్డీఓలు కె. సాయి ప్రత్యూష, జి. వెంకటేష్, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, వ్యవసాయ శాఖ జేడీ త్రినాథ్ స్వామి, జిల్లా విద్యా శాఖ అధికారీ తిరుమల చైతన్య, జిల్లా పంచాయతీ అధికారి కె భారతి సౌజన్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారీ డాక్టర్ అనిత, ఉద్యన వన శాఖ జిల్లా అధికారీ ప్రసాద్, తహసిల్దారులు, పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం



ఆమదాలవలస, మే 2 ప్రభాతవార్త
బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.వి.రమణ అన్నారు. చీమలవలసలో కిషోర్ వికాస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు శిక్షణా కార్యక్రమంలో భాగంగా కిషోర వికాస్ కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు వారి వయస్సును ఆధారంగా తీసుకొని పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, యోగ అంటే అంశాలపై తగిన శిక్షణను అందజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ ఎస్.అనురాధ, గ్రామ మహిళా కార్యదర్శి అలేఖ్య, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజవర్గంలో పలు తారు రోడ్లకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, మే 2 ప్రభాతవార్త:
నియోజకవర్గంలో పలు గ్రామాలకు కలుపుతూ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ నాబార్డ్ నిధులు 3కోట్ల 20లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమదాలవలస మండలంలో సిఎస్పి రోడ్డు నుండి వెదుళ్లవలస ఆర్అండ్‌బి రోడ్డు కలుపుతూ బొబ్బిలిపేట రహదారి నిమిత్తం ఒక కోటి 80 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. అలాగే పొందూరు మండలం తాడివలస నుండి గంగ్రేడు వరకు 80 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. అలాగే సరుబుజ్జిలి మండలం మతలబుపేట నుంచి చిన్న మతలబుపేట వరకు తారురోడ్డు వేయుటకు 80 లక్షల రూపాయలు మంజూ రైనట్లు ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే రవికుమార్ ధన్యవాదములు తెలిపారు.

## భారీ గాలులకు నేలకొరిగిన చెట్లు



ఆమదాలవలస, మే 2 ప్రభాతవార్త
ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. భారీ గాలులతో కూడిన వర్షం వలన గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. భారీ గాలుల ప్రభావానికి శివాలయంలో రేకులు ఎగిరిపోయాయి. గ్రామంలో ఉన్న భారీ చెట్లు విరిగిపోయి దుకాణాలపై పడడంతో స్థానికులు ఇబ్బందులకు గురయ్యారని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. నేలకొరిగిన చెట్లను గ్రామస్తులు తొలగించి రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఈ నష్టంపై అధికారులు తక్షణమే స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## మద్యం గొలుసు దుకాణాల నిర్మూలనకు కఠిన చర్యలు : సీఐ ఆర్. జై భీమ్



రాజాం, మే 2 ప్రభాతవార్త:
అక్రమంగా మద్యం అమ్మకాలను, అలాగే గొలుసు దుకాణాలను నియంత్రించే చర్యలలో భాగంగా మద్యం గొలుసు దుకాణాలపై దాడులు నిర్వహించి గత నాలుగు నెలల నుంచి ఇంతవరకు మొత్తం 55 మంది గొలుసు దుకాణదారులపై కేసులు నమోదు చేశామని రాజాం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీమ్ తెలిపారు. ఈ సందర్భంగా జైభీమ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా గొలుసు దుకాణాలను ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలు చేపట్టిన అలాగే వేలంపాట నిర్వహిస్తున్న అటువంటి వారిపై కఠిన చర్యలు చేపడతామని సూచించారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా నాటుసారా, మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తే వెంటనే మీ సమీప ఎక్సైజ్ సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. ఈ విధంగా తెలియపరిచిన వ్యక్తులు వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని సీఐ సూచించారు.

## ప్రజాదర్బార్ లో ఆర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



లక్కవరపుకోట, మే 2, ప్రభాతవార్త
ఎల్.కోట మండల కేంద్రంలో గల తన కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యల పై ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా లలిత కుమారి గారు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించడం జరిగిందని..ఈ అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.నేడు నిర్వహించిన ప్రజా దర్బార్ లో 10 వినతులు వచ్చాయని వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రబుత్వములో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రజాదర్బార్కి వచ్చి పిర్యాదు చేయవచ్చు అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయపరపు చంద్రశేఖర్,ఏఎంసీ కమిటీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, ప్రధాన కార్యదర్శి జూత్తాడ రామ సత్యం, మాజీ ఎంపీటీసీ దుల్ల వెంకటరావు, అప్పల నాయుడు మాస్టర్, గోపి మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

3-5pg10exW.qxd:3-5pg10exW.qxd 1/1/02 7:09 AM Page 1



# డెన్‌లో డాన్‌గా ముంబై



## కిందకి పడిపోయిన ఆర్సీబీ
## ప్లే ఆఫ్ బెర్త్ కోసం పోటీ
## మాజీ ఛాంపియన్లు ఎలిమినేట్స్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2025 పాయింట్స్ టేబుల్‌లో ముంబై ఇండియన్స్ తొలిసారి టాప్ ప్లేస్‌కు చేరుకుంది. ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌కు దగ్గరవుతున్న కొద్దీ ముంబై ఇండియన్స్ తన తడాఖాతో పాయింట్స్ టేబుల్ టాప్‌లో తొడగొట్టింది. సీజన్ ఆరంభంలో అట్టడుగు స్థానాలతో పోటీపడిన ముంబై ఇండియన్స్ ఇప్పుడు టాప్ ప్లేస్‌లో కింగ్‌లా కూర్చుంది. మొదటి ఐదు మ్యాచ్‌లలో కేవలం ఒక్కటే గెలిచి హార్దిక్ సేన, ఆ తర్వాత వరుసగా ఆరు విజయాలతో ముంబై ఈజ్ బ్యాక్ అని చాటిచెప్పింది. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడిన ముంబై ఇండియన్స్ ఏడు విజయాలతో టేబుల్ టాప్‌లో నిలిచింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కంటే నెట్ రన్‌రేట్ ఎక్కువ ఉండటంతో ముంబై ఫస్ట్ ప్లేస్‌కి చేరుకుంది. వరుసగా ఆరు మ్యాచ్‌లలో విజయం సాధించిన ముంబై ఇండియన్స్ 14 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచింది. ఆర్సీబీకి కూడా 14 పాయింట్లు ఉన్నప్పటికీ నెట్ రన్‌రేట్ కారణంగా రెండో స్థానానికి వెళ్లాల్సి వచ్చింది. పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో జట్లు ప్లేఆఫ్ బెర్త్ కోసం పోటీ పడుతున్నాయి. సీఎస్కే, రాజస్థాన్ టోర్నీ నుంచి ఎలిమినేట్ అయ్యాయి. ఇక ఢిల్లీ క్యాపిటల్స్‌తో మొదలుపెట్టి వరుసగా సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్‌పై ముంబై ఇండియన్స్ వరుసగా ఆరు మ్యాచ్‌లు గెలిచింది. 14 పాయింట్లతో 1.274 నెట్ రన్‌రేట్‌తో టాప్ ప్లేస్‌లో నిలిచింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పది మ్యాచ్‌లలో ఏడు గెలిచి 0.521 రన్‌రేట్‌తో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరో పక్క పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ప్లే ఆఫ్ బెర్త్ కోసం పోటీపడుతున్నాయి. పంజాబ్ కింగ్స్ పది మ్యాచ్‌లలో ఆరు గెలిచి, మరో మ్యాచ్ డ్రా కావడంతో 13పాయింట్లతో 0.199 రన్‌రేట్‌తో మూడో స్థానంలో ఉంది. గుజరాత్ టైటాన్స్ తొమ్మిది మ్యాచ్‌లలో 12 పాయింట్లతో 0.748 నెట్ రన్‌రేట్‌తో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్ కూడా పది మ్యాచ్‌లు ఆడి 12 పాయింట్లతో 0.362 రన్‌రేట్‌తో ఐదో స్థానంలో ఉండగా, లక్నో పది పాయింట్లతో 0.325 రన్‌రేట్‌తో ఆరో స్థానానికి పడిపోయింది. కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు దాదాపు ప్లే ఆఫ్ ఆశలు లేనట్టే అని చెప్పొచ్చు. భారీ అద్భుతం జరిగితే తప్ప ఈ రెండు జట్లు ప్లే ఆఫ్‌కు చేరుకోలేవు. కేకేఆర్ తొమ్మిది పాయింట్లతో ఏడో స్థానంలో కొనసాగుతుండగా, సన్‌రైజర్స్ ఆరు పాయింట్లతో తొమ్మిదో స్థానంలో ఉంది. మాజీ ఛాంపియన్లు ఎలిమినేట్ ఐపీఎల్‌లో ఐదు ట్రోఫీలు గెలుచుకున్న చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ నుంచి ఫస్ట్ ఎలిమినేట్ అయినజట్టుగా నిలవగా, ముంబైపై ఓటమి తర్వాత రాజస్థాన్ కూడా ఎలిమినేట్ అయింది. రాజస్థాన్ రాయల్స్ ఆరు పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉండగా, సీఎస్కే నాలుగు పాయింట్లతో అట్టడుగున పదో స్థానంలో ఉంది.



## ఫైనల్లో మలేషియా ఆశలు గల్లంతు
### భారత్‌కు ఓదార్పు విజయం

**న్యూఢిల్లీ:** క్వార్టర్ ఫైనల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాచేతిలో 0-3తేడాతో ఓడిపోవడంతో మలేషియా సుదిర్మాన్ కప్ ప్రచారం ముగిసింది. మొదటి సర్వ్‌కు ముందే, జియామెన్‌లోని ఫెంగ్‌హువాంగ్ జిమ్నాసియంలో 13 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన మలేషియాతో తలపడటం చైనాకు పెద్ద సవాల్ అయినా, చివరకు దాన్ని అధిగమించింది. మిక్స్‌డ్ డబుల్స్ జోడీ చెన్ టాంగ్ జీతో ఈ వీ మలేషియాకు సానుకూల ఆరంభాన్ని అందించే ప్రయత్నంలో తమ సర్వస్వం అందించారు, కానీ ఫెంగ్ యాంజెహు వాంగ్ డాంగ్‌పింగ్‌ను నిర్వహించడం చాలా కష్టంగా అనిపించింది. ఎంత కష్టపడినా, టాంగ్ జీ మరియు ఈ వీ 49 నిమిషాల్లో 17-21, 17-21 తేడాతో ఓడిపోయారు. గ్రూప్ దశలో ప్రపంచ 8వ ర్యాంకర్ కోడై నరోకాను అద్భుతంగా ప్రదర్శించిన తర్వాత ఊపందుకున్న పురుషుల సింగిల్స్ షట్లర్ లియోంగ్ జున్ హావో, ప్రపంచ 1వ ర్యాంకర్ షి యుకిపై అదే ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయాడు. జున్ హావో అసాధారణంగా కనిపించాడు మరియు యుకికి సరితూగలేకపోయాడు, చైనా తన రెండవ పాయింట్‌ను 38 నిమిషాల్లో 6-21, 14-21 తేడాతో ఓడిపోయింది. మలేషియా ఫైనల్ ఆశాకిరణం కె. లెట్షానా కూడా టోక్యో 2020 ఒలింపిక్ బంగారు పతక విజేత చెన్ యుఫీపై కఠినంగా వ్యవహరించినా ఫలితం లేకపోయింది. కేవలం 30 నిమిషాల్లో 8-21, 7-21 తేడాతో ఓడిపోయింది. గత రెండు ఎడిషన్లలో వంటా (2021) మరియు సుజౌ (2023)లలో చేసినట్లుగా, కనీసం పతకంతో తిరిగి రావాలనే మలేషియా ఆశలకు ఈ ఓటమి ముగింపు పలికింది. ఇక ప్రతిష్టాత్మక సుదిర్మన్ బ్యాడ్మింటన్ ఫైనల్స్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించిన భారత జట్టుకు ఓదార్పు విజయం. గ్రూప్ దశలో భాగంగా జరిగిన చివరి మ్యాచ్‌లో భారత్.. 32తో ఇంగ్లండ్‌ను ఓడించింది. మహిళల సింగిల్స్‌లో అనుపమ 21-12, 21-16తో మియులిన్‌ను ఓడించి ఆరంభంలోనే ఆధిక్యం అందించింది. కరుణాకరన్ 18-21, 22-20, 21-13తో హ్యారీను చిత్తు చేశాడు.

## ఉమెన్స్ వన్డే ప్రపంచ కప్‌కు
# భారత్ ఆతిథ్యం

**న్యూఢిల్లీ:** భారత్‌లో జరిగే వన్డే ప్రపంచకప్-2025కి అర్హత సాధించిన పాకిస్తాన్‌తో హైబ్రిడ్ మోడ్‌లో టోర్నమెంట్ జరగనుంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఐసీసీ ఉమెన్స్ వన్డే ప్రపంచకప్ మెగా టోర్నీ జరగనుంది. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 26 వరకు జరిగే ఈ మెగా టోర్నమెంట్‌కు భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మెగాటోర్నీకి ఫాతిమా సనా నేతృత్వంలోని పాకిస్తాన్ జట్టు అర్హత సాధించింది. ఇక పాక్ జట్టు వన్డే ప్రపంచ కప్ 2025 క్వాలిఫై కావడంతో ఈ మెగా టోర్నీని హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించనున్నారు. పాక్ ఆడే మ్యాచ్‌లను ఏ దేశంలో నిర్వహిస్తారు అన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ మెగా టోర్నీలో ఆతిథ్య హోదాలో భారత్ ఆడనుండగా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్ ర్యాంకింగ్స్‌లో తొలి ఆరు స్థానాల్లో నిలిచి అర్హత సాధించాయి. క్వాలిఫయర్స్‌లో ఆడి పాక్ అర్హత సాధించగా మరో స్థానం బంగ్లాదేశ్ సంపాదించింది. ఈ ఏడాది జరిగిన మెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇచ్చింది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా భారత జట్టును పాక్‌కు పంపలేమని బిసిసిఐ ఐసిసికి తెలియజేసింది. ఈ క్రమంలో ఐసిసి సమక్షంలో బిసిసిఐ, పిసిబి బోర్డుల మధ్య హైబ్రిడ్ మోడ్‌కు అంగీకారం కుదిరింది. ఛాంపియన్స్ 2025తో పాటు భవిష్యత్తులో జరగనున్న అన్ని టోర్నీల్లో భారత్, పాక్ జట్లు తటస్థ వేదికల్లోనే ఆడతాయి.

## మాడ్రిడ్ ఓపెన్ టైటిల్ సెమీస్‌లో..
# కోకో గౌఫ్ సంచలన విజయం
### వరల్డ్ ఛాంపియన్ స్వియాటెక్ ఘోర పరాజయం



**న్యూఢిల్లీ:** పోలిష్ ప్రపంచ నంబర్ టూ మరియు ఐదు సార్లు గ్రాండ్ స్లామ్ విజేత, రెండవ ర్యాంక్‌లో ఉన్న ఇగా స్వియాటెక్ ఒక్క బ్రేక్ పాయింట్‌ను కూడా సాధించ లేక పోయింది మరియు ఆమె ఎదుర్కొన్న ఏడు బ్రేక్ పాయింట్ లలో రెండింటిని ఒక గంటా ఆరు నిమిషా ల్లోనే కాపాడుకుంది. జరిగిన సెమీఫైనల్లో ప్రస్తుత ఛాంపియన్ ఇగా స్వియాటెక్ కోకో గౌఫ్ చేతిలో 6-1, 6-1 తేడాతో ఘోర పరాజయం పాలైంది. అమెరికన్ క్రీడాకారిణి మాడ్రిడ్ ఓపెన్ టైటిల్ కోసం ప్రపంచ నంబర్ వన్ అరినా సబలెంకాను ఎదుర్కోనుంది. సెమీఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత అమెరికాకు చెందిన కోకో గౌఫ్ సంబరాలు చేసుకుంటున్నారు. రెండవ ర్యాంకర్ స్వియాటెక్ గౌఫ్‌పై ఐదుసార్లు సర్వీస్‌ను వదులుకుంది. సాధారణంగా క్లే కోర్ట్ మీద అద్భుతంగాఉండే స్వియాటెక్, మాడ్రిడ్ టైటిల్ డిఫెన్స్ సమయంలో ఇబ్బంది పడింది. ఆమె అలెగ్జాండ్రా ఈలా మరియు దయానా హ్యైడర్‌లపై సెట్‌లను కోల్పోయింది, ఆపై కేవలం 24 నిమిషాల్లో మాడిసన్ కీస్ చేతిలో బాగెల్‌ను ఎదుర్కొంది. అయితే, 23ఏళ్ల పోల్ అమెరికన్‌ను ఓడించడా నికి బలంగా పుంజుకుని మొదటిసారి స్వియా టెక్‌ను ఓడించాడు. ఈ తాజా ఓటమితో, మేనెలలో తన ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను కాపాడుకునే ముందు, స్వియాటెక్‌కు రాబోయే ఇటాలియన్ ఓపెన్ మాత్రమే విజయాల బాటలో తిరిగి రావడానికి సహాయపడుతుంది.

## చెస్ టోర్నీలో ప్రజ్ఞాకు మూడో



**న్యూఢిల్లీ:** ఇండియా గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద (20.5 పాయింట్లు) సూపర్బెట్ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ టోర్నీలో మూడో స్థానంలో నిలిచాడు. పోలెండ్‌లోని వార్సా వేదికగా జరిగిన ఫైనల్ రౌండ్లో ప్రజ్ఞా తొలి ఐదు గేమ్‌ల్లో ఒక్క పాయింట్ మాత్రమే సాధించాడు. కానీ సెకండాఫ్‌లో ఇండియన్ మాస్టర్ వరుసగా డుడా, తపలోవ్, అరవింద్, గావ్రిలెసెక్‌ను ఓడించాడు. దీంతో తొమ్మిది గేమ్‌ల్లో ఐదు పాయింట్లను సాధించడంతో మూడో ప్లేస్ ఖాయమైంది. వ్లాదిమిర్ ఫడోసీవ్ (స్లోవేనియా) 26.5 పాయింట్లతో టైటిల్‌ను గెలుచుకోగా, మ్యాక్సీమ్ వాచిర్ లాగ్రెవ్ (ఫ్రాన్స్) 21.5 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఇండియాకు చెందిన అరవింద్ చిదంబరం 17 పాయింట్లతో ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఈ నెల 7 నుంచి మొదలయ్యే క్లాసికల్ ఈవెంట్లో ప్రజ్ఞానందతో పాటు గుకేశ్ బరిలోకి దిగనున్నాడు. అమెరికన్ ద్వయం కరువానా, వెస్లీ సో, నోడిర్బెక్ అబ్దుసత్తారోవ్ (ఉజ్బెకిస్తాన్) పోటీలో ఉన్నారు. రొమేనియా రాజధాని బుకారెస్ట్లో ఈ టోర్నీ జరగనుంది.

# ఎయిరిండియాకు రూ.5వేల కోట్ల నష్టం!

**న్యూఢిల్లీ, మే 2:** పహల్గాం ఉగ్ర దాడితో తలెత్తిన ఉద్రిక్తతల వల్ల పాక్ గగనతలం ఏడాది పాటు మూసివేతతో ఎయిర్ ఇండియా సంస్థకు రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లనుంది. ఈ విషయాన్ని ఆంగ్ల వార్తా సంస్థ పీటీఐ వెల్లడించింది. పాక్ పై భారత్ తీసుకొన్న దౌత్యపరమైన చర్యలకు ప్రతిగా వారు ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఎయిర్ ఇండియా సహా, ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలు తాజాగా సూచనలు, సలహాలను పౌర వైమానిక శాఖకు తెలియజేశాయి. ఈ నేపథ్యంలో వీటిని పరిశీలించి తగిన పరిష్కారం వెతికే పనిలో ఆ శాఖ తలమునకలైంది. ఈ క్రమంలో ఏడాదిపాటు పాక్ గగనతలం మూసివేస్తే తమకు సుమారు 600 మిలియన్ డాలర్లు (రూ.5 వేల కోట్లు) నష్టం వాటిల్లుతుందని ఎయిర్ ఇండియా పేర్కొంది. ఈనేపథ్యంలో ఆ వైమానిక సంస్థ పలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టింది. ఈ విషయంపై ఆ సంస్థ నుంచి ఎటువంటి అధికారిక వ్యాఖ్యలు వెలువడలేదు. మనదేశంలో ఎయిర్ ఇండియా, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశా ఎయిర్ అంతర్జాతీయ సర్వీసులను నడుపుతున్నాయి. ఈ మేరకు ఏప్రిల్ 28న పౌర విమాన యాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మన విమానయాన సంస్థలతో కలిసి ప్రత్యామ్నాయాలపై కసరత్తు చేస్తున్నారు. పాక్ నిర్ణయం ప్రభావం ఉత్తర భారత్‌లోని నగరాల నుంచి నడిచే సర్వీసులపై పడుతుంది. మన వైమానిక సంస్థలకు వారానికి రూ.77 కోట్ల అదనపు భారం పడొచ్చని అంచనా. ఇక భారత్ కూడా గత బుధవారం నుంచి పాకిస్థాన్ విమానాలకు మే 23వ తేదీ వరకు గగనతలం మూసివేసింది.




## టాటా ఆల్ట్రోజ్‌కు ఫేస్‌లిఫ్ట్

**ముంబై, మే 2:** ఆటోమొబైల్ ఇండస్ట్రీలో మే నెలలో సందడి వాతావరణం కనిపించనుంది. కొత్తగా అప్‌డేట్‌లు ఏవీ లేకపోవడంతో ఏప్రిల్ నెల చప్పగా సాగిపోయింది. ఈ నెలలో మాత్రం కార్లకు సంబంధించిన కొన్ని అప్‌డేట్స్ వాహన ప్రియులను అలరించనున్నాయి. ఆ వివరాలు ఇవీ..టాటా మోటార్స్‌కు చెందిన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ టాటా ఆల్ట్రోజ్ ఫేస్ లిఫ్ట్ ఈ నెల రాబోతోంది. ఎక్స్‌టీరియర్ పరంగా బంపర్లు, అలాయ్ వీల్స్ వంటి చిన్నచిన్న మార్పులతో రాబోతున్న ఈ కారులో ఇంటీరియర్ పరంగా చాలావరకు మార్పులు చేయనున్నట్లు సమాచారం. సీఎన్‌జీ, పెట్రోల్, టర్బో పెట్రోల్, డీజిల్ ఇంజిన్లతో లభించబోతోంది. మే 21న కొత్త ఫేస్‌లిఫ్ట్‌ను లాంచ్ చేసే అవకాశం ఉంది. కియా కరెన్స్ ఫేస్‌లిఫ్ట్ క్లావిస్‌గా మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనుంది. మే 8న దీన్ని ఆన్‌లైన్‌లో ఆవిష్కరించనున్నారు. జూన్ 2న ధర వెల్లడికానుంది. 360 డిగ్రీల కెమెరా, ఆరు ఎయిర్ బ్యాగులతో పాటు లెవల్2 అడాస్ ఫీచర్లతో ఈ కారు రాబోతోంది. పనోరమిక్ సన్‌రూఫ్, 12.3 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌తో వస్తోంది. పెట్రోల్, టర్బో పెట్రోల్, డీజిల్ ఇంజిన్ ఆప్షన్లతో ఈ ఎంపీవీ లభించనుంది. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ తన విండ్‌సోర్ ఈవీని మరింత బిగ్ బ్యాటరీతో తీసుకురాబోతోంది. ప్రస్తుతం 38కెడబ్ల్యూహెచ్ బ్యాటరీతో లభిస్తున్న ఈ కారులో కొత్తగా 50.6 కెడబ్ల్యూహెచ్ సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఇవ్వనున్నారు. దీంతో ఆ మేర రేంజ్ పెరగనుంది. ఎంజీ మాతృ సంస్థ సియాక్‌కు చెందిన వులింగ్ క్లౌడ్ ఈవీకి అనుగుణంగా బిగ్‌బ్యాటరీతో విండ్‌సోర్ కారును తీసుకురానున్నారు. ఇది మే నెలలోనే రాబోతున్నప్పటికీ.. తేదీ మాత్రం ఇంకా వెల్లడికాలేదు. జర్మన్ కార్ల తయారీ సంస్థ గోల్ఫ్ జీటీఐ మోడల్‌ను ఇదే నెలలో లాంచ్ చేయనుంది. పోలో జీటీఐ తర్వాత జీటీఐ బ్యాడ్జ్‌తో వస్తున్న రెండో మోడల్ ఇది. దీన్ని నేరుగా దిగుమతి చేసి దేశీయంగా విక్రయించనున్నారు. 2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో వస్తున్న ఈ కారు 261 బీహెచ్‌పీ పవర్‌ను, 370 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. వీటితో పాటు మెర్సిడెస్‌బెంజ్, ఆడి, బీఎండబ్ల్యూ నుంచి కూడా అప్‌డేట్స్ ఉండొచ్చని ఆటోమొబైల్ వర్గాలు చెబుతున్నాయి.



## అలెంబిక్ జనరిక్‌కు యుఎస్ఎఫ్‌డిఏ ఆమోదం

**వాషింగ్టన్, మే 2:** గుండెపోటు, స్ట్రోక్ నివారణకు జనరిక్‌ఔషధాన్ని మార్కెట్ చేయడానికి యూఎస్ హెల్త్ రెగ్యులేటర్ నుంచి ఆమోదం లభించిందని అలెంబిక్ ఫార్మా శుక్రవారం తెలిపింది. టికాగ్రెలర్ టాబ్లెట్లు..90 ఎంజి, 60ఎంజి కొత్త ఔషధ అప్లికేషన్(ఎఎన్‌డిఎ) కోసం కంపెనీ యుఎస్‌ఎఫ్‌డిఎ నుంచి తుది ఆమోదం పొందిందని అలెంబిక్ ఫార్మా ఒక ప్రకటనలో తెలిపింది. కంపెనీ ఆమోదించిన ఆస్ట్రాజెన్ కా ఫార్మాకు సంబంధించిన బ్రిలింటా టాబ్లెట్లు 60ఎంజి, 90 ఎంజిలకు చికిత్సా పరంగా సమానం అని అలెంబిక్ ఫార్మా పేర్కొంది. టికాగ్రెలర్ మాత్రలు తీవ్రమైన కరోనరీ సింట్రోమ్ ఉన్న రోగులలో కార్డియోవాస్కులర్ మరణం, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్(ఎంఐ), స్ట్రోక్ నుంచి ప్రమాదాన్ని తగ్గించడానికి సూచించబడుతుంటాయి. ఐక్యూవిఐఎ ప్రకారం, 2025, మార్చితో ముగిసిన పన్నెండు నెలలకు టికాగ్రెలర్ ఔషధాలు(90 ఎంజి)..1,062 మిలియన్ డాలర్ల(రూ.8,920 కోట్ల) మార్కెట్ పరిమాణాన్ని కలిగి ఉన్నట్లు అంచనా. టికాగ్రెలర్ ఔషధాలు(60ఎంజి)..2025, మార్చితో ముగిసిన పన్నెండు నెలలకు 242 మిలియన్ డాలర్ల(రూ.2,032 కోట్ల) మార్కెట్ పరిమాణాన్ని కలిగి ఉన్నట్లు అంచనా.




## టారిఫ్‌లతో ఆపిల్‌పై 900 మిలియన్ డాలర్ల ప్రభావం!

# వాణిజ్యం

**వాషింగ్టన్, మే 2:** ఐఫోన్ తయారీ కంపెనీ ఆపిల్ ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. విశ్లేషకులు ఊహించిన దానికంటే మెరుగైన ఫలితాల్ని నమోదు చేసింది. అయితే రానున్న త్రైమాసికంలో అమెరికా సుంకాల కారణంగా కంపెనీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపింది. తమ సప్లై చెయిన్‌ను ఇది దెబ్బతీసే అవకాశం ఉందని వెల్లడించింది. సుంకాల వల్ల కంపెనీపై 900 మిలియన్ డాలర్ల మేర ప్రభావం పడనున్నట్లు కంపెనీ సీఈఓ టిమ్ కుక్ తెలిపారు. అమెరికా, చైనా భారీస్థాయిలో పరస్పర సుంకాలు విధించుకోవడంతో ఇరుదేశాల మధ్య వాణిజ్య యుద్ధం రాజుకుంది. ఈ క్రమంలోనే టారిఫ్‌ల నుంచి తప్పించుకునేందుకు దిగ్గజ సంస్థ యాపిల్ ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. అయితే ప్రతీకార సుంకాల నుంచి ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, సెమీ కండక్టర్లను మినహాయించారు. ఈ నేపథ్యంలో యాపిల్ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటూ భారత్‌లో ఉత్పత్తిని పెంచింది. రానున్న రోజుల్లో సుంకాలపై ఎలాంటి చర్యలు తీసుకొనే అవకాశం ఉందో తెలియదు. దీంతో సుంకాల ప్రభావాన్ని కచ్చితంగా అంచనా వేయలేకపోతున్నాం. ప్రస్తుత సుంకాల రేట్లు, విధానాలు మారకపోతే ఆపిల్‌పై 900 మిలియన్ డాలర్లు అధిక భారం పడే అవకాశం ఉంది అని టిమ్ కుక్ అన్నారు. భారత్‌లో ఉత్పత్తిని మరింత విస్తరించాలని చూస్తున్నట్లు కంపెనీ అధికారి ఒకరు అభిప్రాయపడ్డారు. ఐప్యాడ్, మ్యాక్, ఆపిల్ వాచ్, ఎయిర్‌పాడ్ వంటి ఉత్పత్తులు దాదాపుగా వియత్నాంలో ఉత్పత్తి అవుతున్నాయని కుక్ తెలిపారు. అమెరికా వెలుపలి మార్కెట్ కోసం చైనా ఇప్పటికీ ప్రధాన ఉత్పత్తి కేంద్రంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇక ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఐఫోన్ విక్రయాలు జోరందుకున్నాయి. దీంతో ఆపిల్ 95.4 బిలియన్ డాలర్లుఆదాయం నమోదు చేసింది. ఇందులో చైనా నుంచే 17 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఇక కంపెనీ లాభం 24.8 బిలియన్ డాలర్లుగా నమోదైంది.



## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ఆరంభంలో భారీ లాభాల్లో దూసుకెళ్లిన సూచీలు, ఇంట్రాడేలో ఆ లాభాలను కోల్పోయాయి. ముఖ్యంగా మెటల్, ఫార్మా షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఓ మోస్తరు లాభాల్లో ముగియగా, నిఫ్టీ 24,300 ఎగువన ఫ్లాట్‌గా స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 80,300.19 పాయింట్ల వద్ద (లాభాల్లో ప్రారంభమై, ఇంట్రాడేలో దాదాపు 900 పాయింట్లకు పైగా లాభపడి 81,177.93 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 259.75 పాయింట్ల లాభంతో 80,501.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 12.50 పాయింట్ల లాభంతో 24,346.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.50గా ఉంది. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, ఇండస్ ఇండ్ బ్యాంక్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. నెస్లే ఇండియా, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3270 డాలర్ల వద్ద కొనసాగింది.



## ఇంకా చలామణిలోనే రూ.2వేల నోట్లు

**న్యూఢిల్లీ, మే 2:** పెద్ద నోట్లు రద్దు తర్వాత తీసుకొచ్చిన రూ.2 వేల నోట్లను ఉపసంహారించుకుని దాదాపు రెండేళ్లవుతున్నా.. రూ.6266 కోట్ల విలువైన నోట్లు ఇంకా చలామణీలో ఉన్నాయి. ఇప్పటి వరకు 98.24 శాతం నోట్లు వెనక్కి వచ్చాయని.. మిగిలినవి ఇంకా రావాల్సి ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. నోట్లను వెనక్కి తీసుకున్నప్పటికీ.. అవి లీగల్ టెండర్ (చెల్లుబాటు)గా కొనసాగుతాయని తెలిపింది. 2023 మే 19 చలామణీలో ఉన్న రూ.2 వేల నోట్లను ఆర్‌బీఐ వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ప్రకటించే నాటికి రూ.3.56 లక్షల కోట్లు విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. నోట్ల ఉపసంహారణ తర్వాత 2023 అక్టోబర్ 7 వరకు బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు పౌరులకు ఆర్‌బీఐ అవకాశం కల్పించింది. ఆపై రిజర్వ్ బ్యాంక్‌కు చెందిన 19 ప్రాంతీయ కార్యాలయాల్లో డిపాజిట్ చేసే వెసులుబాటు కల్పిస్తోంది. అలా ఏప్రిల్ 30 నాటికి రూ.6,266 కోట్లు విలువైన నోట్లు ఇంకా వెనక్కి రాలేదని ఆర్‌బీఐ పేర్కొంది. ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలకు వెళ్లలేని వారు పోస్టాఫీసు సేవల్ని వినియోగించుకోవాలని సూచించింది. తమ వద్ద ఉన్న నోట్లను ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలకు పంపిస్తే.. అందుకు సమానమైన మొత్తం బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.